PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 241 | విజయవాడ, శుక్రవారం 5 ఏప్రిల్ 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 5 April 2024 | Rs

ముఖ్యమంత్రి పదవి నుంచి

కేజ్రీవాల్‌ని తొలగించలేం

- మరోసారి స్పష్టం చేసిన ఢిల్లీ హైకోర్టు

లోపలి పేజీలో..

పంజాబ్ భళ్లే.. భళ్లే..

- ఉత్కంఠ పోరులో గుజరాత్‌పై గెలుపు

6

దగాపడ్డ కౌలు రైతు

లెక్కలోకే తీసుకోని బిజెపి • టిడిపి హయాంలో ఎల్ఇసి నిర్వీర్యం • కొత్త చట్టంతో వైసిపి వేటు

- ఎజెండాపైకి టెనెంట్స్ వ్యధ
- రాజకీయ పార్టీల మేనిఫెస్టోల్లో చేర్చాలని డిమాండ్



ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

విభజిత ఆంధ్రప్రదేశ్‌ను పదేళ్లపాటు ఏలిన టిడిపి, వైసిపి ప్రభుత్వాలు వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు తీరని వ్యధ మిగిల్చాయి. కేంద్ర బిజెపి సర్కారు కౌలు రైతులను అసలు లెక్కలోకే తీసుకోలేదు. కౌల్దార్లకు ఎంతో మేలు చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న టిడిపి, వైసిపి వారికి మోసం చేశాయి. విభజిత ఎ.పి. వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. ఇక్కడ మెజార్టీ ప్రాంతాల్లో సేద్యం కౌల్దార్లతోనే సాగుతోంది. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 70-80 శాతం భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నారు. అనంతపురం, కర్నూలు వంటి రాయలసీమ జిల్లాలకు కౌలు సాగు పెనవేసుకుంటోంది. వరి, వాణిజ్య పంటలతో పాటు కూరగాయలు, తోటలకూ కౌలు సాగు విస్తరించింది. ఎ.పి. వ్యాప్తంగా 30 లక్షల వరకు ఉన్న కౌలు రైతులకు ఎవరు అధికారంలో ఉన్నా అన్యాయమే జరిగింది. బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పథకాలు, చివరికి పండించిన పంటలూ అమ్ముకోలేని దుస్థితి కౌలు రైతులది. రైతు ఆత్మహత్యల్లో కౌలు రైతులవే అధికం. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కౌలు రైతుల సమస్యలు ప్రధానంగా ఎజెండా మీదికొచ్చాయి. రాజకీయ పార్టీలు తమ డిమాండ్లను వారి వారి మేనిఫెస్టోల్లో పెట్టి అమలు చేయాలని కౌలు రైతులు కోరుతున్నారు. తమ పాలనలో కౌలు రైతులకు చేసిన అన్యాయంపై సమాధానం చెప్పి ఓట్లు అడగాలని నిలదీస్తున్నారు.

సమాంతర కార్డులు

కౌలు రైతులు ప్రధానంగా అడుగుతున్నది పంటలేసుకోడానికి బ్యాంక్ రుణాలు. గతంలో జయతీఘోష్ కమిషన్ కౌలు రైతులకు సంస్థాగత పరపతి సౌకర్యం కల్పించాలని ప్రముఖంగా సిఫారసు చేసింది. స్వామినాథన్ కూడా అదే చెప్పారు. కౌలు రైతుల పోరాట ఫలితంగా 2011లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు రుణ అర్హత కార్డుల (ఎల్ఇసి) చట్టం తెచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత ఎల్ఇసి కార్డుల జారీ కొనసాగినప్పటికీ బ్యాంకుల నుంచి రుణాలిప్పించడంలో టిడిపి ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్రంలో 30 లక్షల మంది కౌలు రైతులున్నారని టిడిపి సర్కారు వేసిన రాధాకృష్ణ కమిటీ రిపోర్టు ఇచ్చింది. టిడిపి సర్కారు ఎల్ఇసి కార్డులను నిర్వీర్యం చేసి, సాగు దారు సర్టిఫికెట్లను (సిఒసి) సమాంతరంగా మొదలు పెట్టింది. ఎల్ఇసి, సిఒసి రెండూ కలుపుకొని ఆ ఐదేళ్లల్లో గరిష్టంగా 2018-19లో 2.80 లక్షల మందికి రూ.2,335 కోట్ల రుణాలిప్పించింది. లక్షలాదిగా కౌలు రైతులుండగా ఏటికేడు ఇచ్చింది బహుస్వల్పం. వార్షిక రుణ ప్రణాళికలో పేర్కొన్న పంట రుణాల్లో పది శాతం కౌలు రైతులకు ఇవ్వాలనుకున్నా దరిదాపుల్లో ఆచరణ లేదు. ఇక రుణ మాఫీ తొలుత కౌలు రైతులకు ఇవ్వమన్నారు. పోరాటాల ఫలితంగా సుమారు రూ.345 కోట్ల బకాయిలున్నట్లు గుర్తించి వాటిలో రూ.200 కోట్ల వరకు పలు దశల్లో మాఫీ చేశారు. 2019 ఎన్నికల ముందు 'అన్నదాత సుఖీభవ' మిగతా 2లో

రుణ వితరణ

సంవత్సరం	కార్డులు	మొత్తం రూ.కోట్లు
	టిడిపి హయాం	
2014-15	36,543	63.36
2015-16	99,627	239.63
2016-17	84,934	228.06
2017-18	2,78,484	1,783.85
2018-19	2,80,086	2,335.91
	వైసిపి హయాం	
2019-20	1,78,716	1,645.34
2020-21	81,738	669.50
2021-22	1,45,911	1,402.30
2022-23	69,832	905.81
2023-24 (జనవరి వరకు)	2,29,231	1,020.40

సిపిఎం మ్యానిఫెస్టోను విడుదల చేస్తున్న తపన్‌సేన్, బృందాకరత్, సీతారాం ఏచూరి, ప్రకాశ్‌కరత్, నీలోత్పల్‌బసు

బిజెపి, దాని మిత్రపక్షాలను ఓడించండి

- లోక్‌సభలో సిపిఎం, వామపక్ష పార్టీల బలాన్ని పెంచండి
- కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వ ఏర్పాటుకు కృషి
- రాజ్యాంగం, రాష్ట్రాల హక్కుల పరిరక్షణ
- ఉపా వంటి క్రూర చట్టాల రద్దు
- ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రజలకు సిపిఎం పిలుపు

న్యూఢిల్లీ: బిజెపి, దాని మిత్రపక్షాలను ఓడించాలని, లోక్‌సభలో సిపిఎం, వామపక్షాల బలాన్ని పెంచాలని, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకికవాద ప్రభుత్వం ఏర్పడేలా చూడాలని సిపిఐ(ఎం) పిలుపునిచ్చింది. లోక్‌సభ ఎన్నికల కోసం సిపిఎం ఎన్నికల ప్రణాళికను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, బృందాకరత్, నీలోత్పల్ బసు తదితరులతో కలసి గురువారం నాడిక్కడ విడుదలజేశారు. ప్రజల కోసం చేపట్టాల్సిన ప్రజానుకూల, ప్రత్యామ్నాయ విధానాలను ఆ మ్యానిఫెస్టో వివరించింది.

కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దశాబ్ద కాలంగా సాగించిన పాలనతో లౌకికవాద, ప్రజాస్వామ్య, భారత రిపబ్లిక్ ఉనికే ప్రమాదంలో పడిన నేపథ్యంలో 2024 లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. రాజ్యాంగానికి నాలుగు మూల స్తంభాలుగా భావించే లౌకికవాద ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సమాఖ్యవాదం, సామాజిక న్యాయం వ్యవస్థలను ఒక పద్ధతి ప్రకారం ధ్వంసం చేసే క్రమాన్ని ఈనాడు భారత్ చూస్తోంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని, పార్లమెంట్‌లో తనకున్న మెజారిటీని దుర్వినియోగం చేస్తూ, నిరంకుశవాద, మతోన్మాద మోడీ ప్రభుత్వం దేశంలోని కార్మికుల హక్కులను నాశనం చేసేందుకు ఫాసిస్ట్ పద్ధతులను ఉపయోగిస్తోంది. తద్వారా భారతదేశాన్ని ప్రపంచంలోకెల్లా అత్యంత అసమానతలతో కలిగిన సమాజాల్లో ఒకటిగా మారుస్తోంది. మరోపక్క ప్రజలను మతపరంగా విభజించేందుకు విషపూరితమైన తన మతోన్మాద సిద్ధాంతాలను ప్రయోగిస్తోంది. ఈ నేపథ్యంలో 18వ లోక్‌సభకు జరిగే ఎన్నికలు కీలకమైన మిగతా 5లో

లోపలి పేజీల్లో...

'ఆ' అడ్డంకులనూ తొలగించండి

- మార్కెట్లపై నియంత్రణ ఎత్తేయాలి
- ప్రపంచబ్యాంకు ఆదేశాలు

సందేశ్‌ఖాలీ ఘటనలు సిగ్గుచేటు

- బెంగాల్ ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం

బిజెపి అవినీతి కథ @ వన్ క్లిక్!

'స్కిల్' కేసులో చంద్రబాబుపై ఛార్జిషీట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్కిల్ డెవలప్‌మెంటు కేసులో సిఐడి అధికారులు గురువారం విజయవాడ ఎసిబి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి కె అచ్చెన్నాయుడు, గంటా సుబ్బారావు తదితర పేర్లను ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. స్కిల్ డెవలప్‌మెంటు కోసం కేటాయించిన నిధులను చంద్రబాబు పక్కదారి పట్టించేందుకు కుట్రపన్నారని ఆ ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. స్కిల్ సెంటర్ల ఏర్పాటు చేయటానికి సిమెన్స్, డిజైన్ టెక్‌లకు రూ.371 కోట్ల గ్రాంటును ఎపి ప్రభుత్వం ఇస్తున్నట్లు అచ్చెన్నాయుడు, చంద్రబాబు అవగాహన ఒప్పందానికి ఆమోదం తెలిపి, ఆ డబ్బులో ఎక్కువ సొమ్మును వీరిరువురూ స్వాహా చేశారని ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. జిఒఎంఎస్ నెంబరు 4కు విరుద్ధంగా నగదును విడుదల చేయాలని చంద్రబాబు ఆదేశించారని ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఛార్జిషీట్‌కు సంబంధించిన నిర్ధారణ కాపీలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సమర్పించామని, ఈ కేసులో ఎఫ్ఐఆర్ రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు కూడా నిరాకరించిందని ఆ ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు.

అనుచిత వ్యాఖ్యలపై ఇసి నోటీసులు

చంద్రబాబుకు రాష్ట్ర ఎన్నికల సంఘం గురువారం నోటీసులు జారీ చేసింది. మార్చి 31న ఎమ్మిగనూరు సభలో చంద్రబాబు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఇసి ఆదేశించింది. చంద్రబాబు ఎన్నికల కోడ్ నియమావళి ఉల్లంఘించారని వైసిపి నాయకుడు లేళ్ల అప్పిరెడ్డి తదితరులు ఇసికి ఫిర్యాదు చేశారు. 48 గంటల్లోగా అఫిడవిట్ రూపంలో వివరణ ఇవ్వాలని ఇసి పేర్కొంది.

మంత్రి జోగి రమేష్‌కు ఇసి నోటీసు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పింఛన్ల పంపిణీకి సంబంధించి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గానూ 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలంటూ గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, వైసిపి జనరల్ సెక్రటరీ లేళ్ల అప్పిరెడ్డికి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబును జోగి రమేష్ కించపరిచేలా మాట్లాడటమే కాకుండా, చంద్రబాబు వల్లే పింఛన్లు ఆగాయంటూ ప్రచారం చేయాలంటూ వలంటీర్లకు జోగి రమేష్ చెబుతున్న వీడియోను టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపారు. దీనిపై ఫిర్యాదు కూడా చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించిన జోగి రమేష్‌ను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేయాలంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసిపి సోషల్ మీడియాలో టిడిపి, చంద్రబాబుపై తప్పుడు, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపైనా చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. ఈ అంశంపైనా వివరణ ఇవ్వాలని వైసిపి జనరల్ సెక్రటరీ లేళ్ల అప్పిరెడ్డికి ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసింది.

'ఆ' జిల్లాలకు కొత్త ఉన్నతాధికారులు

- గుంటూరు రేంజ్ ఐజిగా సర్వశ్రేష్ఠ త్రిపాఠి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పలు జిల్లాల్లో ఇటీవల బదిలీ వేటు వేసిన ఉన్నతాధికారుల స్థానంలో నూతన అధికారులను ఎన్నికల కమిషన్ నియమించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కృష్ణా జిల్లా కలెక్టర్‌గా 2015వ సంవత్సరపు బ్యాచ్‌కు చెందిన డి.కె. బాలాజీని, అనంతపురం జిల్లా కలెక్టరుగా డాక్టర్.వి.వినోద్‌కుమార్ (2015 బ్యాచ్), తిరుపతి జిల్లా ఎన్నికల అధికారిగా ప్రవీణ్ కుమార్ (2006)ను నియమించింది. ప్రకాశం ఎస్‌పిగా సుమిత్ సునీల్, పల్నాడు ఎస్‌పిగా బిందు మాధవ్, చిత్తూరు ఎస్‌పిగా వి.ఎన్. మణికంఠ చందోలు, అనంతపురం ఎస్‌పిగా అమిత్ బర్దార్, నెల్లూరు ఎస్‌పిగా కె. ఆరిఫ్ హాఫీజ్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. గుంటూరు రేంజ్ ఐజిగా (2006 బ్యాచ్) సర్వశ్రేష్ఠ త్రిపాఠిని నియమితులయ్యారు. వీరిని తక్షణమే బాధ్యతల్లో చేరాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల విధులను సరిగా నిర్వహించకపోవడం, అధికారపక్షానికి అనుకూలంగా వ్యవహరించడం తదితర కారణాలతో వీరికి ముందున్న అధికారులను బదిలీ చేసిన సంగతి తెలిసిందే. బదిలీ అయిన వారి స్థానంలో నూతన నియమాకాల కోసం ప్రతి పోస్టుకూ ముగ్గురితో కూడిన ప్యానల్ వివరాలను పంపించాలని ఈ నెల 2వ తేదీనే ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 27 మంది పేర్లతో (9 మంది ఐఎఎస్, 18 మంది ఐపిఎస్) జాబితాను పంపించింది. ఆయా అధికారుల వార్షిక పనితీరు పరిశీలించిన ఎన్నికల సంఘం తాజా నియామకాలు చేసింది.

సర్వశ్రేష్ఠ త్రిపాఠి(ఐజి)

డి.కె.బాలాజీ(కృష్ణా కలెక్టర్)

ప్రవీణ్‌కుమార్ (తిరుపతి)

వినోద్‌కుమార్ (అనంతపురం)

20 గంటలు శ్రమించి.. చిన్నారికి ఊపిరి పోసి..

- బోరుబావిలో పడ్డ పసివాడిని రక్షించిన సహాయక బృందాలు
- కర్ణాటకలోని విజయపురలో ఘటన

6

వైసిపికి ఆమంచి రాజీనామా

- కాంగ్రెస్‌లో చేరే అవకాశం !

ప్రజాశక్తి-వేటపాలెం (బాపట్ల జిల్లా)

వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు బాపట్ల జిల్లా చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ప్రకటించారు. ఈ మేరకు గురువారం మీడియాకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు చీరాల టికెట్ కేటాయించకపోవడంతో గత కొంత కాలంగా పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తన ఇంటి వద్ద కార్యకర్తలతో సమావేశం నిర్వహించి.. ప్రజాభీష్టం మేరకు వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు ఆమంచి తెలిపారు. తన భవిష్యత్తు కార్యాచరణను ఈ నెల తొమ్మిదిన ప్రజల సమక్షంలో ప్రకటిస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్.షర్మిల, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో చర్చలు జరిపినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. త్వరలో ఆయన కాంగ్రెస్‌లో చేరే అవకాశముందని అంటున్నారు.

ఆంధ్రా పేపర్, మిమ్స్ కార్మికుల సమ్మెకు మద్దతు

- సిపిఎం రాష్ట్ర కమిటీ తీర్మానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మిమ్స్, ఆంధ్రా పేపర్ లిమిటెడ్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు సిపిఎం రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని కోరింది. గురువారం ఉదయం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశం ఈ మేరకు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. విజయనగరం జిల్లాలో 300 మంది మిమ్స్ కార్మికులు 64 రోజులు, రాజమండ్రిలో ఆంధ్రపేపర్ లిమిటెడ్‌లో 2,500 మంది కార్మికులు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరింది. యాజమాన్యం మొండివైఖరివల్లే ఈ రెండుచోట్లా కార్మికుల నిరవధిక సమ్మెలు సాగుతున్నాయని పేర్కొంది. ఆంధ్రపేపర్ లిమిటెడ్‌లో నాలుగేళ్ల నుండి వేతన ఒప్పందాలు చేయకుండా యాజమాన్యం కాలయాపన చేస్తోందని తెలిపారు. గత ఆరేళ్లుగా ప్రతి సంవత్సరం సుమారు రూ.200 కోట్ల నికరలాభం ఈ సంస్థ ఆర్జించిందని పేర్కొన్నారు. యూనియన్‌కు ఎన్నికలు జరగకుండా కోర్టులను అడ్డుపెట్టుకుని నాటకాలు ఆడుతోందని, సీనియర్ కార్మికులను తొలగించి కొత్త కార్మికులను నియమించి తక్కువ జీతాలు ఇస్తోందని, పనిభారం పెంచిందని తెలిపారు. పర్మినెంటు, కాంట్రాక్టు కార్మికులందరూ మూడు రోజుల నుండి కంపెనీలోనే బైఠాయించారని, సమస్యను పరిష్కరిస్తేనే సమ్మెను విరమిస్తామని పట్టుదలగా ఉన్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నిసార్లు యూనియన్లు ప్రయత్నించినా చర్చలు జరపకుండా యాజమాన్యం మొండివైఖరి ప్రదర్శించిందని, గత్యంతరం లేక కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారని పేర్కొన్నారు. మిమ్స్ యాజమాన్యం కార్మిక సంఘాలు ఉండకూడదని, బయట నాయకులను అనుమతించబోమని చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తోందని తెలిపారు. కార్మికులంతా సిఐటియు యూనియన్లోనే ఉన్నా సిఐటియు బయట నాయకులతో మాట్లాడనని చెప్పడం టియు చట్టాన్ని ధిక్కరించడమేనని, యాజ మాన్యంపై మిగతా 2లో

సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న బివి రాఘవులు

శుభకార్యానికి వెళ్లి మృత్యు ఒడికి

వేర్వేరు ప్రమాదాల్లో ఏడుగురు మృతి • పలువురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- యంత్రాంగం

శుభకార్యంలో జరిగిన ముచ్చట్లను నెమరువేసుకుంటూ వారంతా తిరుగు ప్రయాణమయ్యారు. మరికొద్ది గంటల్లో ఇంటికి చేరుకుంటామని అనుకుంటున్న తరుణంలో లారీ రూపంలో వారిని మృత్యువు కబళించింది. ఆనందగ డియాలు కళ్లముందే మాయమయ్యాయి. గురువారం జరిగిన వేర్వురు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన పది మంది శ్రీకాకుళం జిల్లా పొందూరు సమీపంలోని పొంగనాపల్లి గ్రామంలో వివాహానికి వెళ్లారు. మినీ వ్యాన్‌లో తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. విశాఖ జిల్లా పెందుర్తి సమీపంలోని అక్కిరెడ్డిపాలెం జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని గురువారం తెల్లవారుజామున మినీ వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హనుమంతు ఆనందరావు (45) హనుమంతు శేఖరరావు (15), చింతాడి ఇందు (65) అక్కడికక్కడే మృతిచెందారు. ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురానికి చెందిన ఇసురు మాధవరెడ్డి (50), కృష్ణవేణి (39) పశ్చిమగోదావరి జిల్లా మండల కేంద్రమైన పెనుగొండలో స్థిరపడ్డారు. బుధవారం అర్ధరాత్రి పాలకొల్లులో జరిగిన ఓ వివాహానికి హాజరై తిరిగి పెనుగొండ ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. పోడూరు మండలం జగన్నాధపురం రైస్‌మిల్లు వద్దకు వచ్చేసరికి ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి లారీ ఢీకొంది. కృష్ణవేణి ఘటనాస్థలంలోనే మరణించగా.. మాధవరెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను ఇచ్ఛాపురంకు తరలించారు.

కృష్ణా జిల్లా గన్నవరానికి చెందిన తమ్మిన సుబ్రహ్మణ్యం (42) రంగారెడ్డి జిల్లాకు చెందిన చేకూరి పల్లయ్య చౌదరి (53) బావాబావమరుదులు. వీరిద్దరూ విజయవాడలో ఓ శుభకార్యంలో పాల్గొన్న అనంతరం అన్నవరంకు కారులో బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు వద్ద కారు అదుపు తప్పి ఆగి ఉన్న ఓ లారీని వెనుక నుంచి ఢీకొట్టారు. కారులో ఉన్న ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు.

తాళ్లూరులో జరిగిన ప్రమాదంలో ధ్వంసమైన కారు

చాగలమర్రిలో 44.1 డిగ్రీల ఉష్ణోగ్రత

- నేడు 315 మండలాల్లో వడగాడ్పులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గురువారం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాల జిల్లా చాగలమర్రిలో 44.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కడప జిల్లా చిన్నచెప్పల్లిలో 43.9 డిగ్రీలు, కర్నూలు జిల్లా లద్దగిరిలో 43.8 డిగ్రీలు, ప్రకాశం జిల్లా దరిమడుగు 43.6, అనంతపురం జిల్లా తెరన్నపల్లి 43.5, నెల్లూరు జిల్లా మనుబోలు, తిరుపతి జిల్లా చియ్యవరంలో 43.2, శ్రీసత్యసాయి జిల్లా కుటగుల్లలో 43.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 18 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ మేరకు సంస్థ ఎమ్‌డి ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా 315 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం వుందన్నారు. శుక్రవారం 109 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 206 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని, అలాగే శనివారం 115 మండలాల్లో తీవ్ర, 245 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపారు. శ్రీకాకుళం 24 మండలాల్లో, విజయనగరం 25, పార్వతీపురం మన్యం 14, అల్లూరి సీతారామరాజు 6, విశాఖపట్నం మూడు, అనకాపల్లి 16, కాకినాడ 11, అంబేద్కర్ కోనసీమలో ఒక మండలం, తూర్పుగోదావరిలో తొమ్మిది మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం వుందని పేర్కొన్నారు.

వైసిపిలోకి విష్ణువర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-కావలి

నెల్లూరు జిల్లా అల్లూరు నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి వైసిపిలో చేరారు."మేమంతా సిద్ధం "పర్యటనలో ఉన్న సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని శ్రీకాళహస్తిలో గురువారం కలిశారు. విష్ణు వర్ధన్ రెడ్డికి వైసిపి కండువా కప్పి ఆయనను పార్టీలోకి సిఎం ఆహ్వానించారు.

కోటి నగదు, బంగారం స్వాధీనం

ప్రజాశక్తి-యంత్రాంగం

ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు.సరైన పత్రాలు లేని నగదు, నగలును సీజ్ చేశారు. వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరులో రూ.54 లక్షల విలువచేసే బంగారు ఆభరణాలను సీజ్ చేశారు. ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులో ప్రొద్దుటూరుకు చెందిన నేలటూరు ఉబేదుల్లాకు చెందిన కారులో 830 గ్రాముల బంగారు ఆభరణాలకు సంబంధించి బిల్లులు లేనందున సీజ్ చేశారు. అన్నమయ్య జిల్లా గాలివీడులో ఏలూరు జిల్లా కాటిపాడుకు చెందిన ఎం.నటరాజ నుంచి రూ.2 లక్షలు, ఎస్.వినోద్‌కుమార్ నుంచి రూ.1.50 లక్షలను నగదును స్వాధీనం చేసుకున్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లిలో జయజ్యోతి సిమెంట్ ఫ్యాక్టరీ లారీలో రూ.91 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం వేగవరం చెక్‌పోస్టు వద్ద రూ.లక్ష, భీమడోలు మండలం పొలసానిపల్లి- ద్వారకాతిరుమల రహదారిపై రూ.2 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తెలిపారు.

సంపూర్ణ మద్దతు

(మొదటిపేజీ తరువాయి)

తక్షణ చర్యలు తీసుకోవాలని తీర్మానంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యాజమాన్యంపై చర్యలు తీసుకోకుండా నిరవధిక సమ్మెను నిషేధించిందని, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం కొమ్ముకాయడం దుర్మార్గమని పేర్కొంది. కార్మికులకు 2019వ సంవత్సరం నుండి వేతన ఒప్పందాలు చేయకుండా మొండివైఖరి ప్రదర్శిస్తోందని, ఏడు దఫాలుగా కరువుభత్యం కూడా చెల్లించలేదని పేర్కొంది. కార్మికుల ఆందోళన తీవ్రతరం అయిన తరువాత యాజమాన్యం చర్చలు సాగిస్తున్నాయని, అయినా 2024 ఆగస్టు నుండి మాత్రమే వేతన ఒప్పందం చేస్తామని, అక్టోబరు 2024 నుండి మాత్రమే కరువు భత్యం చెల్లిస్తామని యాజమాన్యం ప్రతిపాదించిందని, దీన్ని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు వైఖరిని సిపిఎం తీవ్రంగా ఖండించింది.

దగాపడ్డ కౌలు రైతు

(మొదటిపేజీ తరువాయి)

పేరిట ప్రకటించిన పథకంలో కౌలు రైతులకు తొలి కిస్తు ఇవ్వలేదు. ఎన్నికల తర్వాత ఇస్తామని జీఓలో పేర్కొన్నారు.

సిసిఆర్‌సి దారుణం

వైసిపి ప్రభుత్వం కౌలు రైతుల ఉసురు పోసుకుంది. ఎల్ఇసి, సిఒసిలను రద్దు చేసి పంట సాగుదారు హక్కు కార్డు (సిసిఆర్‌సి)లను ప్రత్యేక చట్టం తెచ్చి ప్రవేశపెట్టింది. అప్పటి వరకు భూమి యజమానుల రాతపూర్వక అనుమతి లేకుండా గుర్తింపు కార్డులిచ్చారు. కొత్త చట్టంలో ఓనర్ల సంతకం తప్పనిసరి చేశారు. దాంతో కార్డుల జారీ తగ్గిపోయింది. ఆ మేరకు బ్యాంక్ రుణాల మంజూరూ పడిపోయింది. ఈ ఐదేళ్లలో ఈ ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా 2.29 లక్షల మందికి (జనవరి వరకు) రూ.1,020 కోట్ల రుణాలిచ్చారు. ఆర్ఎంజి, జెఎల్‌జిలకు రుణాలిచ్చామంటున్నా అవేమీ కౌలు రైతులకే పరిమితం కాదు. ఇక రైతు భరోసా విషయానికొస్తే 15 లక్షల మందికి ఇస్తామని తొలుత అసెంబ్లీలో ప్రకటించారు. అనంతరం భూమి లేని వారికేనన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకేనని మెలిక పెట్టారు. ఐదేళ్లలో ఏ సంవత్సరంలోనూ లక్ష మంది కౌలు రైతులకు భరోసా దక్కడం గగనమైంది. విపత్తు బాధితులకు ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా, సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, చివరికి పంటలు అమ్ముకొనే దగ్గరా ఇ-క్రాప్ అనడంతో సరైన రికార్డులు, గుర్తింపు లేక కౌలు రైతులు దారుణంగా నష్టపోయారు.

దిగజారుడును కప్పిపుచ్చుకునేందుకే

- మోడీ 400 సీట్లు ప్రచారంపై బివి రాఘవులు
- రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలను నిలదీయాలని పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అనేక రాష్ట్రాల్లో బిజెపి దిగజారిపోతోందని, దీన్ని కప్పిపుచ్చుకునేందుకే మోడీ 400 సీట్లంటూ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా విజయవాడ వచ్చిన ఆయన మాట్లాడుతూ బిజెపి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని అన్నారు. ఇండియా బ్లాక్‌లో పార్టీలు సీట్ల అవగాహన కుదుర్చుకుని రోజురోజుకూ పుంజుకుంటున్నాయని తెలిపారు. మోడీ ప్రభుత్వం సిబిఐ, ఇడి, ఐటిలను ఇండియా వేదికలోని ప్రతిపక్షపార్టీలపైకి ఉసిగొల్పుతోందని అన్నారు. అయినా ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను అక్రమంగా అరెస్టు చేసి ఇండియా వేదిక ఎన్నికల ప్రచారాన్ని దెబ్బతీయాలని బిజెపి కుట్ర చేస్తోందని పేర్కొన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు తరువాత పరిస్థితి మారిందని చెప్పారు. అవినీతి చేసిన వారిని ఎన్‌డిఎ కూటమిలో చేర్చుకుని వారికి సీట్లు ఇవ్వడం చూస్తుంటే బిజెపి చేస్తున్న ప్రచారం బూటకమని తేలిపోయిందని అన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు కూటమి కట్టాయని, వాటిని నిలదీయాలని కోరారు. వైసిపి నంగనాచిమాటలు చెబుతూ బిజెపిని విమర్శించడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై మాట్లాడే హక్కు సిపిఎం, వామపక్షాలకు మాత్రమే ఉందన్నారు. వైసిపి, టిడిపిలు అనవసర విషయాలపై పరస్పరం దూషించుకుంటూ ప్రజా సమస్యలను ఎజెండాలోకి రానీయకుండా చేస్తున్నాయని చెప్పారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీలతో కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని అనుకుంటున్నట్లు తెలిపారు.

రోడ్‌షోలో అభివాదం చేస్తున్న చంద్రబాబు

అప్పులతో సంక్షేమం అభివృద్ధి కాదు?

- వైసిపి డిఎన్‌ఎలోనే శవ రాజకీయముంది
- కొవ్వూరు ప్రజాగళం సభలో టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

అప్పులు చేసి సంక్షేమం చేయడం అభివృద్ధి కాదని, కాళ్ల కడుక్కోవడానికి కూడా నీళ్లు లేని పరిస్థితులు రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో నెలకొన్నాయని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. నాకు ఓ విజన్ ఉంది, నిర్దిష్టమైన ప్రణాళికతో సంపదను సృష్టిస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు. గురువారం తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో ఆయన రోడ్ షో నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. జగన్‌రెడ్డికి శవ రాజకీయాలు అలవాటుగా మారిపోయాయని, వైసిపి డిఎన్‌ఎలోనే శవ రాజకీయం ఉందని విమర్శించారు.

మనుషుల్ని చంపేసి, దండేసి, ఎదుటివారిపై నెట్టి ఓట్లు అడిగే దుర్మార్గుడు ఈ జగన్‌మోహన్‌రెడ్డి అని మండిపడ్డారు. 2014లో తండ్రి లేని బిడ్డ ఓటు వేయండి అని అభ్యర్థించారు, కానీ రాష్ట్రాభివృద్ధి కోసం టిడిపికి ఓటు వేశారని తెలిపారు. 2019లో మళ్లీ శవ రాజకీయానికి తెరలేపి తొలుత కోడికత్తి డ్రామా, తర్వాత బాబాయి బాత్రూం మర్డర్ తీసుకొచ్చారని ఆరోపించారు. వృద్ధులు, వితంతువులకు పింఛన్లు ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని, 2014లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూ.200 ఉన్న పింఛనును రూ.2000 చేశామని తెలిపారు. 'గతంలో నేను ప్రతి అవ్వకు, తాతకు చెప్పా.. పెద్ద కొడుకుగా అండగా ఉంటానని చెప్పాను. ఆ మేరకు పింఛను రూ.2000 చేశాను. అన్న క్యాంటీన్ పెట్టి ప్రతి పేద వాడికి రూ.ఐదుకే కడుపు నిండా అన్నం పెట్టాను. కానీ, సచివాలయ ఉద్యోగులు 1.35 లక్షల మంది ఉన్నారు. వారితో పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తే, సచివాలయాలకు రావాలన్నారు. ఇది ప్రభుత్వ హత్యలు కావా?' అని ప్రశ్నించారు.

జగన్ రెడ్డి పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారా? మహిళలు సంతోషంగా ఉన్నారా? బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలు ఎవరైనా సంతోషంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. ఇసుక, మద్యంలో దోచుకున్న డబ్బుతో ఓట్లు కొనడానికి సిఎం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జగన్ రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తే.. రాష్ట్రంలో ఉపాధి దొరక్క ప్రజలంతా పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. జగన్ రెడ్డిని గద్దె దించితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జాబు కావాలంటే బాబు రావాలనేది నా బ్రాండ్, గంజాయి రావాలంటే జగన్ రావాలనేదది వారి బ్రాండ్ అని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల తర్వాత గంజాయి, డ్రగ్స్, జే బ్రాండ్ మద్యం, ఇసుక కొరత లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను ఈ సందర్భంగా వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉండే కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొస్తామని, వర్క్ ఫ్రం హోం సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక చట్టమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కోసం పోరాడుతున్న న్యాయవాదులకు మనస్ఫూర్తిగా మద్దతిస్తున్నామని అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తామని తెలిపారు.

'కెజిబివి' సమస్యలు పరిష్కరించాలి

- సమగ్రశిక్షా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కెజిబివిల్లోని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎపి సమగ్రశిక్షా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌కు ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, అధ్యక్షులు బి కాంతారావు గురువారం లేఖ రాశారు. హైకోర్టు తీర్పు, సమ్మె అగ్రిమెంట్‌ను అనుసరించి వెంటనే మినిమం టైమ్‌స్కేల్ అమలు చేయాలని కోరారు. కాంట్రాక్టు పద్ధతిలో ఉన్న ఒకేషనల్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లకు ఒప్పందం ప్రకారం 23 శాతం వేతనాలు పెంచాలన్నారు. ఏకపక్షంగా అవుట్‌సోర్సింగ్ పద్ధతిలోకి మార్చిన అకౌంటెంట్స్, ఎఎన్‌ఎంలను తిరిగి కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చాలని కోరారు. పార్వతీపురం, మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో కెజిబివి సిబ్బంది సమ్మెకాలంలో విధులకు హాజరైన రోజు నుంచి వేతనాలు చెల్లించాలన్నారు. ఇటీవల నియామకాల్లో ప్రిన్సిపల్, పిజిటిలుగా ఎంపికైన వారిని గతంలో కెజిబివి సర్వీసును పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. కోర్టు కేసులు పూర్తయ్యాయని, కాబట్టి పరస్పర అంగీకార బదిలీ అయిన వారిని కొత్త స్థానాల్లో చేరేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రిన్సిపల్స్, సిఆర్‌టిలకు మే, జూన్, జులై 2023 నెలలకు పెరిగిన వేతనం ఎరియర్స్ చెల్లించాలన్నారు. డైలీవైజ్‌లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న నాన్‌టీచింగ్ సిబ్బందిని ఆప్కాస్ పరిధిలోకి తీసుకొచ్చి వేతనాలు పెంచాలని కోరారు.

పింఛన్ల కోసం వెళ్లి ముగ్గురు వృద్ధులు మృతి

ప్రజాశక్తి-యంత్రాంగం

పింఛన్ల పంపిణీలో గురువారం విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. మండుటెండల్లో పెన్షన్ కోసం వెళ్లి వైఎస్ఆర్ కడప, అనంతపురం జిల్లాల్లో ముగ్గురు వృద్ధులు ప్రాణాలు కోల్పోయారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం పోతంగి సచివాలయం పరిధిలోని పింఛన్ లబ్ధిదారులు సుమారు పది కిలోమీటర్ల దూరం నడిచి సచివాలయానికి వచ్చారు. ఎండ తీవ్రతతో సచివాలయం ఎదురుగానున్న హైవే రోడ్డు పక్కన చెట్టు నీడన పడిగాపులు కాశారు. వైఎస్ఆర్ జిల్లా సింహాద్రిపురం మండలం లోమడ గ్రామానికి చెందిన నారాయణమ్మ(70) పింఛను తీసుకునేందుకు గ్రామంలోని సచివాలయం వద్దకు వెళ్లారు. తిరిగి వస్తూ ఎండకు తట్టుకోలేక దారి మధ్యలోనే సొమ్మసిల్లి పడిపోయారు. కుటుంబ సభ్యులు ఆమెను పులివెందులలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె చనిపోయారు. వడదెబ్బ తగిలి మరణించినట్లు వైద్యులు తెలిపారు. అనంతపురం జిల్లా తాడిపత్రి టైలర్స్ కాలనీకి చెందిన హుస్సేన్‌మియా (72) పింఛను కోసం బుధవారం సచివాలయం వద్దకు వెళ్లారు. మధ్యాహ్న సమయంలో ఇంటికి వస్తుండగా ఎండవేడిమికి కళ్లు తిరిగి కింద పడ్డారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆయన్ను తాడిపత్రి ప్రభుత్వ ఆస్పత్రితికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం హుస్సేన్‌మియా మరణించారు. తాడిపత్రి మండలం చిన్నపడమల గ్రామానికి చెందిన ఆదెమ్మ (70) పింఛను తీసుకు నేందుకు బుధవారం మధ్యాహ్నం సచివాలయానికి వెళ్లారు. ఎండకు తట్టుకోలేక అస్వస్థకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఆదెమ్మ మరణించారు.

కూటమిలో మార్పులు చేర్పులు?

- నర్సాపురం ఎంపి అభ్యర్థిగా రఘురామకృష్ణంరాజు
- మరికొన్ని స్థానాల్లో కొత్త అభ్యర్థులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి-జనసేన-బిజెపి కూటమిలో మార్పులు, చేర్పులు ఉంటుందనే చర్చ ఆయా పార్టీల్లో జరుగుతుంది. ఇరు పార్టీలు పరస్పర అవగాహనతో కొన్ని నియోజకవర్గాలను మార్చుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా కొన్ని చోట్ల ప్రకటించిన అభ్యర్థుల స్థానాల్లో కొత్త అభ్యర్థులను ప్రకటిస్తారని తెలుస్తోంది. పొత్తులో భాగంగా నర్సాపురం లోక్‌సభను బిజెపి తీసుకుంది. అయితే ఆ పార్టీ ప్రకటించిన అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అయితే వైసిపి సులువుగా గెలుస్తుందన్న అభిప్రాయానికి కూటమి పార్టీలు వచ్చాయి. దీంతో ఈ సీటును టిడిపి తీసుకుని బిజెపికి ఏలూరు లోక్‌సభ సీటును ఇచ్చేందుకు నిర్ణయం జరిగినట్లు తెలిసింది. టిడిపి తరపున సిట్టింగ్ ఎంపి కనుమూరు రఘురామకృష్ణంరాజు ఈ నియోజకవర్గం నుండి బరిలోకి దిగనున్నారు. ఎన్నికల పర్యటనలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబును ఆయన బుధవారం కలిశారు. శుక్రవారం అధికారికంగా తెలుగుదేశం పార్టీలో ఆయన చేరనున్నారు. అనంతరం నర్సాపురం అభ్యర్థిగా టిడిపి ప్రకటిస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. వీటితో పాటు మరికొన్ని చోట్ల టిడిపి తన అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. గజపతి నగరం అభ్యర్థిగా కొండపల్లి శ్రీనివాస్‌ను, శ్రీకాకుళం అభ్యర్థిగా గోండు శంకర్, పైలా ప్రసాద్‌ను మాడుగులకు, కొలికపూడి శ్రీనివాస్ తిరువూరుకు, మడకశిర ఎంఈ సునీల్ కుమార్‌ను, తంబళ్లపల్లికి జయచంద్రారెడ్డిని, ఆదిమూలం కొనేటిని సత్యవేడుకు, సొంగ రోషన్‌ను చింతలపూడి అభ్యర్థులుగా టిడిపి తన అభ్యర్థులుగా ప్రకటించింది. వీరిలో కొంతమందిపై వ్యతిరేకత ఉండగా, మరికొన్ని చోట్ల ప్రత్యర్థులు బలంగా ఉన్నారని తేలినట్లు సమాచారం, దీంతో వీరిని మార్చే పనిలో టిడిపి అధిష్టానం ఉన్నట్లు సమాచారం. దీనికి సంబంధించి కసరత్తు కూడా పూర్తయినట్లు చెబుతున్నారు.

పాతపట్నం అభ్యర్థిగా కలమట వెంకట రమణ, శ్రీకాకుళం అభ్యర్థిగా గుండా లక్ష్మీదేవి, మాడుగుల రామానాయుడు, మడకశిర నుంచి పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజును, చింతలపూడి నుంచి కెఎస్ జవహర్‌ను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తిరువూరు నుంచి వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే కొక్కిలగడ్డ రక్షణనిధి పేరు తెరపైకి వస్తోంది. ఆయన వైసిపి నుంచి బయటకు వచ్చారు. బిజెపి కూడా అనపర్తి అభ్యర్థిగా ప్రకటించిన శివకృష్ణరాజును మార్చాలని భావిస్తున్నట్లు తెలిసింది. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తన సొంత గ్రామం రంగాపురం నుంచి సర్పంచ్‌గా పోటీ చేస్తే ఆయనకు డిపాజిట్లు కూడా దక్కలేదు. దీంతో శివకృష్ణరాజును మార్చాలనే నిర్ణయం తీసుకుంది. అనపర్తి టిడిపి ఇన్‌చార్జి నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని బిజెపిలో చేరాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. పార్టీ మారే ప్రసక్తే లేదని రామకృష్ణారెడ్డి చెప్పినట్లు తెలిసింది. దీంతో ఈ సీటును టిడిపికి అప్పగించి మరో సీటును తీసుకోవాలని బిజెపి ఆలోచిస్తున్నట్లు సమాచారం. జమ్మలమడుగు శాసనసభ అభ్యర్థిగా చపిడిరాళ్ల ఆదినారాయణ రెడ్డిని బిజెపి ప్రకటించింది. కడప లోక్‌సభ టిడిపి అభ్యర్థిగా ఆయన సోదరుని కుమారుడు చపిడిరాళ్ల భూపేష్ రెడ్డిని టిడిపి ప్రకటించింది. తమ పార్టీలు ఒప్పుకుంటే కడప లోక్‌సభ నుంచి తాను పోటీ చేస్తానని, జమ్మలమడుగు నుంచి భూపేష్ పోటీ చేస్తారని ఇటీవల ఆదినారాయణరెడ్డి వెల్లడించారు. ఈ నిర్ణయంపై ఇరుపార్టీలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయో వేచిచూడాల్సి ఉంది.

ఒక పార్లమెంట్, 8 అసెంబ్లీ స్థానాల్లో పోటీ

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ
- కాంగ్రెస్‌తో కుదిరిన ఒప్పందం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సీట్ల పంపకాల్లో రాష్ట్రంలో కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. ఒక పార్లమెంట్, ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో సిపిఐను బలపర్చటానికి కాంగ్రెస్ పార్టీ అంగీకారం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఎపిసిసి చీఫ్ షర్మిల నివాసంలో ఇరు పార్టీల మధ్య చర్చలు జరిగాయని, షర్మిలతోపాటు రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, కె.రాజు పాల్గొన్నారని తెలిపారు.

సిపిఐ నుంచి రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు జి. ఓబులేషు పాల్గొన్నారని, ఈ సమావేశంలోనే సిపిఐని కాంగ్రెస్ పార్టీ బలపరుస్తుందనే అంశాన్ని ప్రకటించారని వివరించారు. దీనిలో భాగంగా గుంటూరు పార్లమెంట్‌తోపాటు విజయవాడ వెస్ట్, విశాఖపట్నం వెస్ట్, అనంతపురం, పత్తికొండ, తిరుపతి, రాజంపేట, ఏలూరు, కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఇదే అంశంపై ఎపిసిసి కూడా ఒక ప్రకటన విడుదల చేసింది.

ఉద్యోగుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తోన్న ఇసి : సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ ఎలాంటి కారణాలు చూపకుండానే ఉద్యోగుల మనోస్థైర్యం దెబ్బతినేలా వ్యవహరించడం తగదని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తప్పుడు ఆరోపణలతో విపక్షాలు ఫిర్యాదులు చేయగానే విచారణ లేకుండా ఐఎఎస్, ఐపిఎస్‌లపై చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాన మంత్రి పాల్గొన్న సభను టిడిపి, బిజెపి, జనసేన కలిసి నిర్వహించాయని, కేంద్ర బలగాల రక్షణలో ప్రధాని పర్యటన జరిగితే రాష్ట్ర పోలీసులను బాధ్యులను చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు, పురందేశ్వరి వైఫల్యాన్ని రాష్ట్ర పోలీసులపై రుద్దే ప్రయత్నం చేశారని విమర్శించారు. కూటమిలో ఉన్నారు కాబట్టే పైనుంచి ఒత్తిడి చేయించి మరీ అధికారుల్ని బదిలీ చేయించారని విమర్శించారు. వలంటీర్ల వ్యవస్థలో మొదటి రోజునే 80 శాతం పెన్షన్లు లబ్ధిదారులకు అందేవని, ఇప్పుడు రెండు రోజులు గడిచినా 60 శాతం మాత్రమే పంపిణీ జరిగిందని తెలిపారు.

బిజెపిది బరితెగింపు రాజకీయం : పేర్ని నాని

రాష్ట్రంలో బిజెపి బరితెగింపు రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి పేర్ని నాని విమర్శించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరిది కళ్లలో ఆనందం కోసం అడ్డదారుల్లోనైనా టిడిపిని అధికార పీఠం ఎక్కించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి తాపత్రయ పడుతున్నారని అన్నారు. 22 మంది ఐఎఎస్, ఐపిఎస్‌లను బదిలీ చేసి వారి స్థానంలో వేరేవారిని పెట్టాలంటూ జాబితాను ఏ హోదాలో ఇచ్చారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాపులకు తురుపు ముక్కగా చెప్పుకునే పవన్‌కల్యాణ్ కూడా తనకు ఇచ్చిన సీట్లలో కాపులకు కాకుండా చంద్రబాబు చెప్పిన వారికి ఇచ్చారని చెప్పారు.

తాగునీటి చెరువులకు నీటిని విడుదల చేయండి : సిఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తాగునీటి ఎద్దడిని అధిగమించేందుకు చెరువులను, కుంటలను, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. ఇందుకు గానూ ఈ నెల 6 నుంచి ప్రకాశం బ్యారేజీ నుంచి, 8 నుంచి నాగార్జునసాగర్ నుంచి నీటిని కాల్వలకు విడుదల చేయాలని జలవనరులశాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం తాగునీటి సమస్య, ఉపాధి హామీ పనులపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. ప్రకాశం బ్యారేజీ నుంచి ఏలూరు కాలువ, బందరు కాలువ, రైవస్ కాలువల ద్వారా ఎన్‌టిఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాలకు, బకింగ్ హామ్ కెనాల్ ద్వారా గుంటూరు, బాపట్ల జిల్లాలకు తాగునీటిని విడుదల చేయాలన్నారు. అలాగే నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువ ద్వారా పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాలకు ఈ నెల 8 నుంచి 18 వరకు 10 రోజులపాటు నీటిని విడుదల చేయాలన్నారు. ప్రకాశం బ్యారేజీ, నాగార్జునసాగర్ నుంచి విడుదలయ్యే నీరు ఇతర అవసరాలకు మళ్లకుండా కేవలం తాగునీటి అవసరాలకు వినియోగించేలా చూడాలన్నారు. ఇందుకోసం అన్ని కాలువలపై నిఘా పెంచాలన్నారు. అలాగే తీవ్ర కొరత గల ప్రాంతాలకు ట్యాంకుల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలన్నారు.

పది గంటల్లోపు 'ఉపాధి' పనులు ముగించాలి

ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ పథకం పనులు ఉదయం పది గంటల్లోపు ముగించాలని సిఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. పనులకు వచ్చే కూలీలంతా తాగునీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు.

ఉపాధి పనులు నిర్వహించే ప్రాంతాల్లో కూలీలకు తగిన వసతి, మెడికల్ కిట్లను వుంచాలన్నారు. సమావేశంలో జలవనరులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్‌శాఖ కమిషనరు కె కన్నబాబు, జలవనరులశాఖ ఇఎన్‌సి కె నారాయణరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ సిఇ గాయత్రి, భూగర్భ జలవనరులశాఖ డైరెక్టరు జాన్ సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పక్కా : రఘురామకృష్ణంరాజు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

మీడియాతో మాట్లాడుతున్న రఘురామకృష్ణంరాజు

ఈ ఎన్నికల్లో తాను పక్కాగా పోటీలో ఉంటానని నరసాపురం ఎంపి కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. అయితే, తాను పార్లమెంటుకు వెళ్లాలనుకుంటున్నానని, ప్రజలు అసెంబ్లీలో ఉండాలని కోరుకుంటున్నారని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఆయన తన నివాసంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే తాను టిడిపి కూటమి తరుపున పోటీ చేస్తానని చెప్పానన్నారు. నరసాపురం ఎంపి సీటు తనకు కేటాయిస్తే రెండు లక్షల ఓట్ల మెజార్టీతో గెలుస్తానని తెలిపారు. అయితే, తాను పోటీ చేసేది ఎంపి స్థానానికా, ఎమ్మెల్యే స్థానానికా అనేది రెండు రోజుల్లో తేలుతుందన్నారు. తాను అసెంబ్లీ సీటు అడగలేదని, నరసాపురం ఎంపి సీటు అడుగుతున్నానని స్పష్టం చేశారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో చంద్రబాబును కలవనున్నట్లు చెప్పారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకూడదని, టిడిపి కూటమి తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

కష్టాల నిలయంగా టిడ్కో కాలనీ

- గుడివాడలో అవస్థలు ఎదుర్కొంటున్న లబ్ధిదారులు
- అభివృద్ధి కమిటీ పోరాటంతో వెలిగిన లైట్లు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాష్ట్రంలో అతిపెద్దదైన గుడివాడ టిడ్కో కాలనీలో ప్రజల అవస్థలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వేసవిలో సమస్య మరింత తీవ్రమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాలనీ నిర్మించినా దానికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. దీనిపై కాలనీ వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 7900 ఇళ్లు ఇప్పటికే కేటాయించారు. అద్దెలు కట్టుకోలేని సామాన్యులు అక్కడకు వెళ్లిపోయారు. అద్దెల బారం తప్పిందనుకుంటే బ్యాంకుల కిస్తీలు పెద్ద సమస్యగా ముందుకొచ్చింది. పోనీ కిస్తిలు కట్టుకుని ఉందామనుకున్నా అక్కడ కనీస సదుపాయాలు కరువయ్యాయనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికీ నీటి సరఫరా సవ్యంగా లేదు రెండురోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారు. ఇదొక సమస్య అనుకుంటే అడపా దడపా వచ్చినా భవనాలపై పెట్టిన ట్యాంకుల్లో నీరు నిలవడం లేదు. ఇళ్లలో కుళాయిలు సరిగా బిగించకపోవడంతో ట్యాంకులు నిండగానే చాలా ఇళ్లలో నీరు కారిపోతోంది. కేటాయించని ఇళ్లకు తాళాలు వేసి ఉండటంతో ఆళ్లలో కుళాయిలు ఊడిపోయి నీరు బయటకు పోతోంది. తాళాలు లేకపోవడంతో వాటిని ఆపలేక నానా అవస్థలూ పడుతున్నారు. దీనికితోడు గతంలో వేసిన కుళాయిలను కొంతమంది పీక్కుపోయారు. భవనాలపై ట్యాంకుల్లోకి నీరు వెళ్లగానే అవన్నీ కిందకు పోతున్నాయి. ఇటీవల రెండురోజులకు ఒకసారి స్నానం చేశామని బాధితులు ప్రకటించారు. దీంతో తాత్కాలింగా నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. దీనికోసం అక్కడ ప్రతిరోజూ వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే భవనాలపై ట్యాంకర్లలో నీరు బయటకు పోతున్న అంశంపై అధికారులు దృష్టి సారించడం లేదు. తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకుంటున్నారు మినహా శాశ్వత పరిష్కారం చేయలేదు. ఇదో పెద్ద సమస్యగా ఉంది. వేసవి నేపథ్యంలో నీటి అవసరాలు ఎక్కువగా ఉంటాయి. ఈ ఏడాది ఎండలూ ఎక్కువగానే ఉంటాయని అధికారులు ప్రకటిస్తున్న నేపథ్యంలో అక్కడ నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే ట్యాంకుల నీళ్ల దగ్గర ఘర్షణలు మొదలవుతున్నాయి. రెండు రోజుల క్రితం మంచినీళ్ల కోసం ఘర్షణ జరిగి పోలీసు కేసుల వరకూ వెళ్లింది.

పోరాటంతో వెలిగిన వీధిదీపాలు

అక్కడ సమస్యలు తిష్టవేయడం వైసిపి, టిడిపి పట్టించుకోకపోవడంతో లబ్దిదారులందరూ టిడ్కోకాలనీ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కమిటీ ఆధ్వర్యంలో మంచినీరు, విద్యుత్, డ్రైనేజీ సమస్యలపై ఆందోళనలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావుతోపాటు ఇతర పార్టీల నాయకులకూ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వీధిదీపాలు వేయిస్తానని తెలిపారు. అందులో భాగంగా రెండురోజుల నుండి అక్కడ వీధిదీపాలు వెలిగించారు. అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి బి.అరుణ మాట్లాడుతూ కాలనీ కట్టించినా కనీస సదుపాయాలు ముఖ్యంగా నీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. వీధిదీపాలపై తమ ఆందోళన ఫలితంగా లైట్లు వేయిస్తున్నారని పేర్కొన్నారు. అధ్యక్షులు సంగమ్మ మాట్లాడుతూ నీటి సమస్యను వెంటనే తీర్చాలని కోరారు.

417 మంది వలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రంలో వలంటీర్ల రాజీనామాల పర్వం కొనసాగుతుంది. పలు జిల్లాల్లో 417 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా గురువారం రాజీనామాలు చేశారు. తమ రాజీనామాలను ఎంపిడిఒ, మున్సిపల్ కార్యాలయాల్లో, సచివాలయాల్లో అందజేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సేవ చేసే తమ పట్ల ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేయడంతో మనస్తాపం చెంది రాజీనామాలు చేస్తున్నట్లు వలంటీర్లు తెలిపారు. దీనికితోడు ఎన్నికల కమిషన్ కూడా విధులకు దూరం పెట్టడంతో రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. పల్నాడు జిల్లాలో 59 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో 30 మంది, ధూళిపాళ్లలో 19, బెల్లంకొండ మండలం పాపాయపాలెంలో 10 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. జగనన్న తోడుగా నడిచేందుకు కొంతమంది, వ్యక్తిగత కారణాలతో మరికొంత మంది రాజీనామా చేసినట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీలో 290 మంది వలంటీర్లు మున్సిపల్ కమిషనర్ రవిబాబుకు రాజీనామాలను అందజేశారు. దేవరాపల్లి మండలం బి.కింతాడ గ్రామ సచివాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 13 మంది తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందించారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం నెగ్గిపూడిలో 21 మంది వలంటీర్లు రాజీనామా లేఖలను గ్రామ సచివాలయానికి అందించారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండలంలోని వల్లాపల్లి గ్రామ సచివాలయ పరిధిలో 10 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను సచివాలయం అడ్మిన్ సెక్రటరీకి అందజేశారు. నెల్లూరు జిల్లా కావలిలో 13 మంది వలంటీర్లు తమ రాజీనామాలను పురపాలక సంఘం కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌కు, కర్నూలు జిల్లా ఆదోని మండలంలో ఐదుగురు, మదికెర మండలంలో ఆరుగురు వలంటీర్లు తమ రాజీనామాలను ఎంపిడిఒలకు అందజేశారు.

హైసెన్స్ నుంచి ఎక్స్‌పర్ట్ ప్రో ఎసి విడుదల

న్యూఢిల్లీ : వినియోగదారుల ఉపకరణాల తయారీదారు హైసెన్స్ కొత్తగా మార్కెట్లోకి కూలింగ్ ఎక్స్‌పర్ట్ ప్రో ఎసిని విడుదల చేసినట్లు తెలిపింది. దీని ప్రారంభ ధరను రూ.27,900గా నిర్ణయించింది. ఒక్క ఏడాది వారంటీ, ఐదేళ్ల పిసిబికి, 10 ఏళ్ల కంప్రెసర్ వారంటీతో లభిస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఆన్‌లైన్‌లో విక్రయానికి అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

టిప్పర్ డ్రైవర్లకూ 'వాహన మిత్ర'

- దళితులంటే బాబుకు చిన్నచూపు
- తొలి సంతకం వలంటీర్ వ్యవస్థపైనే
- మేమంతా సిద్ధం సభలో సిఎం

రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

మళ్లీ అధికారంలోకి రాగానే టిప్పర్ డ్రైవర్లకు వాహన మిత్ర ద్వారా ప్రతి సంవత్సరం రూ.పదివేలు సాయం అందిస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. స్వయం ఉపాధికారులుగా జీవిస్తున్న డ్రైవర్లకు ఆటోలు, టాక్సీలు, లారీలు, టిప్పర్లు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం, బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. తమ సొంత కాళ్లపై నిలబడి కుటుంబాలను పోషించుకుంటున్న డ్రైవరన్నలకు అండగా నిలబడుతున్న ఏకైక ప్రభుత్వం వైసిపి అని అన్నారు. 'మేమంతా సిద్ధం' యాత్ర ఎనిమిదో రోజు గురువారం రేణిగుంట మండలం గురవరాజుపల్లి నుంచి మల్లవరం, ఏర్పేడు, పనగల్లు, శ్రీకాళహస్తి బైపాస్ మీదుగా చిన్నసింగమల వరకు సాగింది. తొట్టంబేడు మండలం చిన్నసంగమల సమీపంలో లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లతో ముఖాముఖి నిర్వహించారు. డ్రైవర్ల సమస్యలను సిఎం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,93,655 మంది వివిధ రంగాల్లో ఉన్న డ్రైవరన్నలకు వాహన మిత్ర పథకం ద్వారా ఏడాదికి రూ.పది వేలు చొప్పున ఐదేళ్లకు గాను అక్షరాలా రూ.12.96 కోట్ల సాయం అందించామని చెప్పారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 18 వేల మంది డ్రైవర్ల కుటుంబాలకు రూ.61 కోట్లు అందజేశామని తెలిపారు. తాము చదువుకున్న చదువులకు చంద్రబాబు ప్రభుత్వంలో ప్రభుత్వ కొలువులు రాక శింగనమల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు లాంటి ఎంతో మంది యువత తమ సొంత కాళ్లపై నిలబడేందుకు డ్రైవర్లుగా మారారని గుర్తు చేశారు. డ్రైవర్లు కూడా చట్టసభలకు వెళ్లాలనే గొప్ప లక్ష్యంతో తమ పార్టీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థిగా వీరాంజనేయులుకు టికెట్టు ఇవ్వడం జరిగిందని. అయితే దీనిని అభినందించాల్సింది పోయి చంద్రబాబు స్థాయి వ్యక్తి టిప్పర్ డ్రైవర్ వేలిముద్ర గాడంటూ పరుషంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. డ్రైవర్లన్నా, దళితులన్నా ప్రతిపక్ష నేత చంద్రబాబుకు చిన్న చూపని విమర్శించారు. వాస్తవానికి చంద్రబాబు కన్నా వీరాంజనేయులు ఎక్కువే చదివారనీ, రాష్ట్రంలోని డ్రైవర్లందరి ప్రతినిధిగా వైసిపి తరపున టికెట్టు ఇవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. 'రాష్ట్రంలో 66 లక్షల మంది పింఛన్లు అందుకుంటున్నారు. జూన్ నాలుగు వరకు ఓపిక పట్టండి. మళ్లీ మన ప్రభుత్వమే రాబోతోంది. తొలి సంతకం వలంటీర్ వ్యవస్థపైనే చేసి.. పింఛన్ల పంపిణీ కొనసాగిస్తాం' అని ప్రకటించారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమకే దక్కిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించి 175కు 175 సీట్లు తప్పకుండా గెలుస్తామని ఉద్ఘాటించారు. మంత్రులు నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి గురుమూర్తి, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఉన్నం వాసుదేవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ గెస్ట్‌హౌస్‌ల లీజ్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

- సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉక్కు హౌస్, గంగవరం గెస్ట్ హౌస్‌లను దీర్ఘకాలిక లీజుకు ఇచ్చేందుకు స్టీల్‌ప్లాంట్ ద్వారా జారీచేసిన నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి మరడాన జగ్గునాయుడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మోదీ అనుకూల కార్పొరేట్లకు కట్టబెట్టేలాగా కుట్రలను బిజెపి ప్రభుత్వం వేగవంతం చేస్తోందని పేర్కొన్నారు. తాజాగా 116 గదులు, బ్యాంకెట్ హాళ్లు, రెస్టారెంట్లతో కూడిన ఉక్కు గెస్ట్ హౌస్‌ను, గంగవరం కొండపై ఉన్న గెస్ట్‌హౌస్‌ను దీర్ఘకాలిక లీజు పేరుతో ప్రైవేటుకు కట్టబెట్టేందుకు సిద్ధపడిందన్నారు. ప్లాంటుకు నగరంలోని హెచ్‌బి.కాలనీ తదితర ప్రాంతాలలో ఉన్న కోట్లాది రూపాయల విలువైన భూములను అమ్మకానికి పెట్టిందని తెలిపారు. మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ కార్మికులు, విశాఖపట్నం ప్రజలు చేస్తున్న పోరాటానికి జడిసి, ప్లాంట్ మొత్తాన్ని ఒకేసారి కాకుండా ఒక్కొక్కటిగా ప్రైవేటుకు కట్టబెడుతోందని విమర్శించారు. సుమారు 500 మెగావాట్ల సొంత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన విశాఖ స్టీల్ ప్లాంట్‌కు బ్రాయిలర్ కోల్, రైల్వే రేకులు ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం ప్లాంట్‌ను చీకట్లోకి నెట్టేందుకు పూనుకుందని విమర్శించారు. కార్మికుల ఆక్సిజన్‌కి వ్యతిరేకంగా జిందాల్ సంస్థను ప్లాంట్‌లోకి అనుమతించిందని తెలిపారు. ఉద్యోగులకు, కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు జీతాలు, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా వీరందరిని ఆర్థికంగా దెబ్బతీస్తోందని విమర్శించారు. ఇలా అనేక రూపాల్లో స్టీల్‌ప్లాంట్‌ను, కార్మికులను దెబ్బతీసే కుట్రలు బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తోందని పేర్కొన్నారు. కేంద్రాన్ని నిలదీసి స్టీల్‌ప్లాంట్‌ను, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన వైసిపి ప్రభుత్వం.. కరెంట్ బిల్లులు చెల్లించకపోతే ప్లాంటుకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఎపిఇపిడిసిఎల్ ద్వారా బెదిరించడం దుర్మార్గం అని పేర్కొన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయ అవసరాల కోసం బిజెపితో కలిసి గాజువాక, విశాఖపట్నం ప్రజలకు, స్టీల్‌ప్లాంట్ కార్మిక వర్గానికి, నిర్వాసితులకు తీవ్ర ద్రోహం చేస్తున్నాయని, వీరి ప్రజా ద్రోహాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు.

అవనిగడ్డ జనసేన సీటు మండలికే

- రైల్వే కోడూరు జనసేన అభ్యర్థిగా అరవ శ్రీధర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జనసేన పార్టీ మరో రెండు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఇటీవల టిడిపి నుంచి జనసేన పార్టీలో చేరిన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్‌కు ఊహించినట్లుగానే అవనిగడ్డ సీటును కేటాయిస్తూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నారు. అలాగే కడప జిల్లా రైల్వే కోడూరుకు అరవ శ్రీధర్ పేరును ఖరారు చేశారు. తొలుత ఈ స్థానానికి యనమల భాస్కరరావు పేరు ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థి పేరును రెండు రోజుల్లో ప్రకటిస్తారని జనసేన నాయకులు చెబుతున్నారు.

కృష్ణా జిల్లాలో ఒక్క సీటుతో జనసేన సరి..

ఉమ్మడి కృష్ణా జిల్లాలో జనసేన ఒక్క సీటుతోనే సరిపెట్టుకుంది. మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థిగా జనసేన తరపున ఎంపి వల్లభనేని బాలశౌరి పోటీ చేస్తున్నప్పటికీ, ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉన్న 16 అసెంబ్లీ స్థానాల్లో అవనిగడ్డ నుంచి మాత్రమే అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. వాస్తవంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ, పెడన, కైకలూరు, విజయవాడ వెస్ట్ నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేయాలని భావించింది. విజయవాడ పశ్చిమ మినహా అవనిగడ్డ, పెడన, కైకలూరు నియోజకవర్గాల్లో జనసేన అధినేత వారాహి యాత్ర కూడా చేపట్టారు. కూటమిలో ఉండటం, జనసేన పార్టీకి సరైన అభ్యర్థుల కొరత ఏర్పడటంతో అవనిగడ్డ నుంచి మాత్రమే అభ్యర్థిని రంగంలోకి దింపుతోంది. పొత్తులో భాగంగా జనసేన ఆశించిన పెడన సీటు కాగిత కృష్ణప్రసాద్ (టిడిపి), కైకలూరు సీటు మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు (బిజెపి), విజయవాడ పశ్చిమ నుంచి సుజనా చౌదరి (బిజెపి)కి కేటాయించారు.

బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిపై హత్యాయత్నం

- సెల్ఫీ తీసుకుంటుండగా కత్తి తీసిన నిందితుడు
- అడ్డుకున్న కార్యకర్తలు - పోలీసులకు అప్పగింత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. సెల్ఫీ తీసుకునేందుకు వచ్చిన వ్యక్తి తన వద్ద ఉన్న కత్తిని ఒక్కసారిగా బయటకు తీశాడు. దాడియత్నాన్ని వెంటనే కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ సంఘటన శ్రీకాళహస్తిలో చోటు చేసుకుంది. టిడిపి నాయకుల సమాచారం మేరకు.. గురువారం ఉదయం శ్రీకాళహస్తిలోని ఐదవ వార్డులో బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా మహేష్ కుమార్ (35) అనే వ్యక్తి అక్కడకు చేరకున్నాడు. వెంకటసుధీర్ రెడ్డితో సెల్ఫీ కావాలని స్థానిక టిడిపి నాయకులను కోరాడు. అందుకు వారు అంగీకరించడంతో వెంకటసుధీర్‌రెడ్డితో సెల్ఫీ తీసుకుంటుండగా తన జేబులో దాచుకున్న కత్తిని మహేష్‌కుమార్ బయటకు తీశాడు. గమనించిన టిడిపి కార్యకర్తలు వెంటనే ఆ కత్తిని లాక్కున్ని దాడి చేయకుండా అడ్డుకున్నారు. మహేష్‌ను శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులకు అప్పగించారు. దాడికి యత్నించిన మహేష్ కుమార్ వైసిపి కార్యకర్త అని వెంకటసుధీర్ రెడ్డి మీడియా ఎదుట ఆరోపించారు. కత్తితో తిరుగుతూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేసినట్లుగా నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. చంద్రగిరికి చెందిన మహేష్ తిరుమల ఆర్‌టిసి డిపోలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడని స్థానికులు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి : జెఎసి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు, పంటకాల్వల మీద పనిచేసే లస్కర్లు, టెక్నికల్ సిబ్బంది, వాచ్‌మెన్‌ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జెఎసి డిమాండ్ చేసింది. ఈ మేరకు జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు గురువారం జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇరిగేషన్ శాఖలో వున్న 800 మంది లస్కర్లు, వాచ్‌మెన్‌లు, టెక్నికల్ సిబ్బంది, ఆఫీస్ సిబ్బందికి 10 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని వివరించారు. పంటకాల్వలు, ప్రాజెక్టుల కింద పనిచేసే ఉద్యోగులందరికీ జిఓ నెంబరు 7 ప్రకారం రూ.15 వేలు చెల్లించాలని కోరారు.

పింఛన్ల పంపిణీపై ప్రభుత్వం కుట్ర

- వైసిపి తప్పులను చంద్రబాబుపై నెట్టేస్తున్నారు : భువనేశ్వరి

ప్రజాశక్తి- యంత్రాంగం

వైసిపి చేసే ప్రతి తప్పునూ చంద్రబాబునాయుడుపై నెట్టేసి చేతులు దులుపుకుంటుందని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి విమర్శించారు. పింఛన్ల విషయాన్ని కుట్రపూరితంగా చంద్రబాబుకు ఆపాదిస్తున్నారని, వృద్ధులను మంచాలపై ఎండలో తీసుకెళ్లి వాళ్ల ప్రాణాలను వైసిపి నాయకులు, కార్యకర్తలు బలి తీసుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తపించే చంద్రబాబు.. పింఛన్లను ఎలా అడ్డుకుంటారని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని తెలిపారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా గురువారం కడప, నంద్యాల జిల్లాలో పర్యటించారు. కడపలో వరద చెంద్రాయుడు కుటుంబసభ్యులు, ప్రొద్దుటూరులో కూరపాటి రాధ కుటుంబ సభ్యులు, నంద్యాల జిల్లా బేతంచర్ల మండలంలోని హెచ్.కొట్టాల గ్రామంలో కోడి నాగేశ్వరరావు, గోరుమానుకొండ గ్రామంలో తుపాకుల బాల వెంకటేశ్వర్లు కుటుంబాలను ఆమె పరామర్శించారు. కార్యకర్తలను ఆదుకుంటామని భరోసానిచ్చారు.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి

ప్రజాశక్తి- చౌడేపల్లి (చిత్తూరుజిల్లా)

అనుమానాస్పద స్థితిలో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా చౌడేపల్లిలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌడేపల్లి పట్టణంలోని బజారు వీధిలో నివాసముంటున్న సాయి రితీష్ (14) స్థానిక ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నారు. అతని తల్లి హేమ కళ్యాణి.. ఉద్యోగ రీత్యా బయటకు వెళ్లి మధ్యాహ్నం భోజన సమయంలో ఇంటికి వచ్చారు. తలుపులు తెరిచి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా రితీష్ ఉరికి వేలాడుతూ కనిపించారు. స్థానికుల సాయంతో బాలుడిని కిందకు దించి చూడగా అప్పటికే రితీష్ మృతిచెంది ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విద్యార్థి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

అవినాష్ రెడ్డికి బెయిల్ రద్దు చేయాలి

- తెలంగాణ హైకోర్టులో సిబిఐ కౌంటర్ దాఖలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సాక్షులను ప్రలోభాలకు గురికాకుండా కాపాడాలంటే వైఎస్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ రద్దు చేయాలని సిబిఐ తెలంగాణ హైకోర్టును కోరింది. బెయిల్ షరతులను అవినాష్ రెడ్డి ఉల్లంఘించారని తెలిపింది. అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ.. వివేకా హత్యకేసులో అప్రూవర్ దస్తగిరి వేసిన పిటిషన్‌పై గురువారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. దీనికి సంబంధించి సిబిఐ దాఖలు చేసిన కౌంటర్‌ను న్యాయమూర్తి పరిశీలించారు. "అవినాష్‌రెడ్డి, ఇతర నిందితులు అత్యంత ప్రభావితం చేసే వ్యక్తులు. ఈ కేసులో పలువురు సాక్షులను వారు ఇప్పటికే ప్రభావితం చేశారు. వివేకా హత్యకేసులో దస్తగిరి కీలక సాక్షి, అప్రూవర్. అతనితో పాటు ఆయన కుటుంబ సభ్యులనూ నిందితులు బెదిరిస్తున్నట్టు దస్తగిరి చెబుతున్నారు. బెదిరింపులు, ప్రలోభాల నుంచి దస్తగిరిని, ఇతర సాక్షులను కాపాడాలంటే అవినాష్ బెయిల్ రద్దు చేయాలి" అని సిబిఐ తరుపున అడ్వకేట్ వాదనలు వినిపించారు. తదుపరి విచారణ ఏప్రిల్ 19కి వాయిదా పడింది.

అనంతలో తమ్ముళ్ల తగవు

- టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రచారాన్ని అడ్డుకున్న ప్రభాకర్‌చౌదరి మద్దతుదారులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గంలో తమ్ముళ్ల మధ్య తగవు సమసిపోలేదు. టిడిపి అభ్యర్థి దగ్గుపాటి వెంకటప్రసాద్ ఎన్నికల ప్రచారాన్ని గురువారం ప్రారంభించారు. గుత్తిరోడ్డులో ఆయన ప్రచారాన్ని ప్రారంభించగానే మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి వర్గీయులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దగ్గుపాటి వెంకట ప్రసాద్ గో బ్యాక్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. దీన్ని దగ్గుపాటి మద్దతుదారులు ప్రతిఘటించే ప్రయత్నం చేశారు. దీంతో కొద్దిసేపు అక్కడ రెండు గ్రూపుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసుల జోక్యం చేసుకుని ఇరువురి మద్దతుదారులకు సర్దిజెప్పి అక్కడి నుంచి పంపించారు. అనంతరం దగ్గుపాటి వెంకట ప్రసాద్ యథావిధిగా ప్రచారాన్ని కొనసాగించారు.

అభ్యర్థిత్వాన్ని పున:పరిశీలించాలి: ప్రభాకర్ చౌదరి మద్దతుదారులు

అనంతపురం అర్బన్ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఆశించారు. అధిష్టానం ఆయన్ను కాదని దగ్గుపాటి వెంకట ప్రసాద్‌కు టికెట్టు ఖరారు చేసింది. దీనిపై ప్రభాకర్‌చౌదరి మద్దతుదారులు ముందు నుంచి అసంతృప్తితోనే ఉన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంపై దాడి చేసి ఫర్నీచర్‌నూ ధ్వంసం చేశారు. అనంతరం కమ్మ భవన్‌లో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ నిర్ణయాన్ని పున:పరిశీలించాలని కోరారు. అయితే, పార్టీ వైపు నుంచి ఎటువంటి ప్రకటనా రాలేదు. ఇదే సమయంలో అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్... ప్రభాకర్ చౌదరి మద్దతుదారులు కాకుండా వ్యతిరేక గ్రూపునంతటిని కూడగట్టి నగరంలో ప్రచారానికి సమయత్తం అయ్యారు. ఈ నేపథ్యంలోనే రెండు గ్రూపుల మధ్య తగవు నడుస్తూనే ఉంది.

నెల్లూరుకు విస్తరించిన అపర్ణ ఎంటర్‌ప్రైజెస్

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ప్రముఖ బిల్డింగ్ మెటీరియల్స్ తయారీ సంస్థ అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ఎఇఎల్) తన కార్యకలాపాలను నెల్లూరుకు విస్తరించినట్లు ప్రకటించింది. ఇక్కడ తమ, ఇంటీరియర్ డిజైన్‌లకు టైల్స్ ప్రపంచంలోని సరికొత్త పోకడలు, ఆవిష్కరణలను అన్వేషించడానికి అనుకూలమైన కేంద్రంగా సేవలను అందించనున్నట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా తమకు 700 విటెరో సెలెక్ట్ షోరూంల నెట్‌వర్క్ ఉన్నటు ఎఇఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ రెడ్డి తెలిపారు. ఈ కొత్త షోరూం ప్రారంభం, అసాధారణమైన నాణ్యత, వినూత్న ఉత్పత్తులను వినియోగదారులకు అందించనుందన్నారు.

బంగారం భగ్గుమంటోంది..

న్యూఢిల్లీ : దేశంలో బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. వరుసగా పెరుగుతూ ఆల్‌టైం గరిష్ట స్థాయిలను నమోదు చేస్తోంది. గుడ్‌రిటర్న్ ప్రకారం.. గురువారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.600 పెరిగి రూ.70,620కి చేరింది. 22 క్యారెట్లపై రూ.500 ఎగిసి రూ.64,750 వద్ద నమోదయ్యింది. కిలో వెండిపై రూ.1,000 పెరిగి రూ.82,000గా పలికింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.70,470గా, 22 క్యారెట్ల ధర రూ.64,600గా నమోదయ్యింది.

ఇ-వేలం విక్రయ నోటీసు

ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

CIN: U67100MH2007PLC174759

రీటైల్ సెంట్రల్ మరియు నమోదిత కార్యాలయం: ఈడెల్‌వీస్ హౌస్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్ , కలిన, ముంబాయి 400098

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, క్రింద సెక్యూర్డ్ అసెట్స్ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "ఇహెచ్‌ఎఫ్‌ఎల్/ అసైనర్"గా సూచిస్తారు) కు అసైన్ చేసిన పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "పిహెచ్‌ఎఫ్‌ఎల్/అసైనర్"గా సూచిస్తారు) ఆర్థిక సౌకర్యాలు అందించిన కాలమ్‌లో స్పష్టంగా పేర్కొన్న ఇఎఆర్‌సి- ట్రస్ట్-ఎస్‌సి-417 యొక్క ట్రస్టీ హోదాలో పనిచేస్తున్న ఈడెల్‌వైజ్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కి కేటాయించబడ్డాయి. ఈ అసైన్‌మెంట్‌కు అనుగుణంగా ఇఎఆర్‌సి అసైనర్‌కి చేరింది. మరియు సురక్షితమైన రుణదాతగా దాని హక్కులను వినియోగించుకుంటుంది.ఆ ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటర్ హోదాలో, క్రింద పేర్కొన్న స్థిరమైన సెక్యూర్డ్ ఆస్తులను సర్ఫేసీ చట్టం యొక్క 13(4) నిబంధనల క్రింద స్వాధీనం చేసుకోవడమైనది.
15 రోజుల నోటీసు దీని ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి అనుకూలంగా తనఖా పెట్టబడ్డాయి, దాని భౌతిక స్వాధీనాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఆధీకృత అధికారి (ఎఓ) తీసుకున్నారు. "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించబడిన ఏదైనా డబ్బు కోసం తీసివేయబడిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు /ఖర్చులతో పాటు ఇఎఆర్‌సి కారణంగా దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగి పొందడం కోసం.

ప్రతి ఆస్తికి రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ క్రింద పేర్కొనబడ్డాయి.

క్ర. సం	లోన్ ఎకౌంట్ నంబరు	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు	ట్రస్ట్ పేరు	బ్యాంక్ పేరు మరియు శాఖ మరియు ఎకౌంట్ నంబరు మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్	04.04.2024 నాటికి బకాయి మొత్తం ఐఎన్ఆర్	రిజర్వు ధర ఐఎన్ఆర్	ధరావత్తు (ఇఎమ్‌డి) ఐఎన్ఆర్ లో	వేలం యొక్క తేదీ మరియు సమయం	స్వాధీనతా విధానం
1	LVIJLAP0000019896/EHFL/EARC TRuST SC 417	శ్రీ.బేవర చంద్రశేఖర్ ("రుణగ్రహీత") 2) శ్రీమతి. బేవర జ్యోతిర్మయి ("సహ-రుణగ్రహీత")	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 417	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ నారిమన్ పాయింట్ 000405124824, ICIC0000004	Rs. 72,81,134.15	Rs. 34,00,000	Rs. 3,40,000	09.05.2024 at 11:30 am	భౌతికం

తనఖా ఆస్తి వివరణ: కృష్ణాజిల్లా, విజయవాడ-520001, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, వించిపేట, ఎర్రకట్ట రోడ్డు, ఫోర్ మెన్ బంగ్లా, యూసఫ్ ఖాన్ వీధి, కొత్త డో.నం.8-33-119 మరియు 8-33-119ఎ, పాత డో.నం.8-3-117, కొత్త మూల్యాంకనం నం.74649, పాత మూల్యాంకనం నం.11498ఎ/1, కొత్త మూల్యాంకనం నం.74648 మరియు పాత మూల్యాంకనం నం.11498ఎ, ఫ్లాట్ నం.38ఎ, 38బి, ఎన్‌టిఎస్ నం.49/88, బ్లాక్ నం.1, రెవెన్యూ వార్డు నం.8, బేరింగ్ మున్సిపల్ వార్డు నం.36 మరియు మొత్తం ఆ ఆస్తి కవర్‌చేయబడిన విస్తీర్ణం 117 చ.గ.లు. (భౌతిక వెరిఫికేషన్‌పై 101 చ.గ.లు.) హద్దులు : ఉత్తరం : పఠాన్ మౌలా ఖాన్ అండ్ సన్స్ ప్లాట్ నం.37, దక్షిణం : బత్తుల కొండమ్మ ప్లాట్ నం.39, తూర్పు : మున్సిపల్ రోడ్డు, పడమర : మున్సిపల్ రోడ్డు.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం:

1	అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) పైన పేర్కొన్న విధంగా ట్రస్ట్ పేరుకు అనుకూలంగా డ్రా చేయబడతాయి మరియు ముంబైలో చెల్లించబడతాయి.	
2	ఇఎమ్‌డి సమర్పణ చివరి తేదీ	వేలం తేదీకి 1 రోజు ముందు స్వీకరించబడింది
3	బిడ్ల సమర్పణ కోసం స్థలం	ఈడల్వీజ్ హౌస్, ముంబై వద్ద
4	వేలం స్థలం (వేలం కోసం వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	టోల్ ఫ్రీ నంబరు	18002666540
6	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం	ముందస్తు నియామకం ప్రకారం

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైటులో అందించిన లింక్‌ను https://auction.edelweissarc.in చూడండి.

ప్రదేశం : ముంబై
తేదీ: 04.04.2024
సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్., తరపున

Edelweiss
Asset Reconstruction

केनरा बैंक Canara Bank
भारत सरकार का उपक्रम (A Government of India Undertaking)
सिंडिकेट Syndicate

కెనరా బ్యాంక్ ఎఆర్‌ఎమ్ శాఖ : ఎంసిహెచ్ నెం.10-3-163 & 10-3-163/ఎ, ప్లాట్ నెం.85, సర్వే నెం.625, గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026

స్వాధీనత నోటీసు (సెక్షన్ 13(4))

ఏదైతే, దిగువసంతకందారుడు అయిన కెనరాబ్యాంక్ యొక్క ఆధీకృత అధికారి సెక్యూరిటిజైషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క యాక్ట్ 54) యొక్క సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(2) కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించుకుంటూ 29/01/2014న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. పిలువబడిన రుణగ్రహీతలు : శ్రీ గంగుల జయ ప్రకాష్, తండ్రి. లేట్ శ్రీ.జి.నరసింహారావు, ఫ్లాట్ నం.402, 4వ అంతస్తు, మెహ్‌తాబ్ ఆర్కేడ్, తార్నాక క్రాస్ రోడ్స్, సికింద్రాబాద్-500017, శ్రీ.గంగుల జయ ప్రకాష్, తండ్రి. లేట్ శ్రీ జి.నరింహారావు, హౌ.నం.6-1-296/2/ఎ, ఫ్లాట్ నం.5, వెంకటాపురం కాలనీ, వాకర్ టౌన్, పద్మారావు నగర్, సికింద్రాబాద్. శ్రీ గంగుల జయప్రకాష్, తండ్రి. నరసింహారావు, డో.నం.6-2-120, ఫ్లాట్ నం.502, పుష్పవతి రెసిడెన్సీ, న్యూ భోయిగూడ, సికింద్రాబాద్-500003 మరియు హామీదారులు : శ్రీ. ఎమ్.వి.వి.సత్యనారాయణ, తండ్రి. వెంకటేశ్వరరావు, ప్లాట్ నం.328ఎ, వీధి నం.14, పి.ఎస్.రావు నగర్, దమ్మాయిగూడ, హైదరాబాద్-500083, శ్రీ. కె.వి.సత్యనారాయణ, తండ్రి. కె.కృష్ణారావు, హౌ.నం.9-5-4బి, పిఠాపురం కాలనీ, మద్దిపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. జి.హైమావతి, భర్త. నరసింహారావు, హౌ.నం.8-9-34, మహాలక్ష్మి గుడి వీధి, వించిపేట, విజయవాడ, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న రూ.44,59,065/-(నలభై నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల అరవై ఐదు రూపాయలు మాత్రమే) 01.01.2014 నుండి వడ్డీ, దానిపై ఖర్చులతో పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజుల లోపు చెల్లించాలని కోరడమైనది.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, సదరు రూల్ 8 మరియు 9 తో చదువబడే సదరు చట్టం యొక్క 13(4) కింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని 02 ఏప్రిల్, 2024న దిగువసంతకందారు స్వాధీనం చేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన కెనరాబ్యాంక్, జెఎస్‌ఎన్ శాఖకు రూ.78,88,703/-(డెభై ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఏడు వందల మూడు రూపాయలు మాత్రమే) 23.01.2017 నాటికి వడ్డీ మరియు దానిపై ఖర్చులు చెల్లించి జరుపవలెను.
రుణగ్రహీత/హామీదారులు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

స్థిర/చరాస్తుల వివరణ

1. ప్రాధమిక/చర సెక్యూరిటీలు : లేవు
2. స్థిరాస్తులు : లేవు
3. తత్సంబంధమైన ఆస్తులు

క్ర.సం	ఆస్తి వివరణ
1	ఎపి-520001, విజయవాడ, వించిపేట, మహాక్ష్మి గుడి వీధి వద్ద శ్రీమతి. గంగుల హైమవతి పేరు మీద గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నం.13732/2006 లో మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ ఇంటి ఆస్తి బేరింగ్ ఇంటి నం.8-9-34 కొలత 44 చ.గ.లు. సరిహద్దులు : ఉత్తరం : మీసాల శ్రీరామమూర్తి ఇంటి గోడ, దక్షిణం : తూర్పు భాగం, సొంత గోడ మరియు పశ్చిమ భాగం- అందె సత్యనారాయణతో పాటు ఉమ్మడి గోడ, తూర్పు : ఓరుగంటి గోపాలం ఇంటి గోడ, పడమర : మహాలక్ష్మి గుడి వీధి రోడ్డు.

తేది: 02.04.2024
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

AXIS BANK LIMITED
43-9-141, శ్రీ గాయత్రి టవర్స్, 4వ అంతస్తు, శ్రీ కన్య మెయిన్ రోడ్డు, దొండపర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016

రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు) స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, రిటైల్ అసెట్ సెంటర్, 43-9-141, శ్రీ గాయత్రి టవర్స్, 4వ అంతస్తు, శ్రీ కన్య మెయిన్ రోడ్డు, దొండపర్తి, విశాఖపట్నం శాఖ** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(12) క్రింద డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు :

క్ర. సం.	దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారు, హామీదారుల పేరు/ ఎకౌంట్ నం.	బాకీ రూ.లలో	తనఖాకు సమానంగా ఆఫర్ చేయబడిన ఆస్తి
1	1) **మెసెర్స్.కిషోర్ గ్రీటింగ్ గ్యాలరీ,** ప్రొప్రైటర్.బోలిశెట్టి కిషోర్ కుమార్ ద్వారా ప్రాతినిధ్యం, డో.నం.8-3-24, గ్రౌండ్ ఫ్లోర్, ఎ.జి.కాలేజి రోడ్డు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద, బాపట్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522101. **2. శ్రీ.బోలిశెట్టి కిషోర్ కుమార్,** తండ్రి. బోలిశెట్టి వెంకట నాగేశ్వరరావు, డో.నం.3-376, విజయలక్ష్మి పురం, వార్డు నం.25, బాపట్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522101. **3. శ్రీ.బోలిశెట్టి వెంకట నాగేశ్వరరావు,** తండ్రి. బోలిశెట్టి సుబ్బారావు, డో.నం.3-376, విజయలక్ష్మి పురం, వార్డు నం.25, బాపట్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522101. **ఎకౌంట్ నం.లు. : 918030111080255 మరియు 920060053759000 డిమాండ్ నోటీసు తేది: 04-12-2023 స్వాధీనం చేసుకున్న తేది : 03-04-2024**	రూ. **43,01,942.64/-** తో కలిపి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర పరిణామాలు, నష్టపరిహారం మొదలైన వాటితో పాటు దానిపై ఆస్తుల అమ్మకం మరియు ఈ స్వాధీనం కొరకు ఖర్చులు.	గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల ఉపజిల్లా, బాపట్ల మున్సిపల్ ఏరియా పరిధిలోని పాత వార్డు నం.22 మరియు కొత్త వార్డు నం.25, విజయలక్ష్మీపురం, 1వ లైన్, డో.నం.79/1, పాత నం.డబ్ల్యూ.బి.నం.3-111 కొత్త నం.డబ్ల్యూ.బి.నం.3-376 సైట్ విస్తీర్ణం 147 చ.గ.లు. లేదా 122.90 చ.మీ.లు. తో కలిపి ఆర్‌సిసి రూఫ్డ్ భవనం ఉన్న **హద్దులు** : తూర్పు : మన్నవ అప్పారావు మరియు కార్యనిర్వాహకుల ఉమ్మడి కాంపౌండ్ గోడ, **దక్షిణం** : బోలిశెట్టి సురేంద్రబాబు ఆస్తి, **పడమర** : మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం** : కవాతి ప్రభాకరరావు ఆస్తి.
2	**1. మహమ్మద్ అయాజ్,** తండ్రి. మహమ్మద్ నాయాబ్ రసూల్, డో.నం.20-5-24/2, గుడివాడ వారి వీధి, దెహరమసీద్, సంగడిగుంట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. **ఇక్కడ కూడా** : మహమ్మద్ అయాజ్, కేరాఫ్. ఎఫ్.ఎఫ్.గోల్డ్ జ్యూవెలరీ, డో.నం.21-20-16, మస్జిద్ కరీం ఇ-కాంప్లెక్స్, జైన్ గుడి వీధి, క్లాత్ బజార్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. **2. మహమ్మద్ రిజ్వాన,** భర్త. మహమ్మద్ అయాజ్, డో.నం.20-5-24/2, గుడివాడ వారి వీధి, దెహర మస్జిద్, సంగడిగుంట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. **ఎకౌంట్ నం.: PHR006906033745 డిమాండ్ నోటీసు తేది : 29-11-2023 స్వాధీనం చేసుకున్న తేది : 01-04-2024**	రూ. **66,01,745.51/-** తో కలిపి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర పరిణామాలు, నష్టపరిహారం మొదలైన వాటితో పాటు దానిపై ఆస్తుల అమ్మకం మరియు ఈ స్వాధీనం కొరకు ఖర్చులు.	గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, గుంటూరు సిటీ, సుద్దపల్లి డొంక, సూర్య నగర్, పాత వార్డు నం.7, కొత్త వార్డు నం.12, బ్లాక్ నం.6, టి.ఎస్.నం.581 సైట్ విస్తీర్ణం 136 చ.గ.లు. మరియు ఆర్‌సిసి దాబా ఇంటి మూల్యాంకనం నం.23199, డో.నం.16,27,159. ఉన్న **హద్దులు** : తూర్పు : జి.వీరమ్మకు చెందిన ఆస్తి-23'6", **దక్షిణం** : ఖాసీం ఖాన్‌కు చెందిన ఆస్తి-50'0", **పడమర** : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు-24'0", **ఉత్తరం** : మరియంబీకి చెందిన ఆస్తి-53'0". పై సరిహద్దుల సైట్ విస్తీర్ణం 136 చ.గ.లు. లేదా 113.70 చ.మీ.లు. గ్రౌండ్, ఒకటవ, రెండవ మరియు మూడవ అంతస్తుల ఆర్‌సిసి దాబా తో నీటి మార్గాలు, ఆర్డినరీ మార్గాలు మరియు అన్నీ సౌలభ్య హక్కులు.
3	**1. మెసెర్స్.సాయి శ్రీనివాస ట్రేడర్స్,** దీని మేనేజింగ్ పాట్నర్ ద్వారా ప్రాతినిధ్యం, ఆత్మకూరి రామారావు, కేరాఫ్. శ్రీ సాయి లక్ష్మి కాటన్ గిన్నింగ్ మిల్స్, బైపాస్ రోడ్డు, ఆత్మకూరు, వాల్కాట్ దాబా నగర్, ఏటుకూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522003. **2. శ్రీ ఆత్మకూరి రామారావు,** తండ్రి. వెంకటేశ్వర్లు ఆత్మకూరి, డో.నం.25-16-268, 1వ లైన్, మహర్షి దాయానంద్ నగర్, మిర్చి యార్డు వద్ద, ఎ.టి. అగ్రహారం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. **3. శ్రీ కుంభ వీరాంజనేయులు,** తండ్రి. కుంభ అడ్డయ్య, డో.నం.25-22-54, 2వ లైన్, ఎ1 పిఒ, ట్రంక్ రోడ్డు, కె.వి.పి.కాలనీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. **ఎకౌంట్ నం.: 920030066788632 డిమాండ్ నోటీసు తేది** : 29-11-2023 **స్వాధీనం చేసుకున్న తేది** : 03-04-2024	రూ. **1,43,99,413.12/-** తో కలిపి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర పరిణామాలు, నష్టపరిహారం మొదలైన వాటితో పాటు దానిపై ఆస్తుల అమ్మకం మరియు ఈ స్వాధీనం కొరకు ఖర్చులు.	గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ కొరిటేపాడు, కొరిటేపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు గ్రామం, టౌన్ సర్వే నిర్వహించని కొరిటేపాడు గ్రామం లో కొత్త మూల్యాంకనం నం.1021033562, మున్సిపల్ పాత మూల్యాంకనం నం.5183, ఆర్‌సిసి భవనం మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ కలిగి ఉన్న గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తు డో.నం.4-5-21/3బి విస్తీర్ణం 237.1/2 చ.గ.లు. లేదా 198.65 చ.మీ.లు. బయట విస్తీర్ణం 261 చ.గ.లు. పశ్చిమం వైపు స్థలం 1058 చ.గ.లు. డో.నం.17/బి వద్ద సైట్ బయట మొత్తం ఏరియా ఎసి. 7-30 సెంట్లు. మరియు **హద్దులు** : తూర్పు : శ్రీమతి. వై.వసుంధరదేవి తండ్రి ద్వారా అమ్మబడిన ఆస్తి 69'-00", **దక్షిణం** : చిన్నం విష్ణు నారాయణకు చెందిన ఆస్తి 31'-00", **పడమర** : వై.వసుంధర దేవి సైట్ కొంత మేరకు, మున్సిపల్ రోడ్డు మరియు గల్లీ మొత్తం సరిహద్దు కొంత మేరకు 69'-00", **ఉత్తరం** : త్రిపురనేని సునీతకు చెందిన ఆస్తి 31'-00". ఈ సరిహద్దుల సైట్ పరిధిలో 237.1/2 చ.గ.లు. లేదా 198.65 చ.మీ.లు. తో పాటు ఆర్‌సిసి భవనం మరియు కన్జ్యూమర్ కనెక్షన్ల ఎలక్ట్రిసిటీ ఎస్.సి.నం.లు.117618, 191102, మున్సిపల్ నీటి పంపు కనెక్షన్ మొదలైనవి.
4	**1. మెసెర్స్. సోహైల్ గిన్నింగ్ స్టోర్స్,** ప్రొప్రైటర్. షేక్ జాని బేగం ద్వారా ప్రాతినిధ్యం, డో.నం.19-9-203/3, సూర్యదేవరపేట, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003. **2. షేక్. జాని బేగం,** భర్త. షేక్ ఫరీద్, డో.నం.5-13-138, 3వ లైన్, ఆర్‌టిసి కాలనీ వద్ద, గాంధీ నగర్, కొత్తపేట, గుంటూరు-522001. **3. షేక్ మౌలాలి,** తండ్రి. షేక్ మధార్ సాహెబ్, డో.నం.5-13-38, 3వ లైన్, ఆర్‌టిసి కాలనీ వద్ద, గాంధీ నగర్, కొత్తపేట, గుంటూరు-522001. **4. షేక్ నాగుర్,** తండ్రి. షేక్ సుభాని, డో.నం.19-7-607/1, సంగడిగుంట, 1వ లైన్, గుంటూరు-522003. **ఇక్కడ కూడా** : షేక్ నాగుర్, తండ్రి. షేక్ సుభాని, డో.నం.15-3-35, 2వ లైన్, మణిపురం, గుంటూరు-522003. **ఎకౌంట్ నం.: 918030098536864 మరియు 920060053752355 డిమాండ్ నోటీసు తేది** : 14-11-2023 **స్వాధీనం చేసుకున్న తేది** : 03-04-2024	రూ. **29,42,639.37/-** తో కలిపి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర పరిణామాలు, నష్టపరిహారం మొదలైన వాటితో పాటు దానిపై ఆస్తుల అమ్మకం మరియు ఈ స్వాధీనం కొరకు ఖర్చులు.	గుంటూరు జిల్లా, పెద్దకాకాని మండలం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, బ్లాక్ నం.43, బేరింగ్ ప్లాట్ నం.4, ఇండస్ట్రియల్ డిపార్టుమెంట్ ఏరియా, గుంటూరు అగతవరప్పాడు గ్రామం, ఎస్.నం.189, కవర్‌చేయబడిన ఎ.సి.సి. షీట్ విస్తీర్ణం 881.55 చ.గ.లు. గోడౌన్ భవనం ఉన్న **హద్దులు** : తూర్పు : ప్లాట్ నం.22, **దక్షిణం** : ప్లాట్ నం.5, **పడమర** : 60' వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నం.3. పై సరిహద్దుల కవర్‌చేయబడిన ఎ.సి.సి. రూఫ్ షీట్ విస్తీర్ణం 881.55 చ.గ.లు. లేదా 737.09 చ.మీ.లు. గోడౌన్ భవనం తో దానిపై కలిగి ఉన్న అన్నీ నిర్మాణాలు.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువగల సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో పై వివరించిన ఆస్తులను, పై పేర్కొన్న తేదీలపై స్వాధీనపరచుకొన్నారు. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు లావాదేవీలు జరుపదలచిన వారు **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్** వారికి నోటీసు పేర్కొన్న మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ, ఇతర వ్యయాలను చెల్లించవలసి ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్ విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క నియమాలను అనుసరించి రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

తేది: 03.04.2024, ప్రదేశం: గుంటూరు/విజయవాడ
సం/- అధీకృత అధికారి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

సంపాదకీయం

మొట్టికాయ!

పదే పదే తప్పుడు ప్రకటనలతో ప్రజలను మోసగిస్తున్న పతంజలి ఆయుర్వేద సంస్థ అధిపతులు రామ్‌దేవ్ బాబా, బాలకృష్ణలకు దేశ అత్యున్నత న్యాయస్థానం ఘాటుగా చీవాట్లు పెట్టింది. బూకరింపు ధోరణితో అశాస్త్రీయ ప్రకటనలు గుప్పించటాన్ని తీవ్రంగా విమర్శించింది. నిర్ధారణ కాని అంశాలను ప్రచారంలో పెట్టొద్దని గతంలో ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేయటంపై కర్రు కాల్చి వాత పెట్టింది. ఈ దశలో తప్పయిపోయిందని, మళ్లీ అలా చేయబోమని రామ్‌దేవ్, బాలకృష్ణ క్షమాపణలు చెప్పటానికి సిద్ధపడినా, సుప్రీం అందుకు ససేమిరా అంది. ఆదేశాల ఉల్లంఘనకు తగిన పర్యవసానాలను ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండమని హెచ్చరించింది. పతంజలి సంస్థ అశాస్త్రీయమైన మందులను అద్భుత ఔషధాలుగా ప్రచారం చేసుకుంటూ ఉంటే- కేంద్ర ప్రభుత్వం చూసీచూడనట్టు వ్యవహరించటాన్నీ ధర్మాసనం తప్పు పట్టింది. ఈ వైఖరి దేశ ఆరోగ్య ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఇది అభిలషణీయం కాదని పేర్కొంది. పాలకుల అండా కండా చూసుకొని, పదేళ్లుగా బరితెగించినట్టుగా వ్యవహరిస్తున్న రామ్‌దేవ్‌ను న్యాయస్థానం ఇలా నిలేసి, కడిగేయడం అభినందనీయం.

పదిహేనేళ్ల క్రితం ఒక సాధారణమైన యోగా శిక్షకుడిగా తెలిసిన రామ్‌దేవ్ బాబా- 2006లో సహాధ్యాయి బాలకృష్ణతో కలిసి పతంజలి పేరుతో స్థాపించిన ఆయుర్వేద ఉత్పత్తులతో అనతికాలంలోనే వేల కోట్ల వ్యాపారానికి పడగలెత్తాడు. అల్లోపతి వైద్యాన్ని, వైద్యులను తూలనాడడం, ఇతరత్రా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ద్వారా తరచూ వార్తల్లోకి ఎక్కాడు. పటాటోప మాటలతో, ప్రకటనలతో తన ఉత్పత్తులకు అమిత ప్రచారం కల్పించాడు. 2016లో "పుత్రజీవన్ బీజ్" పేరిట ఓ ఉత్పత్తిని మార్కెట్లోకి విడుదల చేసి, దానిని వాడితే "మగపిల్లలు" పుట్టడం గ్యారంటీ అని ప్రచారం చేశారు. కోవిడ్ కాలంలో కొరొనిల్ పేరిట టాబ్లెట్లు తీసుకొచ్చి, కోవిడ్‌కి ఇదే అసలైన ఔషధమని, ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ధృవీకరించిందని అబద్ధాలు వల్లించారు. ఈ టాబ్లెట్ల విడుదల కార్యక్రమంలో అప్పటి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ పాల్గొనటం పలు విమర్శలకు తావిచ్చింది. మొదటినుంచీ భారతీయ జనతా పార్టీ దన్నుగా ఉన్న రామ్‌దేవ్ ఆ పార్టీ అజెండాకు అనుగుణంగా అనేకసార్లు వివాదస్పద ప్రకటనలు చేశాడు. అల్లోపతి వైద్యాన్ని తీవ్రాతితీవ్రంగా తూలనాడ్డమే కాదు; పతంజలి ప్రకటనలు ఇచ్చినప్పుడూ ఆ ధోరణి కొనసాగించాడు.

మందుల మీద ఎలాంటి క్లినికల్ ట్రయల్సూ నిర్వహించని సంస్థ - ఇంత అడ్డగోలుగా రెచ్చిపోవడం ఏమిటని తొలినుంచీ ప్రశ్నలూ ఫిర్యాదులూ వెల్లువెత్తుతూనే ఉన్నాయి. కానీ, సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలు కొంచెం కూడా పట్టించుకోలేదు. పైగా కోవిడ్ కాలంలో ప్రధాని మోడీ సహా కాషాయ దళానికి చెందిన పలువురు మంత్రులు- వైరస్‌ని నివారించటానికి ఆవుపేడ రాసుకొండి, హనుమాన్ చాలీసా పఠించండి అంటూ దేశానికి ప్రబోధించారు. అలాంటి ఆలోచనాతీరు ఆవహించిన బీజేపీ ఏలికల హయాంలో రామ్‌దేవ్ ప్రచార పర్వానికి అడ్డూఅదుపూ లేకుండా పోయింది. కొన్ని సందర్భాల్లో ఆ పార్టీ ప్రభావిత సంస్థలు పతంజలి ఉత్పత్తులను శభాష్ అంటూ సమర్థించాయి కూడా!

ఈ పరిస్థితుల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) పతంజలి ఉత్పత్తుల అబద్ధపు ప్రచారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కేసు పూర్వపరాలను పరిశీలించిన కోర్టు- మీడియాలో తప్పుడు ప్రకటనలను ఆపాలని 2023 నవంబరు 21వ తేదీన రామ్‌దేవ్ బృందాన్ని ఆదేశించింది. ఉత్పత్తుల గురించి అవాస్తవాలు చెప్పి, ప్రజలను మోసగించొద్దని సూచించింది. కానీ, రామ్‌దేవ్ బాబా సంస్థ ఆ మాటలను పెడచెవిన పెట్టి, మళ్లీ ప్రకటనలు గుప్పించింది. ఈ బాధ్యతారాహిత్యాన్ని, బరితెగింపునూ సుప్రీం తీవ్రంగా పరిగణించి, రామ్‌దేవ్, బాలకృష్ణ తమ ముందు స్వయంగా హాజరు కావాలని ఆదేశించింది. తమ సంస్థ మీడియా విభాగం కారణంగా తప్పు జరిగిందని ఒకసారి, 1954 నాటి ఔషధ ప్రమాణాల చట్టంలోనే లోపం ఉందని మరోసారి బాలకృష్ణ నెపాలు వేయబోతే, ధర్మాసనం దండిగా మొట్టికాయలు వేసింది. చివరాఖరున వాళ్లిద్దరూ క్షమాపణలు చెప్పటానికి సిద్ధపడినా, కోర్టు ఒప్పుకోలేదు. అబద్ధాలూ, బుకాయింపులతో వ్యవస్థలను అస్తవ్యస్తం చేస్తున్న కాషాయ పరివారానికి, వారి సమర్ధకులకు సుప్రీం ఆదేశం ఒక హెచ్చరిక.

మహనీయుల మాట

చదువు మనిషిని పూర్తి మానవుడిగా తీర్చిదిద్దుతుంది.
చర్చ సంసిద్ధ మానవుడిగా తీర్చిదిద్దుతుంది.
రాత కచ్చితమైన మానవునిగా తీర్చిదిద్దుతుంది.

- ఫ్రాన్సిస్ బేకన్,
బ్రిటిష్ రాజనీతిజ్ఞుడు.

ప్రమాదంలో భారత ఫెడరల్ వ్యవస్థ

విశ్లేషణ

కెఎస్. లక్ష్మణరావు



నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక రాష్ట్రాలలో ఇతర పార్టీల ప్రభుత్వాలు అధికారంలో వుండటం సహించలేక పోతున్నది. అన్ని రాష్ట్రాలలో తమ బిజెపి ప్రభుత్వాలు గాని, తమకు అనుకూలమైన ప్రభుత్వాలు గాని (ఆంధ్రప్రదేశ్‌లో లాగా) వుండాలని భావిస్తున్నది. ఇతర పార్టీల నాయకులను, రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులు పెట్టడానికి కేంద్ర సంస్థలను వినియోగిస్తున్నది. సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఎన్.ఐ.ఏ, ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ మొదలగు సంస్థలను ఉసిగొల్పి తమ దారిలోకి తెచ్చుకోవాలని ప్రయత్నించటం పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేకం. ఫెడరల్ విధానంలో భిన్నమైన రాజకీయ పార్టీలు గెలుపొందటం, అధికారంలో ఉండటం చాలా సహజమైన విషయాలు. కాని బిజెపికి తనకు వ్యతిరేకంగా ఉండే భిన్నమైన రాజకీయ పార్టీలు అధికారంలో ఉండటం నచ్చటం లేదు. ఇది ఫెడరల్ విధానానికి పూర్తి విరుద్ధం.

గత పదేళ్లుగా 2014 నుంచి 2024 వరకు భారత ఫెడరల్ వ్యవస్థ (సమాఖ్య విధానం)పై దాడులు జరుగుతున్నాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించటం, గవర్నర్లను రాష్ట్ర ప్రభుత్వాలపై ఉసిగొల్పడం, రాష్ట్రాలలో తమకు నచ్చని పార్టీలు అధికారంలో వున్న చోట, ఆ పార్టీలను చీల్చటానికి ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రయత్నించటం మొదలగు చర్యలన్నీ ఫెడరలిజంపై దాడులుగానే భావించాలి. మార్చి 31న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి.నాగరత్న హైదరాబాద్‌లో జరిగిన ఒక సమావేశంలో కొన్ని రాష్ట్రాలలో గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాల గవర్నర్లు తీసుకున్న నిర్ణయాలను జస్టిస్ నాగరత్న తన ప్రసంగంలో ప్రస్తావించారు. అదే ప్రసంగంలో పెద్ద నోట్ల రద్దుపై ఏ స్థాయిలో సంప్రదింపులు జరగలేదని, పెద్ద నోట్ల రద్దు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించాయన్నారు. ఆమె ప్రస్తావించిన అంశాలు కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష ధోరణిని ధ్రువపరుస్తున్నాయి.

భారత ఫెడరలిజం - రాజ్యాంగం

భారతదేశానికి గల భిన్నత్వం దృష్ట్యా ఫెడరల్ రాజ్యాంగం అవసరమని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. రాజ్యాంగంలో ఫెడరల్ అనే పదం ప్రత్యక్షంగా ఉపయోగించకపోయినప్పటికి, రాజ్యాంగంలోని ఒకటవ నిబంధనలో 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అనే వాక్యాన్ని ఉపయోగించారు. అనగా కేంద్రం, రాష్ట్రాలు రెండూ బలంగా వుండాలని భావించారు. ప్రఖ్యాత రాజనీతి శాస్త్రవేత్త ఎ.వి. డైసీ ఫెడరలిజానికి నాలుగు లక్షణాలు ప్రతిపాదించాడు. అవి కేంద్ర-రాష్ట్రాల మధ్య అధికార విభజన, లిఖిత రాజ్యాంగం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ద్విసభా విధానం. ఈ నాలుగు లక్షణాలు భారత రాజ్యాంగంలో వున్నాయి. రాజ్యాంగం 7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా అధికార విభజన జరిగింది. కేంద్ర జాబితాలో 97 అంశాలు, రాష్ట్ర జాబితాలో 66 అంశాలు, ఉమ్మడి జాబితాలో 47 అంశాలు వుంచారు. సాధారణ సమయాలలో భారత రాజ్యాంగం ఫెడరల్ రాజ్యాంగంగా వుంటుందని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పష్టంగా పేర్కొన్నాడు.

రాష్ట్రాల హక్కులపై దాడి

గత పదేళ్లుగా రాష్ట్రాల హక్కులు, ఆర్థిక వనరులపై తీవ్రమైన దాడి జరుగుతున్నది. రాష్ట్రాలతో సంప్రదించకుండానే చేపట్టిన పెద్ద నోట్ల రద్దు చర్య వలన ఆర్థిక వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. వేలాది చిన్న పరిశ్రమలు మూతబడటమేకాక, లక్షలాది మంది అసంఘటిత రంగ కార్మికులు ఉపాధి కోల్పోయారు. రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన జి.యస్.టి వలన రాష్ట్రాలు ఆర్థిక వనరులు నష్టపోయాయి. రాష్ట్రాలు సుమారు రూ.3 లక్షల కోట్లు, ఆంధ్రప్రదేశ్ రూ.30 వేల కోట్లు జి.యస్.టి వలన నష్టపోయాయని ఆర్థికవేత్తలు అంచనా వేశారు.

మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 వ్యవసాయ చట్టాలు రాజ్యాంగానికి, సమాఖ్యకు పూర్తి విరుద్ధం. వ్యవసాయం రాష్ట్ర జాబితాలో ఉండగా, కేంద్రం రాష్ట్రాలతో సంప్రదించకుండానే పార్లమెంట్‌లో వ్యవసాయ చట్టాలు చేసింది. వీటికి వ్యతిరేకంగా లక్షలాది మంది రైతులు 400 రోజులపాటు ఢిల్లీలో ఆందోళన చేశారు. సుమారు 700 మందికి పైగా రైతులు ఈ ఆందోళన సందర్భంగా మరణించారు. చివరకు మోడీ ప్రభుత్వం రైతు ఉద్యమానికి తల వంచి చట్టాలను ఉపసంహరించుకోక తప్పలేదు. 2020లో కేంద్రం ఆమోదించిన నూతన 'జాతీయ విద్యావిధానం-2020' కూడా ఫెడరలిజానికి విరుద్ధమే. విద్య ఉమ్మడి జాబితాలో వుండగా, కేంద్రం రాష్ట్రాలతో సంప్రదించకుండానే 'ఎన్ఇపి-2020' ప్రకటించింది. కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాలు ఎన్ఇపి-2020 అమలు జరపమని స్పష్టంగా ప్రకటించాయి. ఆర్థిక వనరుల పంపిణీకి 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుంటామని కేంద్రం ప్రకటించడం కూడా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆర్థిక రంగ నిపుణులు భావిస్తున్నారు.

కేంద్ర ఏజెంట్లుగా గవర్నర్లు

గవర్నర్లు కేంద్ర-రాష్ట్రాల మధ్య సంధానకర్తలుగా వ్యవహరించాలని రాజ్యాంగం భావించింది. కానీ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నియమించిన గవర్నర్లు బిజెపి యేతర పార్టీల పాలిత రాష్ట్రాలలో ముఖ్యమంత్రులను, రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులు పెడుతూ, కేంద్ర ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, పంజాబ్ మొదలగు రాష్ట్రాలలో గవర్నర్ల వ్యవహార శైలి పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నది. కేరళ శాసనసభ ఆమోదించిన అనేక బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపితే, రాష్ట్రపతి కూడా ఆమోదించకపోవటంతో కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. కేరళ, తమిళనాడు అసెంబ్లీ సమావేశాలలో గవర్నర్లు తమ ప్రసంగాన్ని చదవకుండానే పోడియం దిగిపోవటం తీవ్ర అభ్యంతరకరమైన విషయం. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సిఫార్సు చేసిన ఒక మంత్రి చేత ప్రమాణ స్వీకారం చేయించటానికి గవర్నర్ అంగీకరించలేదు. సుప్రీంకోర్టు ఆదేశించిన తరువాత ప్రమాణ స్వీకారం చేయించారు. మహారాష్ట్రలో శివసేన పార్టీ చీలినప్పుడు, గవర్నర్ చీలిక వర్గంవైపు పక్షపాత ధోరణి ప్రదర్శించి సహాయం చేశారు. గవర్నర్ల ద్వారా ఎన్నికైన ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టటం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం.

జమిలి ఎన్నికలు

'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' పేరుతో 2029 నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించాలని మోడీ ప్రభుత్వం భావిస్తున్నది. దీని కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాయకత్వంలో నియమించిన కమిటీ ఇటీవల 18 వేల పేజీల నివేదికను రాష్ట్రపతికి సమర్పించింది. ఈ కమిటీ 2029 నాటికి రాజ్యాంగంలోని 5 ఆర్టికల్స్‌ను సవరించి జమిలి ఎన్నికలు నిర్వహించవచ్చని, 47 రాజకీయ పార్టీలలో 32 పార్టీలు జమిలి ఎన్నికలకు అనుకూలంగా వున్నాయని తెలిపి, సిఫార్సు చేసింది. జమిలి ఎన్నికలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, బహు పార్టీ విధానం వున్న భారతదేశంలో సాధ్యమయ్యే విషయం కాదు. జమిలి ఎన్నికలు సమాఖ్య విధానానికి పూర్తి విరుద్ధం.

రాష్ట్రాలపై రాజకీయ దాడి

నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక రాష్ట్రాలలో ఇతర పార్టీల ప్రభుత్వాలు అధికారంలో వుండటం సహించలేకపోతున్నది. అన్ని రాష్ట్రాలలో తమ బిజెపి ప్రభుత్వాలు గాని, తమకు అనుకూలమైన ప్రభుత్వాలు గాని (ఆంధ్రప్రదేశ్‌లో లాగా) వుండాలని భావిస్తున్నది. ఇతర పార్టీల నాయకులను, రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులు పెట్టడానికి కేంద్ర సంస్థలను వినియోగిస్తున్నది. సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఎన్.ఐ.ఏ, ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ మొదలగు సంస్థలను ఉసిగొల్పి తమ దారిలోకి తెచ్చుకోవాలని ప్రయత్నించటం పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేకం. ఇప్పటికే బహుజన సమాజ్ పార్టీ నాయకురాలు మాయావతిపై అనేక కేసులు పెట్టారు. అఖిలేష్ యాదవ్‌ను ఇరికించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేసి జైలులో పెట్టటం దీనికి పరాకాష్టగా భావించవచ్చు. బిజెపికి వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి ఏర్పడటం, దానిలో కేజ్రీవాల్ క్రియాశీల పాత్ర పోషించటమే ప్రధాన కారణం. ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రధాన ప్రాంతీయ పార్టీలను పూర్తిగా తనకు అనుకూలంగా మార్చుకున్నది. ఫెడరల్ విధానంలో భిన్నమైన రాజకీయ పార్టీలు గెలుపొందటం, అధికారంలో ఉండటం చాలా సహజమైన విషయాలు. కాని బిజెపికి తనకు వ్యతిరేకంగా ఉండే భిన్నమైన రాజకీయ పార్టీలు అధికారంలో ఉండటం నచ్చటం లేదు. ఇది ఫెడరల్ విధానానికి పూర్తి విరుద్ధం.

ఆంధ్రప్రదేశ్ హక్కులు

భారత సమాఖ్యలో భాగమైన ఆంధ్రప్రదేశ్ హక్కులు 2014 తరువాత పూర్తిగా కాలరాయబడ్డాయి. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ప్రత్యేక హోదా ఇవ్వలేదు. రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన ప్రధాన హామీలు వేటినీ అమలు చేయలేదు. కడపలో ఉక్కు కర్మాగారం, రామయపట్నం ఓడరేవు, విశాఖలో రైల్వేజోన్, గ్రీన్‌ఫీల్డ్ ఆయిల్ రిఫైనరీ, జాతీయ విద్యాసంస్థలు అన్నింటిలో కేంద్రం ఆంధ్రులకు అన్యాయం చేసింది. రాజధాని విషయంలో కూడా బిజెపి వంచించింది. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు పూనుకున్నది. ఆంధ్రుల హక్కులను కాపాడటంలో తెలుగుదేశం, వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ, జనసేన పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయి. మూడు పార్టీలూ మోడీ ప్రభుత్వం పై ఒత్తిడికి ప్రయత్నించకపోగా అంటకాగుతున్నాయి.

జాతీయ సమగ్రత

భిన్నత్వం కలిగిన భారతదేశంలో ఫెడరల్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తేనే జాతీయ సమైక్యత కొనసాగుతుంది. లేనట్లయితే వేర్పాటువాద ధోరణలు ప్రారంభమౌతాయి. గతంలో పంజాబ్, అస్సాం మొదలగు రాష్ట్రాలలో వేర్పాటువాద ధోరణులు విచ్ఛిన్నకర ఉద్యమాలకు దారితీశాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫెడరల్ వ్యవస్థపై చేస్తున్న దాడులను రాష్ట్రాలు సమైక్యంగా ఎదుర్కోవాలి. బిజెపి ఆలోచనా విధానం కేంద్రం బలంగా వుండే 'ఏక కేంద్ర' విధానాన్ని తీసుకురావటమే. దీనిని రాజకీయ పార్టీలు, రాష్ట్రాలు, ప్రజాస్వామ్యవాదులు, పౌరసమాజం సమైక్యంగా ఎదుర్కోవాలి.

/ వ్యాసకర్త శాసనమండలి సభ్యులు, సెల్ : 8309965083 /

'నమో' పాలనలో 'చందా ఇవ్వు- దందా చేస్కో'

కామన్ సెన్స్

డా॥ దేవరాజు మహారాజు

ఎలక్టోరల్ బాండ్ల పేరుతో దేశంలో ఎవరూ ఎప్పుడూ పాల్పడనంత అవినీతికి బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎందుకు పాల్పడుతున్నదీ? అంటే ఎన్నికల సమయంలో విపక్షాన్ని ఆర్థికంగా కట్టడి చేసి, తాము మాత్రం విచ్చలవిడిగా దోచుకోవడానికే కదా? అంతా దేశ ప్రజలు గమనిస్తున్నారు.

ఎన్నికల బాండ్ల రహస్యం బయట పడగూడదని బిజెపి-కేంద్ర ప్రభుత్వం ముందుగా ఎస్‌బిఐని కట్టడి చేసింది. ఏదేమైనా తమ పార్టీకి ఎంత చందా వచ్చిందో. ఎవరెవరు ఎంతెంత ఇచ్చారో బయటికి రాగూడదని జాగ్రత్తలు తీసుకుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ప్రభుత్వానికి వంత పాడుతూ సుప్రీంకోర్టుకు అనేకసార్లు అబద్ధాలు చెప్పింది. ఎన్నికలు పూర్తయ్యేవరకు తాము ఇవ్వలేమని సుప్రీంకోర్టుకు తెలియజేసింది. ఆ విషయంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించి, వెంటనే అందించాలని ఒత్తిడి చేసిన మీదట విధిలేక అందించింది. ఆ సంచలన వార్తను తగ్గించడానికి-కేంద్రం, పౌరసత్వ చట్టాన్ని (సిఎఎ) అమలు చేస్తున్నామని ఉన్న ఫళాన ప్రకటించింది. ఇటు ఎస్‌బిఐ యూనిక్ సీరియల్ నెంబర్‌తో సహా ఎలక్టోరల్ బాండ్ల వివరాలు సుప్రీంకోర్టుకు అందించేసరికి కేంద్రానికి ఏం చేయాలో పాలుపోక లిక్కర్ స్కాం పేరుతో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను, తెలంగాణ బిఆర్‌ఎస్ నేత కవితను ఆగమేఘాల మీద అరెస్ట్ చేశారు. బాగానే ఉంది నాటకం-కానీ, ఢిల్లీ ఆప్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఇద్దరిని సంవత్సరం నుండి జైల్లో ఉంచి కూడా ఏమీ నిరూపించలేకపోయారే-అంటే తమ అసమర్థతని తామే ప్రకటించుకున్నట్టే కదా?

ఏప్రిల్ 2019 నుండి 2024 మధ్య రూ.12,156 కోట్ల రూపాయలు ఎన్నికల చందా 26 రాజకీయ పార్టీలకు అందింది. ఇందులో ఆరు వేల అరవై కోట్ల అత్యధిక మొత్తం బిజెపి పార్టీ ఖాతాలోకి వెళ్ళింది. అంటే సుమారు 48 శాతం. దీని అర్థం ఏమిటీ? మిగతా 25 రాజకీయ పార్టీలకు అందిన చందా మొత్తం కంటే, ఒక్క బిజెపికి అందిన చందాయే ఎన్నో రెట్లు అధికం! బిజెపికి అధిక మొత్తంలో చందాలిచ్చిన పది కంపనీలు ఈ విధంగా ఉన్నాయి. 1. మేఘా ఇంజనీరింగ్ చాలా ఎక్కువ మొత్తంలో బిజెపికి చందా ఇచ్చింది. 2. ఆ తరువాత రిలయెన్స్ గ్రూపు ఇచ్చిన చందా 375 కోట్లు. 3. మూడవ స్థానంలో వేదాంత గ్రూపు వస్తుంది. ఇది రూ.226 కోట్లు ఇచ్చింది. 4. నాలుగో స్థానంలో ఎయిర్‌టెల్ ఉంది. ఇది 197 కోట్లు ఇచ్చింది. 5. మదన్‌లాల్ లిమిటెడ్ రూ.175 కోట్లు 6. కెవేటర్ ఫుడ్ పార్క్ రూ.144 కోట్లు 7. డి.ఎల్.ఎఫ్ రూ.130 కోట్లు 8. బిర్లా కార్బన్ రూ.105 కోట్లు 9. ఫ్యూచర్ గేమింగ్ రూ.100 కోట్లు 10. హల్దియా ఎనర్జీ రూ.81 కోట్లు ఎలక్షన్ చందాలిచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బిజెపికి అత్యధికంగా చందాలిచ్చిన కంపెనీల వివరాలు ఇవి- ఇంకా తక్కువ మొత్తంలో చందాలిచ్చిన కంపెనీలు అనేకం ఉన్నాయి. ఈ వివరాలు కేవలం విషయం అర్థం చేసుకోవడానికే-అక్రమంగా బిజెపి ఎంతెంత చందా వసూలు చేసిందో ఎన్నెన్ని అక్రమ నిల్వలు పోగేసుకుందోననే పూర్తి వివరాలు ఇక్కడ ఇవ్వడం లేదు. ఎమ్మెల్యేలను కొని, యంపీలను కొని, ఎన్నికైన ప్రభుత్వాలని కూల్చి బిజెపి ఎలా అధికారం చేపడుతూ వస్తుందో మనం చూస్తున్నాం. అలా కొనగలగడానికి ఆ పార్టీకి అంత డబ్బు ఎలా వస్తుందో ఇప్పుడీ ఎలక్టోరల్ బాండ్లతో కొంత వెలుగులోకి వచ్చింది. ఇంకా బయట పడని అవినీతి ఎంత వుందో చూడాలి!



అయితే మనం ఇక్కడ ఒక్క విషయం అర్థం చేసుకోవాలి! ముఖ్యంగా, ఎనర్జీ కంపెనీలు రాజకీయ పార్టీల ఖజానా నింపుతున్నాయి. ఎనర్జీ సెక్టార్‌కు సంబంధించిన కంపెనీలు అమ్ముడైన ఎలక్టోరల్ బాండ్లలో ముప్పయి శాతం అంటే సుమారు రూ.3600 కోట్లు ఎన్నికల బాండ్ల కింద చందా సమర్పించుకున్నాయి. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీకి ఇంత పెద్ద మొత్తంలో చందాలివ్వాల్సి వస్తే, ఇక అసలు దేశంలో వ్యాపార రంగం నిలదొక్కుకోగలదా? ఇంకా కొత్త కొత్త పరిశ్రమలు రావడానికి అసలు అవకాశం ఉందా? వంటి ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి. డిఎల్‌ఎఫ్ పై జనవరి 2019లో సిబిఐ దాడి జరిగింది. వెంటనే ఆ కంపెనీ రూ.130 కోట్లు ఎన్నికల చందా ఇచ్చింది. అలాగే మార్చి 2020లో హల్దియా లిమిటెడ్ పై ఇ.డి సోదాలు ప్రారంభించింది. వెంటనే ఆ కంపెనీ బిజెపికి రూ.82 కోట్ల రూపాయల చందా ఇచ్చింది. ఇలా కంపెనీలు పెద్ద మొత్తంలో ఎందుకు చందాలిస్తున్నాయో? అనేది అర్థం చేసుకోవాలి. పర్యావరణానికి హాని కలుగజేసే పనులు చేయడానికి, నల్లడబ్బును తెల్లగా మార్చుకోవడానికి, ఇంకా ఇతరత్రా అవినీతి పనులు చేసుకోవడానికి అధికారంలో ఉన్న బిజెపికి చందాలిస్తున్నాయి. అంటే ఆ పార్టీ, ఆ ప్రభుత్వం...వారి కార్యక్రమాల్ని చూసీచూడనట్టు వదిలేయాలి. దీన్నే క్విడ్-ప్రో-కో అంటే మళ్ళీ మన దేశ నాయకుల భుజాలు తడుముకుంటారు. దౌర్జన్యంగా ఎదురు దాడికి దిగుతారు.

కంపెనీలు మాత్రమే కాకుండా వ్యక్తిగతంగా కూడా కొందరు ఎలక్టోరల్ బాండ్లు కొని బిజెపికి ఎన్నికల చందా సమర్పించుకున్నారు. ఇలాంటి వారిలో మిత్తల్ సుమారు రూ.35 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లు కొని ఆ మొత్తం బిజెపికి సమర్పించుకున్నాడు. ఎలక్ట్రికల్ వైర్, కేబుల్ తయారుచేసే పాలికేబ్ గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్-ప్రెసిడెంటూ అయిన ఇంద్ర ఠాకూర్ దాస్ జయ్ సింఘానీ సుమారు రూ.14 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు కొని మొత్తం డబ్బు బిజెపి పార్టీ ఖాతాలో జమ చేశాడు. ఈ రకంగా ఇంకా ఎంతోమంది వ్యక్తిగతంగా దానాలు చేశారు. వీరంతా బిజెపి బెదిరింపులకు భయపడి, తమను తాము సురక్షితంగా ఉంచుకోవడానికి మాత్రమే ఇచ్చారు. బిజెపి-ఆరెస్సెస్ ఆలోచనా విధానానికి ఆకర్షితులై స్వచ్ఛందంగా ఇచ్చినవారు ఒక్కరంటే ఒక్కరు లేరు- ఫ్యూచర్ గేమింగ్ హోటల్ సర్వీసెస్ కంపెనీ ఒక సంవత్సరంలో తమకు వచ్చిన లాభాల కంటే-ఆరు రెట్లు అధిక మొత్తం రాజకీయ పార్టీలకు విరాళాలిచ్చింది. ఎందుకు ఈ కంపెనీ అధికారంలో వున్న రాజకీయ పార్టీలకు పెద్ద మొత్తంలో చందాలిస్తోందో అర్థం చేసుకోవాలంటే లాటరీల గురించి కూడా ఇక్కడ కొంత తెలుసుకోవాలి! ఈ లాటరీ విధానం దేశంలో సుమారు పదమూడు రాష్ట్రాలలో వ్యాపించి ఉంది. లాటరీలో భాగస్వాములు కాదలచిన వారు కొంత మొత్తానికి లాటరీ టికెట్లు కొంటారు. అలా పెద్ద మొత్తంలో డబ్బు పోగవుతుంది. అందులోంచి బహుమతి వచ్చిన వారికి బహుమతిగా కొంత డబ్బు ఇస్తారు. మనకు ఇంత వరకే తెలుసు కానీ, లాటరీ నిర్వాహకులు స్థానిక ప్రభుత్వాలకు ట్యాక్సులు చెల్లించాలి. 1998 నాటి లాటరీ రెగ్యులేషన్ చట్టం ప్రకారం రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాలు దీనికి సంబంధించిన విధివిధానాలు రూపొందించి ఆ స్కీమ్‌ను అజమాయిషీ చేస్తాయి. ప్రభుత్వం తమ పట్ల కొంత ఉదార స్వభావంతో ఉండాలని, ప్రభుత్వాలను మంచి చేసుకోవడానికి ఇలాంటి లాటరీ కంపెనీలు ప్రభుత్వానికి చందాలిస్తుంటాయి. ఇప్పటి బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరి కూడా అదే-'చందా ఇవ్వు-దందా చేస్కో'.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అప్రూవర్‌గా మారిన వ్యాపారవేత్త అరవిందో ఫార్మా శరత్ రెడ్డి అరెస్ట్ అయిన తర్వాత బిజెపికి రూ.5 కోట్ల చందా ఇచ్చాడు. ఎందుకిచ్చాడూ? ప్రభుత్వం తన పట్ల కఠినంగా ప్రవర్తించగూడదనే కదా? ఇక కేజ్రీవాల్ అరెస్ట్ విషయానికి వస్తే-ప్రతిపక్షాలన్నీ తీవ్రంగా నిరసించాయి. ఒక్క తాటిపైకి వచ్చి నినదిస్తున్నాయి. మరోవైపు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతు ఉద్యమం కొనసాగుతూనే ఉంది. ప్రజాస్వామ్యం కనిపించడం లేదని, కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. దేశ ప్రజలకు విశ్వాసం కలిగించాలి. ఇప్పుడు 'మోడీ గ్యారంటీ' అంటున్నారు. మోడీ గ్యారెంటీ అంటే ఏదీ మరి ప్రతి అకౌంట్లో రూ.15 లక్షల గ్యారెంటీ? ప్రాజెక్టుల గ్యారంటీ? ఉద్యోగాల గ్యారంటీ? సామాన్యుడికి తిండి అందించలేకనే కదా హంగర్ ఇండెక్స్‌లో అట్టడుగుకు పడిపోయాం? పడిపోయిన రూపాయి విలువ పైకి లేవదెందుకూ? వీళ్ళా...గ్యారెంటీ గురించి మాట్లాడేదీ? నిబద్ధత, నైతికతా లేని నాయకులు ఈ దేశానికి అక్కర లేదు. కేవలం నీతి గలవారు ప్రజాహితం కోరే వారు మాత్రమే కావాలి! పదేళ్ళుగా ఊకదంపుడు ఉపన్యాసాలు వింటూనే ఉన్నాం. కపట ప్రేమలు, విచిత్ర వేషధారణలు, నటనలు చాలు. కట్టి పెట్టండి- అని ఈ దేశపు అంతరాత్మ చెప్తోంది. స్వచ్ఛత కోసం, నిజాయితీ కోసం నిలబడే పార్టీ బిజెపి కాదని ఈ దేశ ప్రజలు నిర్ణయించుకున్నారు.

మోడీ 'చందా మామ' అయిపోయాడు. చందా ఇవ్వు. దందా చేస్కో అని కార్పోరేట్లకు దేశాన్ని అమ్మేస్తున్నాడు.

/ వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, జీవశాస్త్రవేత్త /

అణగారిన వర్గాల కోసం..

నివాళి

దేశ ఉప ప్రధానిగా, రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా తన జీవితాన్ని ప్రజా సంక్షేమానికి అంకితం చేసిన మహనీయుడు బాబూజీ జగ్జీవన్ రామ్. 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని షహబార్ జిల్లాలో చందవా గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించాడు జగ్జీవన్ రామ్. అర్రా అనే పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించాడు. ఇక్కడే అంటరానితమనే వివక్షతను ఎదుర్కొన్నాడు. తరగతి గదిలో అందరికీ ఒకే నీటి కుండను ఏర్పాటు చేయడంలో విజయవంతం అయ్యాడు. జగ్జీవన్ రామ్ రాజకీయ జీవితం విద్యార్థి దశ నుండే ప్రారంభమైంది. గాంధీజీ సిద్ధాంతాలచే ప్రభావితుడై 1936లో రాజకీయాల్లోకి ప్రవేశించాడు. ఈ విధంగా 50 సంవత్సరాల పాటు భారత రాజకీయాలలో చురుకుగా పాల్గొని దేశ సేవకు అంకితమయ్యాడు. శాసనోల్లంఘన ఉద్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టయి జైలు జీవితం గడిపాడు. 1936లో బీహార్ శాసనసభకు నామినేట్ అయిన తర్వాత అణగారిన తరగతుల లీగ్ టికెట్‌పై షహాబాద్ అసెంబ్లీ స్థానం నుండి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం, సహకార పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలో పార్లమెంటరీ కార్యదర్శిగా నియమితులయ్యాడు. 1946 ఆగస్టు 30న నెహ్రూ నాయకత్వంలో ఏర్పాటు చేసిన మధ్యంతర ప్రభుత్వంలో చేరిన మొదటి దళితుడయ్యాడు. నెహ్రూ మంత్రివర్గంలో అతి చిన్న వయసులో మంత్రిగా కార్మిక శాఖ చేపట్టాడు. కార్మిక శాఖ మంత్రిగా అనేక కార్మిక సంక్షేమ చట్టాలను ప్రవేశపెట్టాడు. రాష్ట్ర ఉద్యోగుల బీమా చట్టం, ప్రావిడెంట్ ఫండ్‌ను ఏర్పాటు చేసి కార్మికుల జీవితాలకు భరోసా కల్పించాడు. రైల్వే మంత్రిగా రైల్వే ఉద్యోగులకు అనేక సంక్షేమ చట్టాలను ప్రవేశపెట్టాడు. వ్యవసాయ శాఖ మంత్రిగా కరువు నివారణ చర్యలు చేపట్టి హరిత విప్లవాన్ని ప్రోత్సహించాడు. ప్రజా పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేసి పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆహారధాన్యాలు చేరేలా చర్యలు తీసుకున్నాడు. రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి అనేక రక్షణ చర్యలను ప్రతిపాదించాడు. సమాజంలో వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లను రూపకల్పన చేసి ప్రభుత్వ ఉద్యోగాలు, శాసనసభలలో రిజర్వుడు స్థానాలను కేటాయించాలని పోరాడాడు. 78 సంవత్సరాల వయసులో లోక్‌సభ సభ్యునిగా ఉండగానే 1986 జులై 6న కన్నుమూశారు.

- డా॥ కె. బడే సాహెబ్,
చరిత్ర అధ్యాపకులు, సెల్: 9440852697

ఆ అడ్డంకులనూ తొలగించండి

- మార్కెట్లపై నియంత్రణ ఎత్తేయాలి
- ప్రపంచబ్యాంకు ఆదేశాలు
- ఉద్యోగ కల్పనలో భారత్ విఫలమైందని వ్యాఖ్య

ఫ్రాన్జిస్కా ఆన్సర్గ్

న్యూఢిల్లీ : కార్పొరేట్ సంస్థల వ్యాపార విస్తరణకు మిగిలి ఉన్న అడ్డంకులను కూడా తొలగించాలని ప్రపంచబ్యాంకు పేర్కొంది. ఈ మేరకు భారత్‌తో పాటు దక్షిణాసియా దేశాలకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేసింది. 'సుస్థిరాభివృద్ధి కోసం ఉద్యోగాల సృష్టి' పేరుతో తాజాగా విడుదల చేసిన దక్షిణాసియా దేశాల డెవలప్‌మెంట్ నివేదికలో ఈ అంశాలను పేర్కొంది. కార్మిక ఉత్పాదకతను పెంచుకోవడానికి అంటూ చేసిన ఈ సూచనల్లో భారతదేశంతో పాటు దక్షిణాసియా దేశాల్లో వ్యాపార వృద్ధికి ఇంకా కొన్ని అడ్డంకులు ఉన్నాయని వాటిని పూర్తిగా తొలగించాలని పేర్కొంది. అంతర్జాతీయ వాణిజ్యాన్ని మరింత విస్తృతం చేయాలని, కార్మిక మార్కెట్లకు ఉన్న పరిమితులను ఎత్తివేయాలని, ఈ దిశలో అవసరమైన మానవవనరులను మరింతగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించింది. 2000 సంవత్సరం నుండి ఈ దేశాల్లో కార్మిక మార్కెట్లు క్షీణిస్తున్నాయని నివేదికలో పేర్కొంది. ఉపాధి రంగం పెరగుదల కూడా తగ్గుతోందని, దానిలో మహిళల వాటా చాలా తక్కువగా ఉంటోందని తెలిపింది. మరోవైపు అత్యధికులు వ్యవసాయ రంగంపైనే జీవనోపాధికోసం ఆధారపడుతున్నారని, వ్యవసాయేతర రంగాల్లో ఉద్యోగాలు,ఉపాధి కల్పన తక్కువగా ఉంటోందని నివేదికలో పేర్కొన్నారు. ఈ లక్షణాలతో మిగిలిన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే దక్షిణాసియా దేశాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయని నివేదిక తెలిపింది.

సంస్కరణలు చేపట్టిన పక్షంలో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలన్న లక్ష్యాన్ని భారత్ సాధించలేదని ప్రపంచబ్యాంక్ ప్రధాన ఆర్థికవేత్త (దక్షిణాసియా) ఫ్రాన్జిస్కా ఆన్సర్గ్ తెలిపారు. దీనిని సాధించాలంటే మార్కెట్లపై నియంత్రణ ఎత్తివేయాలని చెప్పారు. ఆసియా దేశాలలో వ్యవసాయ కమతాలు చాలా చిన్న సైజులో ఉన్నాయని, అందువల్ల వ్యవసాయ రంగం ఎక్కువ ఉద్యోగాలను సృష్టించలేదని ఆమె అన్నారు. వ్యవసాయంపై ఆధారపడి ఉన్నవారిని ఇతర రంగాలకు మరల్చాల్సిఉందని చెప్పారు. మార్కెట్ల మీద నియంత్రణలు ఎత్తి వేయడం వ్యవసాయేతర రంగాల అభివృద్ధికి దోహదపడుతుందని, అప్పుడు కొత్త ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు.

దక్షిణాసియా ఆర్థిక వ్యవస్థ రాబోయే రెండు సంవత్సరాలలో మరే ఇతర ప్రాంతం సాధించని వృద్ధిని సొంతం చేసుకుంటుందని ప్రపంచబ్యాంక్ అంచనా వేసింది. అయితే దాని ఉపాధి నిష్పత్తి మాత్రం తగ్గుతోందని తెలిపింది. అంటే దీనర్థం ఆయా దేశాలు అవసరమైన ఉపాధి అవకాశాలను కల్పించలేకపోతున్నాయన్న మాట. దక్షిణాసియా ప్రాంతం ఈ సంవత్సరం 6 శాతం, వచ్చే సంవత్సరం 6.1 శాతం వృద్ధిని సాధిస్తుందని అంచనా. దక్షిణాసియాలో ఉపాధి నిష్పత్తి గత సంవత్సరం 59 శాతంగా ఉంది. ఇతర వర్ధమాన దేశాలలో అది 70 శాతంగా ఉండడం గమనార్హం. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ నివేదిక ప్రకారం గత సంవత్సరం మన దేశంలో యువతలో నిరుద్యోగ రేటు 45.4 శాతంగా ఉంది.

2010 ప్రాంతంలో ఇతర వర్ధమాన దేశాలతో పోలిస్తే భారత్‌లో ఉద్యోగ వృద్ధి బాగా తక్కువగా ఉన్నదని ఆ నివేదిక తెలిపింది. 2000-2022 మధ్యకాలంలో దేశంలో ఉపాధి నిష్పత్తి నేపాల్ మినహా ఇతర దక్షిణాసియా దేశాల కంటే బాగా వెనుకబడిందని చెప్పింది. ఉపాధి నిష్పత్తి అంటే ఏదైనా ఒక దేశంలో పనిచేసే వయసున్న ప్రజల సంఖ్యతో ప్రస్తుతం పనిచేస్తున్న వారిని పోల్చడం. మొత్తంమీద 2000-2023 మధ్య ఉపాధి వృద్ధి పనిచేసే వయసున్న ప్రజల సగటు వృద్ధి కంటే బాగా తక్కువగా ఉంది.

దక్షిణాసియా ప్రాంతంలో మాత్రమే గత రెండు దశాబ్దాలుగా పనిచేసే వయసున్న పురుషుల వాటా పడిపోతోందని ప్రపంచబ్యాంక్ హెచ్చరించింది. భారత్ సహా పలు దక్షిణాసియా దేశాలలో మహిళా ఉపాధి రేటు 40 శాతం కంటే తక్కువగా ఉన్నదని, ఇది ప్రపంచంలోనే అతి తక్కువ రేటని ఎత్తిచూపింది. భారత్‌లో ఆర్థికాభివృద్ధి వేగవంతంగా జరుగుతున్నప్పటికీ సరిపడినంత ఉద్యోగాలను కల్పించలేకపోతోందని, నిరుద్యోగం అనేది అతి పెద్ద సమస్యగా తయారైందని తెలిపింది.

అంతర్జాతీయ కార్మిక సంస్థ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా 'భారత్‌లో ఉపాధిపై' మార్చిలో ఓ నివేదికను విడుదల చేశాయి. భారతదేశంలో మొత్తం నిరుద్యోగ జనాభాలో నిరుద్యోగ యువత 82.9 శాతం ఉన్నారని ఆ నివేదిక తెలిపింది. సెకండరీ స్థాయి విద్య లేదా ఉన్నత విద్య అభ్యసించిన యువతలో నిరుద్యోగం పెరుగుతోందని వివరించింది. 2050 నాటికి మొత్తం జనాభాలో వృద్ధుల సంఖ్య 20 శాతానికి పెరుగుతుందని ఐక్యరాజ్యసమితి గత సంవత్సరం సెప్టెంబరులో తెలియజేసింది. ఈ నేపథ్యంలో నిరుద్యోగ సమస్య పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, యువతలో నైపుణ్యాన్ని పెంచాలని, వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని నిపుణులు సూచిస్తున్నారు.

బిజెపి అవినీతి కథ @ వన్ క్లిక్!

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా బిజెపి నేతలు చేస్తున్న అవినీతికి సంబంధించిన సమగ్ర సమాచారంతో కూడిన వెబ్‌సైట్. www.corruptmodi.com వెబ్‌సైట్ ఆంగ్ల అక్షర క్రమంలో ప్రతి అవినీతికి సంబంధించిన వివరణాత్మక వర్ణనను అందిస్తుంది. ఒక్కో అక్షరాన్ని క్లిక్ చేయగానే ఆర్థిక మోసాలకు సంబంధించిన వార్తాపత్రిక క్లిప్పింగ్‌లు తెరపై కనిపిస్తున్నాయి. అదానీ పోర్ట్ స్కామ్ గురించి వివరాలు లెటర్ ఎ క్లిక్ చేయగానే వస్తాయి. లెటర్ బిని క్లిక్ చేయగానే ఆరు ముఖ్యమైన స్కామ్‌ల వివరాలు మన ముందు సాక్షాత్కరిస్తాయి.. 2008లో శివరాజ్ సింగ్ చౌహాన్ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బుందేల్‌ఖండ్ ప్యాకేజీ స్కామ్, 2016 - 17లో ఛత్తీస్‌గఢ్‌లో బడ్జెట్ అవకతవకలపై కాగ్ నివేదిక, వసుంధరా రాజే ఆధ్వర్యంలో రాజస్థాన్‌లో బజ్రీ మైనింగ్ స్కామ్, బిట్‌కాయిన్ స్కామ్, భామా షా. స్కామ్ , గోవాలో రూ. 5 కోట్ల నిర్మాణ కుంభకోణాలకు సంబంధించిన సమగ్ర వివరాలు మన ముందుంటాయి. 'సి' ని క్లిక్ చేయగానే సుబిన్ ఇరానీ (కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ భాగస్వామి) చేసిన భూ కుంభకోణం ఉంది. 'డి'ని క్లిక్ చేసినప్పుడు, కర్ణాటక బిజెపి మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడ్యూరప్ప బిజెపి కేంద్ర కమిటీకి మరియు అద్వానీ, మురళీ మనోహర్ జోషి, రాజ్‌నాథ్ సింగ్ , గడ్కరీలతో సహా నాయకులకు కోట్ల రూపాయలు చేతులు మారిన వైనానికి సంబంధించిన ఆదాయపు పన్ను శాఖ రికార్డుల బహిర్గతమవుతాయి. సైట్ హోమ్ పేజీలో 2000 కరెన్సీలు ధరించిన నరేంద్ర మోదీ చిత్రం బిజెపి అవినీతికి నిలువెత్తు తార్కాణం. 'ఎ' నుండి 'జెడ్'వరకు ఉన్న ఏ అక్షరంపై క్లిక్ చేస్తే , ఆ అక్షరంతో మొదలయ్యే అవినీతికి సంబంధించిన పూర్తి వివరాలు కనుగొనవచ్చు.

క్యాన్సర్ నివారణలో 'ఆశా కిరణం'

తొలి స్వదేశీ సిఎఆర్ టి సెల్ థెరపీ ఆవిష్కరణ

నెక్స్ సిఎఆర్ 19 చికిత్స పద్ధతిని అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తలు , వైద్యనిపుణులతో రాష్ట్రపతి ముర్ము

ముంబయి : క్యాన్సర్ నివారణ కోసం కొత్త ఆశాకిరణం ఉదయించింది. దేశంలో తొలిసారి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన సిఎఆర్ టి సెల్ థెరపీని (జన్యు కణాధారిత చికిత్స పద్ధతి) గురువారం నాడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. ముంబయిలోని పొవాయ్‌లో ఉన్న ఐఐటి-బాంబే ప్రాంగణంలో ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి మాట్లాడుతూ..క్యాన్సర్ మహ్మారిని ఎదుర్కొవడంలో మానవజాతికి కొత్త ఆశాకిరణమని, ఇది గొప్ప మైలురాయి అని శాస్త్రవేత్తల కృషిని కొనియాడారు.

ఐఐటి బాంబే, టాటా మెమోరియల్ సెంటర్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ జన్యు ఆధారిత చికిత్స పద్ధతి వివిధ రకాల క్యాన్సర్ల నివారణకు వినియోగించనున్నారు. క్యాన్సర్ నివారణ ఖర్చును కూడా ఈ చికిత్సా పద్ధతి గణనీయంగా తగ్గించేవీలుందని వైద్య నిపుణులు తెలిపారు.

టాటా మెమోరియల్ సెంటర్ డైరెక్టర్ సుదీప్ గుప్తా మాట్లాడుతూ..దేశం వెలుపల అందుబాటులో ఉన్న సిఎఆర్ టి సెల్ థెరపీ చాలా ఖరీదైన చికిత్సా పద్ధతి అని, దాని తరహాలోనే దేశీయంగా అభివృద్ధి చేసిన నెక్స్ సిఎఆర్ 19 అత్యంత చౌక ధరకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. సిఎఆర్ టి సెల్‌కు అయ్యే ఖర్చులో పదో వంతు ఖర్చుతోనే నెక్స్ సిఎఆర్ 19 చికిత్స చేయించుకోవచ్చునని తెలిపారు.

తొలిసారి పెద్దల సభకు సోనియా గాంధీ

- రాజ్యసభ ఎంపిగా ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాజ్యసభ సభ్యులుగా పదవీ స్వీకార ప్రమాణం చేశారు. గురువారం నాడిక్కడ ఆమెతో పాటు మరో 14 మందితో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రమాణం చేయించారు. సోనియా గాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ప్రమాణం చేసిన వారిలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా ఉన్నారు. ఆయన ఒడిషా నుంచి ఎన్నికయ్యారు. అజయ్ మాకెన్ (కర్ణాటక), సయ్యద్ నసీర్ హుస్సేన్ (కర్ణాటక), ఆర్‌ఎన్ పి సింగ్ (ఉత్తరప్రదేశ్), సమిక్ భట్టాచార్య (పశ్చిమ బెంగాల్), సంజయ్ కుమార్ ఝా (బీహార్), సుభాశిష్ ఖుంటియా (ఒరిస్సా), దేబాశిష్ సామంతరాయ్ (ఒరిస్సా), మదన్ రాథోడ్ (రాజస్థాన్) తదితరులు ఉన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ముగ్గురు వైసిపి ఎంపిలు వైవి సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథ రెడ్డి, తెలంగాణకి చెందిన బిఆర్ఎస్ ఎంపి వద్దిరాజు రవిచంద్ర కూడా రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం చేశారు.

రెండో విడతకు ముగిసిన నామినేషన్ల ఘట్టం

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో రెండో విడతకు సంబంధించి 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు నామినేషన్ల ఘట్టానికి గురువారంతో తెరపడింది. ఈ నెల 26న పోలింగ్ నిర్వహించనున్నారు. జమ్ముకాశ్మీర్ మినహా మిగిలిన అన్ని చోట్లా శుక్రవారం నాడు నామినేషన్ల స్క్రూటినీ నిర్వహించనున్నారు. జమ్ముకాశ్మీర్‌లో ఆదివారం చేపడుతారు.

కేరళ బరిలో 290 మంది

కేరళలోని వివిధ లోక్‌సభ నియోజకవర్గాల్లో 290 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇప్పటి వరకు మొత్తం 499 పేపర్లు వచ్చాయి. 8వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండడంతో మొత్తం 20 నియోజకవర్గాల అభ్యర్థుల చిత్రం వెల్లడి కానుంది.

తిరువనంతపురం- 22, అట్టింగల్- 14, కొల్లం- 15, పతనంతిట్ట- 10, మావేలికర- 14, అలప్పుజ- 14, కొట్టాయం- 17, ఇడుక్కి- 12, ఎర్నాకులం- 14, చాలకుడి- 13, త్రిసూర్- 15, అలతుర్కడ్- 15, వివిధ నియోజకవర్గాల్లో అభ్యర్థుల సంఖ్య 16, పొన్నాని- 20, మలప్పురం- 14, కోజికోడ్- 15, వాయనాడ్- 12, వడకరా- 14, కన్నూర్- 18, కాసరగోడ్- 13.

తిరువనంతపురం నియోజకవర్గంలో అత్యధికంగా నామినేషన్ పత్రాలు అందాయి 22. అలత్తూరు కంటే తక్కువ 8. నామినేషన్ పత్రాల చివరి రోజైన గురువారం 252 నామినేషన్ పత్రాలు అందాయి.

కాగా మహారాష్ట్రలోని 8 స్థానాలకు 352, బీహార్‌లో 5 స్థానాలకు 86, అస్సాంలో 5 స్థానాలకు 65, ఛత్తీస్‌గఢ్‌లో 11 స్థానాలకు 35, యుపిలో 8 స్థానాలకు 81 చొప్పున నామినేషన్లు దాఖలు అయినట్లు గురువారం సాయంత్రం ఎన్నికల అధికారులు తెలిఆపరు. ఉత్తరప్రదేశ్‌లోని మధుర స్థానం నుంచి సినీ నటి హేమమాలిని, కర్ణాటకలోని మాండ్య నుంచి హెచ్‌డి కుమారస్వామి, కేరళలోని త్రిసూర్ నుంచి సినీ నటుడు సురేష్ గోపి, వేనాడ్ నుంచి కె సురేంద్రన్, అలప్పుజ నుంచి కెసి వేణుగోపాల్ గురువారం నాడు నామినేషన్లు దాఖలు చేశారు.

మోడీని తిరస్కరించండి : కమల్ హాసన్

చెన్నయ్ : దేశాన్ని పరిపాలించేందుకు బిజెపికి, ప్రధాని నరేంద్ర మోడీకి మరోసారి అవకాశం ఇవ్వవద్దని మక్కల్ నిధి మయం (ఎంఎన్ఎం) వ్యవస్థాపకులు, ప్రఖ్యాత సినీ నటుడు కమల్ హాసన్ తమిళనాడు ప్రజలకు పిలుపునిచ్చారు. చిదంబరం పార్లమెంటరీ నియోజవర్గం నుండి ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విసికె అధ్యక్షులు తోల్ తిరుమవలవన్‌కు మద్దతుగా ఆయన బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ సామాజిక న్యాయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తోందని విమర్శించారు. బిజెపి కూడా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని, మరోసారి దానికి అధికారం ఇస్తే ప్రజాస్వామిక సూత్రాలను కాలరాస్తుందని హెచ్చరించారు. దేశంలో ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడిందని కమల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, బిజెపి కుతంత్రాల నుండి దేశాన్ని రక్షించేందుకు లౌకిక, భావసారూప్యత కలిగిన శక్తులతో చేతులు కలిపానని ఆయన చెప్పారు. రాజకీయాల్లో తన తొలి శత్రువు కులమేనని అంటూ తన జీవితంలోనూ, సినీ జీవితంలోనూ కులానికి చోటులేదని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. వారిపై నీటి ఫిరంగులు ప్రయోగించిందని, అత్యంత దురుసుగా ప్రవర్తించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని గుర్తు చేశారు. తమిళ మత్స్యకారులకు రక్షణ కల్పించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందని కమల్ విమర్శించారు. రైతులు, యువకులు, మహిళలు సహా అన్ని వర్గాలనూ విస్మరించిందని అన్నారు. మైనారిటీలను పరాయివారిగా చూస్తోందని, దీంతో వారు భయంతో కాలం గడుపుతున్నారని చెప్పారు.

బిజెపి, దాని మిత్రపక్షాలను ఓడించండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. భారత రాజ్యాంగం ద్వారా నిర్దేశించబడిన భారత రిపబ్లిక్ యొక్క లౌకిక, ప్రజాస్వామ్య స్వభావాన్ని పరిరక్షించడానికి ఎన్నికల్లో"ప్రజలమైన మనం" మన ఓటు ద్వారా ఎన్నికల ఫలితాన్ని నిర్ణయించాలి. ఆ విషయంలో మనం ఎలాంటి పొరపాట్లు చేయరాదు - భారత రిపబ్లిక్ లౌకిక, ప్రజాస్వామ్య స్వభావాన్ని - పూర్తిగా ఆవేశంతో కూడిన, అసహనం, విద్వేషం, హింసల ప్రాతిపదిక కలిగిన నిరంకుశవాద, ఫాసిస్ట్, హిందూత్వ దేశం - గా మార్చేందుకు బిజెపి ప్రయత్నిస్తోంది. దేశంలోని ప్రతి వ్యవస్థలోనూ అనూహ్యమైన రీతిలో చొచ్చుకుపోయి భారతదేశ ప్రజల నరాల్లోకి తన మతోన్మాద విషాన్ని వ్యాపింపచేస్తున్న బిజెపి మూల సంస్థ అయిన ఆర్‌ఎస్ఎస్ బహిరంగంగా ప్రకటిస్తున్న లక్ష్యం ఇదే. ఆ ప్రయత్నాలకు వ్యతిరేకంగా భారతదేశాన్ని కాపాడేలా ఈ లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి.

గత లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పటి నుండి ఈ ఐదేళ్లలో, భారత్ కూడా అనేక పోరాటాలను చూసింది, కార్మికులు, రైతులు, ఆదివాసీలు, దళితులు, మహిళలు, యువత, విద్యార్థుల ప్రజాస్వామ్య పోరాటాల ద్వారా తీవ్ర ప్రతిఘటనను చవి చూసింది. ప్రజలు ఐక్యంగా వుండి పోరాడితే ఈ ప్రభుత్వం సాగించే అణచివేతను, అధికారాన్ని శక్తి సామర్ధ్యాలను ఈ పోరాటాలు సవాలు చేయగలవని, ఓడించగలవని రుజువైంది. ముఖ్యంగా రైతుల చారిత్రక పోరాటం దీన్ని రుజువు చేసింది కూడా. ఇదే కాలంలో, సిపిఎం నేతృత్వంలో వామపక్ష ప్రజాస్వామ్య సంఘటన (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం అమలు చేసిన ప్రత్యామ్నాయ విధానాలను కూడా మనం చూశాం. ఆర్థికపరంగా చిక్కుల్లో పడేయడానికి కేంద్రం అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ప్రజానుకూల విధానాలకు, మత సామరస్యతకు ఒక ఆశా కిరణంగా ఆవిర్భవించింది.

- బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించడమే ప్రతి దేశభక్తుని కర్తవ్యమన్న స్పష్టమైన అవగాహనతో సిపిఎం తన ఎన్నికల ప్రణాళికను భారతదేశ ప్రజల ముందుంచుతోంది. ఈ సమిష్టి కర్తవ్యాన్ని బలోపేతం చేసేందుకు, కేంద్రంలో లౌకికవాద ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో సాయపడేందుకు తన శక్తివంచన లేకుండా పాటు పడుతుందని సిపిఎం ప్రతిన చేస్తోంది. ఇందుకు గానూ, ప్రజానుకూల విధానాలకు హామీ కల్పించేందుకు గానూ పార్లమెంట్‌లో సిపిఎం బలమైన ఉనికిని కలిగివుండడం అత్యవసరం.
- రాజకీయాలు, రాజ్యం, ప్రభుత్వం, పాలన నుండి మతాన్ని వేరు చేయాలన్న సూత్రం పట్ల తన నిబద్ధతను ప్రకటిస్తూ, దీని కోసం రాజీలేని పోరాటం సాగిస్తామని సిపిఎం ప్రతిన చేస్తోంది. విద్వేష ప్రసంగాలు, నేరాలకు వ్యతిరేకంగా చట్టం కోసం పోరాడుతుంది. సిఎఎను రద్దు చేసేందుకు కూడా కట్టుబడి వుంది.
- యుఎపిఎ, పిఎంఎల్ఎ వంటి అన్ని నిరంకుశ చట్టాలను రద్దు చేసేందుకు సిపిఎం నిలబడుతుంది. స్వతంత్ర సంస్థల స్వయంప్రతిపత్తిని పరిరక్షిస్తూ, బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవడానికి, ప్రజల ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు కట్టుబడి వుంది.
- భారతదేశ ఆర్థిక సార్వభౌమాధికారాన్ని కాపాడే విధానాలకు సిపిఎం కట్టుబడి వుంది. ప్రభుత్వరంగ ప్రైవేటీకరణను పునస్సమీక్షించి, తిప్పికొట్టాలి. కుబేరులపై పన్ను విధించడంతో పాటూ సాధారణ సంపద పన్నును, వారసత్వ పన్నును కూడా చట్టబద్ధం చేయాల్సి వుంది. ప్రస్తుత లేబర్ కోడ్‌ల స్థానంలో కార్మికుల హక్కులు ప్రతిబింబించేలా కార్మిక అనుకూల చట్టాలు వుండాలి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా కనీస మద్దతు ధర(ఎంఎస్‌పి)కు చట్టబద్ధమైన హామీ కల్పించడం ద్వారా భారతదేశ రైతాంగానికి భద్రత కల్పించడంపైనే ఆహార భద్రత ఆధారపడి వుంటుంది.

పని హక్కును రాజ్యాంగ హక్కుగా చేర్చాలని సిపిఎం కోరుతోంది. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి. అదనంగా ఉద్యోగాలను సృష్టించగలిగేలా ఎంఎస్ఎంఇలను బలోపేతం చేసి, విస్తరించాలి. ఎంజిఎన్ఆర్ఇజిఎకు బడ్జెట్‌లో కేటాయింపులను రెట్టింపు చేయాలి. పట్టణ ఉపాధికి హామీ కల్పిస్తూ కొత్త చట్టాన్ని రూపొందించాలి. నిరుద్యోగ భృతిని కల్పించాలి. ఉపాధి నష్టంతో కూడిన వృద్ధికి సంబంధించిన ప్రస్తుత విధానాల్లో మార్పు తీసుకురావడం ద్వారా భారతదేశ ప్రజల లాభాలను నాశనం చేయడాన్ని తప్పనిసరిగా మార్చాలి.

- సార్వజనీన విద్యా హక్కును బలోపేతం చేయాలి, ఉన్నత విద్య ప్రైవేటీకరణను ఆపాలి.
- విద్యా రంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు జిడిపిలో కనీసం ఆరు శాతానికి పెంచాలని సిపిఎం కోరుతోంది. వాణిజ్యీకరణ, మతతత్వకరణ, కేంద్రీకరణ విధానాలను తిప్పికొట్టడానికి కట్టుబడి వుంది.

మోడీ ప్రభుత్వం తీవ్రంగా నీరుగార్చిన రాష్ట్రాల రాజ్యాంగ హక్కుల పునరుద్ధరణకు సిపిఎం గట్టిగా నిలబడివుంది. కేంద్రం వసూలు చేసే సర్‌చార్జీలు, సెస్సుల్లో వాటాలతో సహా మొత్తం కేంద్ర పన్నుల్లో 50శాతాన్ని రాష్ట్రాలకు ఇవ్వాలని సిపిఎం కోరుతోంది. రాష్ట్రాలను పణంగా పెట్టి కేంద్రీకరణను పెంపొందించే విధానాలకు స్వస్తి పలకాలని కోరుతోంది. అలాగే ముఖ్యమంత్రి ప్రతిపాదించే ముగ్గురు నిపుణుల కమిటీ నుండే గవర్నర్‌ను ఎంపిక చేయడానికి సిపిఎం కట్టుబడివుంది

- ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల కోసం చట్టాన్ని రూపొందించేందుకు సిపిఎం కట్టుబడి వుంది. ఎలాంటి నీరుగార్చకుండా రిజర్వ్‌డ్ పోస్టుల్లో ఖాళీల తక్షణ భర్తీకి, ఆదివాసీల రాజ్యాంగ, చట్టబద్ధమైన హక్కుల పరిరక్షణకు, సాంస్కృతిక సమీకరణ ముగింపునకు కట్టుబడి వుంది. దేశంలో ఒబిసిలపై సక్రమ డేటాను పొందడానికి గానూ ఎన్నాళ్ళగానో చేపట్టాల్సి వున్న 2021 సాధారణ జనగణనతో పాటూ కుల గణన కూడా నిర్వహించడం అవసరం. మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లను తక్షణమే అమలు చేసేందుకు, నేరాల్లో మహిళా బాధితులకు న్యాయం అందించే క్రమాలను బలోపేతం చేయడానికి సిపిఎం కట్టుబడి వుంది.
- ఎన్నికల వ్యవస్థలో ధనబల వినియోగాన్ని అణచివేసేందుకు అత్యవసరంగా ఎన్నికల సంస్కరణలు చేపట్టాలని సిపిఎం కోరుతోంది. ఇందుకు గానూ, ఎన్నికలకు ప్రభుత్వ నిధులనే ఉపయోగించాలని పార్టీ కోరుతోంది. రాజకీయ పార్టీలకు కార్పొరేట్లు విరాళాలు ఇవ్వడాన్ని నిషేధించాలని కోరుతోంది. ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరిచేందుకు కార్పొరేట్లు విరాళాలు ఇవ్వాలి. అటువంటి విరాళాలన్నీకూడా ప్రభుత్వ ఎన్నికల నిధిలో జమ చేయాలి. వాటిని ప్రభుత్వ నిధులుగా ఉపయోగించాలి.
- 370వ అధికరణ ద్వారా జమ్మూ కాశ్మీర్‌కు మంజూరైన స్వయం ప్రతిపత్తి హోదాకు సిపిఎం కట్టుబడి వుంది. జమ్మూ కాశ్మీర్ ప్రజల హక్కుల పరిరక్షించేందుకు గానూ ప్రతి వేదికను ఇందుకోసం ఉపయోగించుకోవడానికి సిపిఎం నిబద్ధతతో వుంది. రాష్ట్ర అసెంబ్లీకి తక్షణమే ఎన్నికలు నిర్వహించడానికి సిపిఎం కట్టుబడి వుంది. అలాగే ఈ దిశగా మొదటి చర్యగా పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కూడా కోరుతోంది.
- మన దేశ ప్రయోజనాలను నెరవేర్చే అలీన విదేశాంగ విధానానికి సిపిఎం కట్టుబడి వుంది. మన దేశ భద్రతకు సంబంధించిన ప్రతి కోణాన్ని పరిరక్షించుకుంటూనే మన పొరుగు దేశాలతో సత్సంబంధాలు వుండాలని భావిస్తోంది.
- ప్రజల జీవన ప్రమాణాలు అత్యంత దయనీయంగా దిగజారిపోవడాన్ని దృష్టిలోవుంచుకుని ఆశ్రిత పక్షపాతం, పెట్టుబడిదారీవాదం, మతం-కార్పొరేట్ సంబంధాలకు సంబంధించిన ప్రస్తుత దిశా నిర్దేశాన్ని పూర్తిగా సవరించాలి.
- సిపిఎం ప్రత్యామ్నాయ విధానాలను ఎన్నికల ప్రణాళిక రెండో భాగంలో ప్రజల ముందు సవివరంగా వుంచుతామని పేర్కొంది.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987LC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం ప్రకటన

అనుబంధం - (రూల్ 9 (1) కి సంబంధించిన నిబంధనలను చూడండి)

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 9(1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి "ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తనఖా / కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, విజయవాడ** బ్రాంచి యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకొని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు చెందిన బకాయి మొత్తమును ఋణగ్రహీత **శ్రీ ఒగ్గు రాజేష్ (అప్లికెంట్) 2) శ్రీమతి ఒగ్గు దీప్తి (కో-అప్లికెంట్)**, ల నుండి **తేది : 04-04-2024** నాటికి భవిష్య వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలుపుకొని **రూ. 39,99,918/- (అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)**వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నదో", "ఏది ఎలా ఉన్నదో" మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే"** ప్రాతిపదిన తేది : **25-04-2024** న అమ్ముటకు నిర్ణయించడమైనది. సదరు ఆస్తి యొక్క **రిజర్వు ధర : రూ. 31,00,000/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్ష మాత్రమే)** మరియు **ధరావత్తు సొమ్ము రూ. 3,10,000/- (అక్షరాలా మూడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)** గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు :

కృష్ణా జిల్లా, విజయవాడ, నందమూరి నగర్, మున్సిపల్ వార్డు నెం. 16, డి.నెం. 43-106/1-45, ఆర్.ఎస్.నెం. 23/2 వద్ద మొత్తం 799.25 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన చందమామ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ నందు అవిభక్త వాటా 39.96 చ॥గ॥లతో పాటు ప్లింత్ ఏరియా 788 చ॥అ॥లు, కామన్ ఏరియా 212 చ॥అ॥, స్కూటర్ & కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥ల విస్తీర్ణంతో రెండవ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. 304కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము. **స్థలమునకు హద్దులు : తూర్పు :** గులూరు సుబ్రహ్మణ్యం రాజు గారి ఆస్తి, **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు, **పడమర :** ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** సాగి పరమేశ్వరమ్మ గారి ఆస్తి. కో-ఆర్డినేట్స్ : 16.544807, 80.636474

Encumbrance : NIL

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వద్ద (www.bankeauctionwizard.com) లభించును. క్రింద తెలిపిన లింకు అనగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా : https://www.canfinhomes.com/searchauction.aspx ను రిఫర్ చేయండి.

తేది : 04-04-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

ఏసీబీ మోరిస్‌పేట బ్రాంచ్ (01965), తెనాలి, గుంటూరు జిల్లా.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002, (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, ఏసీబీ మోరిస్‌పేట బ్రాంచ్, తెనాలి, గుంటూరు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న బకాయి **తేది.24.09.2021** నాటికి **MC-OD-Asset Backed Agri Loan** ఖాతా **నెం.38031351043** కు **రూ.8,70,661/- (అక్షరాల ఎనిమిది లక్షల డెబ్బై వేల ఆరు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే)** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం **తేది.24.09.2021** నుండి తదుపరి వడ్డీ మరియు సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: శ్రీ బత్తుల నాగ బాలకృష్ణ, తండ్రి: యేసు బాబు,** ఇంటి నెం.1-10/1, వేజేండ్ల గ్రామం, చేబ్రోలు (మం), గుంటూరు జిల్లా-522313 వార్లను కోరుతూ **తేది.28.09.2021**న **డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8 తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.02.04.2024 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.24.09.2021 నాటికి రూ.8,70,661/- (అక్షరాల ఎనిమిది లక్షల డెబ్బై వేల ఆరు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి భారతీయ స్టేట్ బ్యాంక్, ఏసీబీ మోరిస్‌పేట బ్రాంచ్, తెనాలి, గుంటూరు జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత & హామీదారుల సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, చేబ్రోలు యస్ఆర్ఓ నందు తేది.23.06.2014న రిజిష్టర్డ్ కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.2176/2014 ప్రకారం **శ్రీ బత్తుల నాగ బాలకృష్ణ, తండ్రి: యేసు బాబు** గారికి చెందిన గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, వేజేండ్ల గ్రామం, వేజేండ్ల గ్రామ పంచాయితీ ఏరియా, సమీప డోర్ నెం.2-7, 2వ బ్లాక్, వేజేండ్ల గ్రామ డి.నెం.502/ఎ1 నందు 145 చ॥గ॥ల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు **హద్దులు: తూర్పు:** చావలి వీరమ్మ గారికి చెందిన స్థలం (31'-05"), **దక్షిణం:** బత్తుల యశోద గారికి చెందిన స్థలం (41'-09"), **పడమర:** ఈ ఆస్తికి సంబంధించిన 6అ॥ దారి మొ॥నవి (31'-05"), **ఉత్తరం:** భవనం వెంకటరెడ్డి గారికి చెందిన స్థలం (41'-00").

ప్రదేశం : ఏసీబీ మోరిస్‌పేట బ్రాంచ్, తెనాలి
తేది : 02.04.2024

సం/-అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

SWARNA SECURITIES LIMITED

CIN:L52520AP1990PLC011031
Regd. Off:27-1-102, II Floor, Swarnalok Complex, Governorpet, Eluru Road, Vijayawada – 520 002, AP.Phone:+91-0866-2575928
E-Mail:swarnasecurities@rediffmail.com | Website: www.swarnasecurities.com

అసాధారణ సర్వసభ్య సమావేశం ("ఇజిఎం"), ఇ-ఓటింగ్ వసతి, కటాఫ్ తేది మరియు పుస్తక ముగింపు సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క సభ్యుల **అసాధారణ సర్వసభ్య సమావేశం (ఇజిఎం)** మంగళవారం, 30 ఏప్రిల్, 2024న రా.11.00గం.లకు ఎం హోటల్, డోర్ నెం.54-15-3, శ్రీనగర్ కాలనీ, రింగ్ రోడ్, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్, ఇండియాలో నిర్వహించబడును.

ఇజిఎం నోటీసు మరియు ఎక్స్‌ప్లేనెటరీ స్టేట్‌మెంట్‌ను సభ్యులకు ఇమెయిల్ చేయబడినది మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.swarnasecurities.comలో, సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ వెబ్‌సైట్:https://www.evotingindia.com/ మరియు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్: https://www.bseindia.com లో కూడా లభించును.

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్)రెగ్యులేషన్స్, 2015 మరియు దానిలో పేర్కొన్న రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని వర్తించు నియమాలను అనుసరించి, ఇజిఎంకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయాన్ని అలాగే ఇజిఎం సమయంలో ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కంపెనీ అందిస్తోంది. క్రింద ఇవ్వబడిన క్యాలెండర్ ప్రకారం సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ("సిడిఎస్ఎల్") అందించిన రిమోట్ ఇ-ఓటింగ్ ప్లాట్‌ఫారమ్‌ని ఉపయోగించి సభ్యులు తమ ఓట్లను వేయవచ్చు:

1.	సభ్యులు ఓటు వేయడానికి కటాఫ్ తేదీ (కటాఫ్ తేదీగా నమోదు చేయబడిన సభ్యులు ఇజిఎం సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓటు వేయడానికి అర్హులు)	మంగళవారం, 23 ఏప్రిల్, 2024
2	రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం	శనివారం, 27 ఏప్రిల్ 2024 ఉ.9.00 గంటలకు (ఐఎస్టీకి)
3	రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు	సోమవారం, 29 ఏప్రిల్ 2024 సా.5.00 గంటలకు (ఐఎస్టీకి)
4	ఇజిఎం తేదీ మరియు ఆ సమయంలో ఇ-ఓటింగ్ కోసం ప్రారంభ సమయం	మంగళవారం, ఏప్రిల్ 30, 2024, ఉ.11.00 గంటలకు (ఐఎస్టీకి) మరియు ఇజిఎం ముగిసిన 30 నిమిషాల తర్వాత,
5	ఇజిఎం రోజు, తేదీ & సమయం	మంగళవారం, ఏప్రిల్ 30, 2024. ఉ.11.00 గంటలకు (ఐఎస్టీకి)
6	ఇ-ఓటింగ్ ప్లాట్‌ఫారమ్ & ఇ-ఇజిఎం కోసం సర్వీస్ ప్రొవైడర్	సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ (సిడిఎస్ఎల్) మరియు ఇ-ఏజిఎం లేదు, ఫిజికల్ మోడ్ మాత్రమే
7	ఇ-ఓటింగ్ కోసం సర్వీస్ ప్రొవైడర్ (సిడిఎస్ఎల్) వెబ్‌సైట్	www.evotingindia.com
8	పుస్తక ముగింపు తేదీలు	బుధవారం 24-04-2024 నుండి 30-04-2024 వరకు (రెండు రోజులు కలుపుకొని)
9	ఇ-ఓటింగ్ సదుపాయానికి సంబంధించి ఫిర్యాదులను పరిష్కరించడానికి బాధ్యత వహించే వ్యక్తి పేరు, హోదా, ఇ-మెయిల్ ఐడి మరియు ఫోన్ నంబర్	శ్రీ ఎం.అనిల్ కుమార్ కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్, స్వర్ణ సెక్యూరిటీస్ లిమిటెడ్, Tel: +910866-2575928 email: swarnasecurities@rediffmail.com సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్. Tel: 1800225533; email: helpdesk.evoting@cdslindia.com

సభ్యులు తమ ఇమెయిల్ అడ్రస్‌లు, బ్యాంక్ వివరాలు మరియు మొబైల్ నెంబర్ మొదలైనవాటిని కంపెనీ/ ఆర్‌టిఎ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో రిజిస్టర్ చేసుకోని/ నవీకరించని సభ్యులు సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో లేదా ఫిజికల్ విషయంలో "ఆర్తి కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("కంపెనీ యొక్కఆర్‌టిఎ')లో http://www.aarthiconsultants.com/investors/register.php లింక్‌ని ఉపయోగించి రిజిస్టర్ చేయమని ఇందుమూలంగా అభ్యర్థించబడ్డారు. ఇజిఎంకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా లేదా ఇజిఎం సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓట్ల(ల) వేయండి. సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్, పోలింగ్‌పేపర్ ద్వారాఓటింగ్ మరియు ఇ-ఓటింగ్‌పై వివరణాత్మక ప్రక్రియ కోసం ఇజిఎం నోటీసును రిఫర్ చేసుకోవచ్చును.

గమనికలు:

1) పైన పేర్కొన్న తేదీల ప్రకారం రిమోట్ ఇ-ఓటింగ్, ఇజిఎం వద్ద ఇ-ఓటింగ్ మరియు పోలింగ్ పేపర్ ఓటింగ్ ద్వారా ఎలక్ట్రానిక్ పద్ధతిలో తమ ఓటును వినియోగించుకునే సౌకర్యాన్ని కంపెనీ తన సభ్యులకు అందిస్తుంది. అన్ని వ్యాపారాలు ఇజిఎంకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇజిఎం సమయంలో ఇ-ఓటింగ్ మరియు పోలింగ్ పేపర్ ద్వారా మాత్రమేలావాదేవీలు నిర్వహించబడతాయి.
2) సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీల ద్వారా నిర్వహించబడే లబ్దిదారుల యజమానుల రిజిస్టర్‌లో పేరు నమోదు చేయబడిన సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్, పోలింగ్ పేపర్ లేదా ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే ఓటు వేయడానికి అర్హులు.
3) సభ్యుడు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా అతని/ఆమె/వారి ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత కూడా ఇజిఎంలో పాల్గొనవచ్చు కానీ ఇజిఎంలో మళ్లీ ఓటు వేయడానికి అనుమతించబడరు.

by order of the Board of Directors
For Swarna Securities Limited
Sd/-
M. Murali Krishna
Chairman &Managing Director
DIN: 01889812

PLACE : Vijayawada
DATE : 04-04-2024

మీ కోసం

పచ్చిమిర్చి, అల్లం, జీలకర్ర కలిపి గ్రైండ్ చేసి ఫ్రిజ్‌లో పెట్టుకుంటే ఏ కూరలోనైనా వాడుకోవొచ్చు.

జీవన సౌరభం

జీవితంలో చాలామంది గురువులు తారసపడతారు. కొందరు పాఠం నేర్పుతారు. మరికొందరు గుణపాఠం నేర్పుతారు.

స్నేహం

చిన్నారులు, చిన్నారులు
కమ్మని పాటలు ఆలకిస్తారా..
ఒక అడవిలో రెండు చిట్టెలుకలు
అటు ఇటు గెంతుతున్నాయి
విచ్చల విడిగా తిరుగుతున్నాయి
మ్యావు అని వినబడేసరికి భయపడి
పోతున్నాయి
తప్పించుకోలేక వణికి పోతున్నాయి
అది దగ్గరకు వినిపించి కళ్ళు మూసుకున్నాయి
మ్యావు అంటూ అది వాటి చెవులు దువ్వుతోంది
కళ్ళు తెరవండి నేను మీతో స్నేహం చేస్తాను
అంటోంది
మిల మిల కళ్ళు తెరిచాయి పిల్లితో ఆడాయి
రెండు చిట్టెలుకల మధ్యలో పిల్లి గెంతులు
వేసింది
వైరం మాకొద్దు స్నేహమే మాకు ముద్దు
స్నేహమే మా జీవితం
స్నేహమే మాకు శాశ్వతం
చెట్టా పట్టాలు వేసుకుని ముందుకు సాగాయి

- కనుమ ఎల్లారెడ్డి,
ఆస్టిన్, టెక్సస్ స్టేట్,
అమెరికా, 93915 23027.

గుణింత పదాలు రాయండి

పిల్లలూ ఇక్కడ ఇచ్చిన అక్షరాలకు గుణింత అక్షరాలతో అర్థవంతమైన పదాలు రాయండి చూద్దాం. ఉదాహరణకు ఒకటి ఇచ్చాం.

సొరకాయ	- ట్ల- య
- కర - య	మం - రం
- ర - య	- లాబి
- డ - య	- మంతి
- ట - ర	- నీగ
- కాయ	

నేను గీసిన బొమ్మ

ఎస్.పూజిత,
4వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
చిత్తూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పిల్లల పుట్టుకతోనే కుటుంబాలు మొదలౌతాయి..

'పిల్లల పుట్టుకతోనే కుటుంబాలు మొదలౌతాయ'ని ఆ వైద్యుడు నమ్ముతారు. ఆ పిల్లలే అంగవైకల్యంతో పుడితే ఆ కుటుంబాలు ఎన్ని ఇబ్బందులు పడతాయో కళ్లారా చూశారు. గర్భస్థ శిశువు అవయవాల ఎదుగుదల సరిగ్గాలేదని గుర్తించినా చట్టం ప్రకారం గర్భస్రావం చేసే అవకాశం లేని నిస్సహాయస్థితికి ఎన్నోసార్లు నిందించుకున్నారు. ఫలితంగా అవయవ లోపంతో జన్మించిన ఆ బిడ్డలు, ఆ తల్లిదండ్రుల కన్నీటి గాథలకు సజీవ సాక్ష్యంగా నిలిచారు. ఇలా ఒకటి కాదు, రెండు కాదు.. ఎన్నో సంఘటనలు ఆయనను కదిలించివేశాయి. 1971 నాటి చట్టం ప్రకారం నిర్దేశించిన గర్భస్రావ గడువు సవరణకై 14 ఏళ్లపాటు అవిశ్రాంత పోరాటం చేసిన ముంబయికి చెందిన ప్రసూతి వైద్యులు డాక్టర్ నిఖిల్ దత్తార్ విజయగాథ ఇది.

పంతొమ్మిదేళ్ల క్రితం నిఖిల్ దగ్గరకు ఓ గర్భిణీ వచ్చారు. పరీక్షల్లో ఆమె గర్భస్థ పిండం ఎదుగుదల సరిగ్గా లేదు. ఆమె ఆ బిడ్డను వద్దనుకుంది. కానీ చట్టం ప్రకారం అది నేరమని, నిఖిల్ ఆ అభ్యర్థనను తిరస్కరించారు. దీంతో ఆమె తన కోరికకు విరుద్ధంగా అవయవ లోపంతో ఉన్న బిడ్డకు జన్మ ఇవ్వాల్సి వచ్చింది.

'ఆ బిడ్డ శరీరంలో నడుం కింది భాగమంతా చచ్చుబడిపోయింది. పేగు, మూత్రాశయం నియంత్రణ లేకుండా పుట్టిన ఆ బిడ్డను పెంచేందుకు ఆ తల్లి, ఆ కుటుంబం ఎన్నో ఇబ్బందులు పడింది. స్కూలు వయస్సు వచ్చినా ఎవ్వరూ అడ్మిషన్ ఇవ్వలేదని తల్లడిల్లిపోయారు. 9 ఏళ్ల పాటు వారు ఆ బిడ్డతో పడరాని పాట్లు పడ్డారు. చివరికి కళ్లముందే కన్నబిడ్డ ఆయుష్షు తీరిపోయింది. ఆ విషాద సంఘటన నాకు ఇప్పటికీ గుర్తుంది' అని నిఖిల్ గతాన్ని గుర్తు చేసుకున్నారు.

చట్టంలో లేదు..

నిఖిల్ ఆమెకు గర్భస్రావం చేసేందుకు ఎందుకు నిరాకరించారంటే, 1971నాటి మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటిపి) చట్టప్రకారం 20 వారాలు దాటిన గర్భాలకు గర్భస్రావం నిషేధించబడింది. 'నా దగ్గరకు వచ్చే నాటికి

ఆమె 24 వారాల గర్భవతి. చట్ట ప్రకారం ఆ గర్భాన్ని తొలగించే హక్కు లేదు. ఒక వేళ అలా చేస్తే డాక్టరుతో పాటు ఆ మహిళ కూడా జైలు పాలౌతుంది. ఈ అంశమే నన్ను కదిలించివేసింది. తనను కలిసినప్పుడల్లా ఏదో అపరాధభావం నన్ను వెంటాడింది. ఆ సమయంలో చట్ట ప్రకారం సరిగ్గానే ప్రవర్తించాను. కానీ నైతికంగా తప్పు చేశానని బాధపడేవాడ్ని' అని పదే పదే నాటి సంఘటనను గుర్తు చేసుకుంటున్న నిఖిల్ లాంటి వైద్యులు చాలా అరుదుగా కనిపిస్తారు.

ప్రస్తుతం వైద్య శాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. చట్ట ప్రకారం నిర్దేశించిన గడువు దాటినా సురక్షితంగా గర్భస్రావం చేసే వీలుంది. కానీ కొన్ని రోజులు, కొన్ని వారాల తేడా ఉన్నా గర్భస్రావం నిరాకరిస్తున్నారు. దీంతో మానసికంగా, శారీరకంగా ఎదుగుదల లేని బిడ్డలతో ఆ కుటుంబాలు సతమతమవుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారమే నిఖిల్ ఆలోచించారు. చట్ట సవరణ చేయాలని గర్భస్రావ గడువు పెంచాలని సుప్రీం కోర్టు వరకు వెళ్లారు.

నిర్దిష్ట కారణం లేదు..

1996లో గైనకాలజిస్ట్‌గా వైద్య సేవలు ప్రారంభించిన నిఖిల్ వృత్తిలో భాగంగా ఎంతోమంది గర్భిణీలకు వైద్యం అందించారు. వారిలో కచ్చితంగా గర్భస్రావం చేయాల్సిన మహిళలు కూడా ఉండేవారు. గుండె, ఉదర అంతర్గత అవయవాలు ఎదగని పిండాలను ఆయన ఎన్నో గుర్తించారు. 'గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు గర్భం దాల్చిన కొన్ని నెలల వరకు ఆస్పత్రులను సందర్శించరు. వచ్చినా అక్కడ అరకొర సదుపాయాలతో సోనోగ్రఫీ అందుబాటులో ఉండదు. ఫలితంగా సరైన సమయంలో సరైన పరీక్షలు జరగక పిండంలోని లోపాలు గుర్తించడం కష్టమౌతుంది. గుర్తించేసరికి గర్భస్రావ గడువు తీరిపోతుంది. ప్రసవం తరువాత ఆ మహిళ, ఆ బిడ్డతో ఎంతో వేదన పడుతుంది. ఈ సంఘటనలు చూసిన నేను చట్టంలో నిర్దేశించబడిన గర్భస్రావ గడువుపై పరిశోధన చేశాను. ఆ గడువు ఎందుకు నిర్దేశించారో నాకు కనబడలేదు. అది కేవలం ఏకపక్ష నిర్ణయం. దాని ప్రకారం 19 నెలల గర్భిణీకి గర్భస్రావం చేయడానికి క్షణం ఆలోచించని వైద్యులు, 20 వారాలు దాటి ఒక్క రోజైనా నిరాకరిస్తారు. అసలు గర్భస్రావ అవసరం ఎందుకు వచ్చింది? సరిగ్గా ఎదగని పిండానికి జన్మనివ్వడం ఎంత విషాదం! గడువు దాటినా వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఆ గర్భాన్ని తొలగించవచ్చు. కానీ చట్టం పేరుతో దశాబ్దాల తరబడి అది నిరాకరిస్తున్నారు' అంటున్న నిఖిల్ ఈ అంశాన్ని ఎన్నో జాతీయ వైద్య సమావేశాల్లో చర్చించారు. ఎంటిపి చట్ట సవరణ ఆవశ్యకతపై గళమెత్తారు. కానీ ఈ చర్చలన్నీ ఆ సమావేశాలకే పరిమితమయ్యాయి.

మలుపుతిప్పిన ఘటన..

2008లో నిఖిల్ దగ్గరకు నికేతా మెహతా వచ్చారు. అప్పటికే ఆమె 24 వారాల గర్భిణీ. పిండం ఎదుగుదల సరిగ్గా లేదని వైద్య పరీక్షల్లో తేలింది. గర్భస్రావం చేయించుకోవాలని ఆమె నిశ్చయించుకుంది. చట్టం అందుకు ఒప్పుకోలేదు. దాన్ని సవాలు చేస్తూ నికేతా కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో ఆశ్చర్యం కలిగించే

విషయమేమంటే నికేతాతో పాటు నిఖిల్ కూడా కేసు ఫైల్ చేశారు. ఎన్నో ఏళ్ల నుండి పడుతున్న సంఘర్షణకు ఇదే మంచి అవకాశమని ఆయన భావించారు. అందుకే కోర్టులో ఆ కేసు కొట్టేసినా, చట్ట సవరణ కోసం ఎంత కాలమైనా పోరాడాలని ఆ రోజే నిర్ణయించుకున్నారు.

న్యాయవాదిగా పరిశోధించారు..

2016లో నిఖిల్‌కి మరో సంఘటన ఎదురైంది. అత్యాచారానికి గురైన మైనర్ బాలిక గర్భందాల్చింది. ఓ స్వచ్ఛంద సంస్థ చొరవతో ఆ బాలికను నిఖిల్ దగ్గరకు తీసుకొచ్చారు. వైద్య పరీక్షల్లో ఆ బాలిక గర్భస్థ పిండం మెదడు పనితీరులో లోపం ఉంది. ప్రసవం అయ్యేవరకు ఆ బిడ్డ గర్భంలో సజీవంగానే ఉంటుంది. ఎప్పుడైతే ప్రసవం అయి, బొడ్డుతాడు కోస్తోమో అప్పుడే ఆ బిడ్డ చనిపోతుంది. కాబట్టి గర్భస్రావం ఒక్కటే మార్గం. కానీ ఆ బాలికను నా దగ్గరికి తీసుకొచ్చేనాటికి చట్ట ప్రకారం గడువు దాటిపోయింది. ఈ అంశాన్నే చాలా బలంగా వాదించాలనుకున్నాను. కచ్చితంగా గర్భస్రావం అవసరమైన 320 మంది మహిళలతో సుప్రీంకోర్టులో మరోసారి పిల్ వేశాను' అంటున్న నిఖిల్ ఈసారి వైద్యుడిలా కాకుండా, న్యాయశాస్త్రంలో పట్టాపొందిన అనుభవంతో ఓ న్యాయవాదిగా కేసును పరిశోధించారు. 14 ఏళ్ల పాటు ఈ కేసుపై పనిచేశారు. ఎట్టకేలకు 2021లో ఎంటిపి చట్టంలో సవరణ తెచ్చారు. గర్భస్రావ గడువు 20 వారాల నుండి 24 వారాలకు పొడిగించారు. 'ఎన్నో కోట్లాది జీవితాలను ప్రభావితం చేసే ఒక విధాన మార్పుకై శ్రమించానన్న తృప్తి నాకుంది' అంటున్న నిఖిల్ లాంటి వైద్యులు చాలా అరుదు.

20 గంటలు శ్రమించి.. చిన్నారికి ఊపిరి పోసి..

- బోరుబావిలో పడ్డ పసివాడిని రక్షించిన సహాయక బలగాలు
- కర్ణాటకలోని విజయపురలో ఘటన

బెంగళూరు : కర్ణాటకలోని బోరుబావిలో పడిన ఏడాదిన్నర చిన్నారి కథ సుఖాంతమైంది. సహాయక బలగాలు 20 గంటలు శ్రమించి ఆ పసివాడిని క్షేమంగా బయటకు తీసుకొచ్చారు. విజయపుర జిల్లా ఇండి తాలూకా లచ్యాణా గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ గ్రామానికి చెందిన సాక్షిత్ మజగొండ బుధవారం మధ్యాహ్నం ఆడుకుంటూ వెళ్లి తన ఇంటి సమీపంలోని తెరిచి ఉన్న బోరుబావిలో పడిపోయాడు. బావిలో నుంచి చిన్నారి ఏడుపు శబ్దాలు విన్న స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు చెప్పారు. సమాచారమందుకున్న ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు ఈ రెస్క్యూ ఆపరేషన్ మొదలైంది. మొదట బోరుబావిలోకి కెమెరాను పంపగా.. 16 అడుగుల లోతులో చిన్నారి కాలు కదులుతూ కన్పించింది. వెంటనే పైప్‌లైన్ సాయంతో ఆక్సిజన్‌ను లోపలికి పంపించారు. ఆ తర్వాత బావి చుట్టూ తవ్వారు. దాదాపు 18 గంటల తర్వాత

బోరుబావికి సమాంతరంగా గొయ్యి తవ్వి చిన్నారిని బయటకు తీసుకొస్తున్న ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది

బాలుడి చిక్కుకొన్న ప్రాంతానికి రెస్క్యూ సిబ్బంది చేరుకున్నారు. చిన్నారి రెండు బండరాళ్ల మధ్య ఇరుక్కుపోవడంతో బయటకు తీసుకురావడం కష్టమైంది. మరో రెండు గంటలు శ్రమించి బండరాళ్లను తొలిచి చిన్నారిని క్షేమంగా బయటకు తీసుకొచ్చారు. సహాయక చర్యలు కొనసాగుతున్నంతసేపు ఆ పసివాడు ఏడుస్తున్న దృశ్యాలు అక్కడి వారి హృదయాలను కలిచివేశాయి. చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడటంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించి అవసరమైన చికిత్స అందించారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

జమ్ముకాశ్మీర్‌లో కుదిరిన సర్దుబాటు

- ఎన్‌సి, కాంగ్రెస్ ఉమ్మడిగా బరిలోకి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో 'ఇండియా' వేదికలోని నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి), కాంగ్రెస్ మధ్య సీట్ల సర్దుబాటు కుదిరింది. కాశ్మీర్ లోయలోని ఐదు లోక్‌సభ స్థానాల్లో ఇరువురు పార్టీలు ఉమ్మడిగా అభ్యర్థులను బరిలో నిలుపుతాయని నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షులు ఒమర్ అబ్దుల్లా గురువారం తెలిపారు. జమ్ము డివిజన్‌లోని స్థానాల్లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ఎన్‌సి అధ్యక్షులు డాక్టర్ ఫరూఖ్ అబ్దుల్లా ప్రచారం చేస్తారని, అలాగే కాశ్మీర్ లోయలో పోటీ చేసే ఎన్‌సి అభ్యర్థులకు మద్దతుగా కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తారని ఒమర్ చెప్పారు. దీనిపై త్వరలోనే ఢిల్లీలో ఒక స్పష్టమైన ప్రకటన చేస్తామని ఆయన తెలిపారు. కాగా కాశ్మీర్‌లోని అన్ని లోక్‌సభ స్థానాల్లోనూ ఒంటిరిగా పోటీ చేయనున్నట్లు పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి) అధినేత్రి మెహబూబా ముఫ్తీ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇండియా వేదికలో పిడిపి కూడా ఒక పక్షంగా ఉంది. అయితే ఒమర్ అబ్దుల్లా వైఖరే ఎన్‌సి, పిడిపి మధ్య అఘాతానికి కారణమవుతోందని ఆమె విమర్శించారు.

పంజాబ్ భల్లే.. భల్లే..

- ఉత్కంఠ పోరులో గుజరాత్‌పై గెలుపు
- ఈ సీజన్‌లో తొలిసారి భారీ లక్ష్యాన్ని ఛేదించిన కింగ్స్

అహ్మదాబాద్: పంజాబ్ కింగ్స్ జట్టు ఈ సీజన్‌లో రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. నరేంద్ర మోడీ స్టేడియంలో చివరి ఓవర్ వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌పై 3వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ జట్టు విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 199పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఛేదనలో పంజాబ్ జట్టు 19.5ఓవర్లలో 7వికెట్లు నష్టపోయి 200పరుగులు చేసి గెలిచింది. పంజాబ్ గెలుపులో శశాంక్ సింగ్(61నాటౌట్), ఇంపాక్ట్ ప్లేయర్ అషుతోష్ శర్మ(31) కీలకపాత్ర పోషించారు. అంతకుముందు గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు చివర్లో రాహుల్ తెవాటియా బ్యాట్ ఝుళిపించడంతో గుజరాత్ జెయింట్స్ జట్టు 20ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 199పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. శుభ్‌మన్(89నాటౌట్), సాయి సుదర్శన్(33), చివర్లో తెవాటియా(23నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. గుజరాత్‌కు ఆదిలోనే పంబాబ్ కింగ్స్ పేసర్ రబడ వృద్ధిమాన్ సాహా(11)ను ఔట్ చేశాడు. బౌండరీతో జోరుమీదున్న సాహా బౌండరీ వద్ద ధావన్ చేతికి చిక్కాడు. ఆతర్వాత వచ్చిన కేన్ విలియమ్సన్(26), సాయి సుదర్శన్(33)లు ధాటిగా ఆడారు. వీళ్లిద్దరూ ఔటైనా గిల్ తన ట్రేడ్‌మార్క్ షాట్లతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. హర్షల్ పటేల్, రబడ ఓవర్లో భారీ సిక్సర్లు బాదాడు. విధ్వంసక ఆటగాడు డేవిడ్ మిల్లర్ గైర్హాజరీలో చివరిదాకా క్రీజ్‌లో నిలదొక్కుకొని జట్టుకు భారీస్కోర్ అందించాడు. పంజాబ్ బౌలర్లలో రబడ రెండు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో పంజాబ్ కెప్టెన్ ధావన్(1), బెయిర్‌స్టో(22) నిరాశపరిచినా... ప్రభ్‌సిమ్రన్ సింగ్(35) రాణించాడు. సామ్ కర్రన్(5), సికిందర్ రాజా(15), జితేశ్ శర్మ(16) కూడా పెద్దగా రాణించలేకపోయారు. అయినా చివరి బంతి వరకు క్రీజ్‌లో నిలిచి శశాంక్ మ్యాచ్‌ను ముగించాడు. దీంతో గుజరాత్‌పై కోల్‌కతా (205) తర్వాత భారీ లక్ష్యాన్ని ఛేదించిన రెండోజట్టు పంజాబ్ నిలిచింది. గుజరాత్ బౌలర్లు నూర్ అహ్మద్‌కు రెండు, అజ్మతుల్లా, ఉమేశ్, రషీద్ ఖాన్, మోహిత్ శర్మ, దర్శన్ సింగ్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ శశాంక్ సింగ్‌కు లభించింది.

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	పా	నె.ర.
కోల్‌కతా	3	3	0	6	2.51
రాజస్తాన్	3	3	0	6	1.24
చెన్నై	3	2	1	4	0.97
లక్నో	3	2	1	4	0.48
పంజాబ్‌కింగ్స్	4	2	2	4	-0.22
గుజరాత్	4	2	2	4	-0.58
సన్‌రైజర్స్	3	1	2	2	0.20
బెంగళూరు	4	1	3	2	-0.87
ఢిల్లీ క్యాపిటల్స్	4	1	3	2	-1.34
ముంబయి	3	0	3	0	-1.42

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్‌రన్‌రేట్

సందేశ్‌ఖాలీ ఘటనలు సిగ్గుచేటు

బెంగాల్ ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ గ్రామం ఇటీవల వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన షాజహాన్ షేక్, అతడి అనుచరులు.. మహిళలపై అకృత్యాలకు పాల్పడటమే గాక, వారి భూములను బలవంతంగా లాక్కొన్నట్లు వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ ఘటనలపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై కోల్‌కతా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పౌరుల భద్రతకు ముప్పు ఏర్పడితే.. అందుకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేసింది. ఈ వివాదంపై దర్యాప్తు జరిపించాలని దాఖలైన అఫిడవిట్‌లపై స్పందిస్తూ.. 'అఫిడవిట్‌లో పేర్కొన్న ఒక్క విషయం నిజమైనా, అందులో ఒక శాతం వాస్తవమున్నా అది సిగ్గుచేటు. అధికార పార్టీ, స్థానిక యంత్రాంగం అందుకు పూర్తి నైతిక బాధ్యత వహించాలి' అని ఘాటు వ్యాఖ్యలు చేసింది. అలాగే అరెస్టును తప్పించుకునేందుకు షాజహాన్ షేక్ కొంతకాలంపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. 55 రోజులపాటు షాజహాన్ పరారీలో ఉండటంపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఫిబ్రవరి నెలలో పోలీసులు అతడిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసులో న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది.

ముఖ్యమంత్రి పదవి నుంచి కేజ్రీవాల్‌ని తొలగించలేం

మరోసారి స్పష్టం చేసిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : ప్రస్తుతం జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను పదవి నుండి తొలగించాల్సిందిగా దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు గురువారం తోసిపుచ్చింది. మద్యం పాలసీ కుంభకోణం కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న విషయం తెలిసిందే. ఆయనను పదవి నుండి తొలగించాల్సిందిగా గతంలోనే ఓ పిటిషన్ దాఖలైంది. దానిని హైకోర్టు తోసిపుచ్చింది. తాజాగా మరో పిటిషన్ దాఖలు కాగా దానిని కూడా తిరస్కరించింది. పదవిలో కొనసాగాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది కేజ్రీవాలేనని హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. 'కొన్ని సందర్భాలలో వ్యక్తిగత ప్రయోజనాలు దేశ ప్రయోజనాలకు సహాయకారిగా ఉండాల్సి ఉంటుంది. కానీ అది ఆయన వ్యక్తిగత అభిప్రాయం. పదవిలో ఉండాలా వద్దా అనేది ఆయన నిర్ణయమే. మనకు ఓ న్యాయస్థానం ఉంది. న్యాయస్థానం రాష్ట్రపతి పాలన లేదా గవర్నర్ పాలన విధించిన సంప్రదాయం ఏదైనా ఉన్నదా?' అని తాత్కాలిక న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్ నేతృత్వంలోని బెంచ్ వ్యాఖ్యానించింది. కేజ్రీవాల్‌ను పదవి నుండి తొలగించాలంటూ సామాజిక కార్యకర్త, హిందూసేన జాతీయ అధ్యక్షుడు విష్ణు గుప్తా ఈ పిటిషన్ దాఖలు చేశారు. కొద్దిసేపు వాదనలు కొనసాగిన తర్వాత ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకుంటున్నామని గుప్తా న్యాయవాది కోర్టుకు తెలిపారు. లెఫ్టినెంట్ గవర్నరును ఆశ్రయిస్తామని చెప్పారు.



కేజ్రీవాల్ సందేశాన్ని వినిపిస్తున్న ఆయన భార్య సునీత

ప్రజలకు అందుబాటులో ఉండండి: ఎమ్మెల్యేలకు కేజ్రీవాల్ సందేశం

శాసనసభ సభ్యులంతా తమతమ నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచి సందేశం పంపించారు. ప్రజల సమస్యల్ని ఎప్పటి కప్పుడు తెలుసుకొని పరిష్కరించాలని కోరారు. జైలు నుంచి ప్రజాప్రతినిధులకు పంపిన ఈ సందేశాన్ని ఆయన భార్య సునీత కేజ్రీవాల్ గురువారం వీడియో సందేశం ద్వారా వెల్లడించారు. జైలుకు వెళ్లిన దగ్గరినుంచి కేజ్రీవాల్ తన మాటలను సునీత ద్వారా వినిపిస్తున్నారు. ఇప్పటివరకు విడుదల చేసిన సందేశాల్లో ఆమె వెనక ఉన్న గోడపై అంబేడ్కర్, భగత్ సింగ్ ఫొటోలు దర్శనమిచ్చేవి. తాజాగా వాటి మధ్యలో జైలు ఊచల వెనక ఉన్న కేజ్రీవాల్ ఫొటో కనిపించడం విశేషం.

అందరిచూపు ధోనీపైనే..

- నేడు ఉప్పల్‌లో సన్‌రైజర్స్-చెన్నై ఐపిఎల్ మ్యాచ్
- రాత్రి 7.30గం॥ల నుంచి

హైదరాబాద్: ఫేర్‌వెల్ ఐపిఎల్ సీజన్ ఆడుతున్న చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపైనే అందరి చూపు నెలకొంది. ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో శుక్రవారం సన్‌రైజర్స్-చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య ఐపిఎల్ మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్ తర్వాత ధోనీ ఐపిఎల్ కెరీర్‌కు గుడ్‌బై చెప్పనున్న దృష్ట్యా అతడి ఆటను చూసేందుకు అభిమానులు స్టేడియం పోటెత్తనున్నారు. ఈ సీజన్‌లో ధోనీ బ్యాటింగ్ మెరుపులను చివరిసారిగా చూడాలన్న ఉద్దేశ్యంతో వారంతా ఉన్నారు. ఇక చెన్నై జట్టు ఈ సీజన్‌లో తొలి రెండు మ్యాచుల్లో గెలిచి.. ఆ తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో అనూహ్యంగా ఓటమిపాలైంది. మరోవైపు సన్‌రైజన్స్ తొలి, మూడో మ్యాచుల్లో ఓడి 2వ మ్యాచ్‌లో ఐదుసార్లు ఛాంపియన్ ముంబయి ఇండియన్‌పై 31పరుగుల తేడాతో నెగ్గింది. ఇరుజట్లు ఈసారి కొత్త సారథులతో బరిలోకి దిగుతున్నాయి. సన్‌రైజర్స్ జట్టు పగ్గాలు పాట్ కమిన్స్ చేతిలో, చెన్నై జట్టు పగ్గాలు రుతురాజ్ గైక్వాడ్ అధిరోహించారు. ఈ మ్యాచ్ టికెట్లన్నీ ఇప్పటికే హాట్‌కేకుల్లా ఇప్పటికే అమ్ముడైపోయిన సంగతి తెలిసిందే.

జట్లు(అంచనా)...

సన్‌రైజర్స్: కమిన్స్(కెప్టెన్), మయాంక్ అగర్వాల్, హెడ్, అభిషేక్ శర్మ, మార్క్రమ్, క్లాసెన్, అబ్దుల్ సమద్, షాబాజ్, భువనేశ్వర్ కుమార్, మయాంక్ మార్కండే/ఉనాద్కట్.

చెన్నై: గైక్వాడ్(కెప్టెన్), రచిన్ రవీంద్ర, జడేజా, రహానే, దూబే, మిచెల్, రిజ్వి, ధోనీ, దీపక్ చాహర్, దేశ్‌పాండే, పథీరణ/శార్దూల్ ఠాకూర్.

క్వార్టర్స్‌కు అన్మోల్

కజకిస్తాన్ ఛాలెంజర్స్

అస్టనా(కజకిస్తాన్): ఇక్కడ జరుగుతున్న కజకిస్తాన్ ఇంటర్నేషనల్ ఛాలెంజర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో అన్మోల్ ఖర్బ్ సహా మొత్తం నలుగురు మహిళా షట్లర్లు క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లారు. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో అన్మోల్ 21-11, 21-7తో యుఎఇకి చెంఇన నురాని రాతు అజ్రాహ్‌ను చిత్తు చేసింది. సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ అయిన అన్మోల్ ప్రత్యర్థికి రెండు గేమ్‌లలోనూ ఏమాత్రం అవకాశమివ్వకుండా రాణించింది. క్వార్టర్స్‌లో 17ఏళ్ల అన్మోల్ జపాన్‌కు చెందిన సొరానో యోషికవాతో తలపడనుంది. ఇతర పోటీల్లో దేవిక షిహాగ్ 21-12, 21-12తో 4వ సీడ్ అజర్‌బైజాన్‌కు చెందిన ఫాతిమాను చిత్తుచేసింది. 7వ సీడ్ తాన్యా షా 21-11, 21-18తో ఇజ్రాయేల్ షట్లర్ కేనియా పొలికర్‌పోవాను, ఇషారాణి 21-10, 21-14తో న్యూజిలాండ్‌కు చెందిన టిఫానీ హోను చిత్తుచేసి క్వార్టర్స్‌కు చేరారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68